epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
8-5-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 96 పేజీలు: 10+4 వెల: 6.50

## సమర 'సిందూర'ం..




: fb.com/vaartha Digital



'సిందూర్'కు హనుమంతుడే స్ఫూర్తి 2లో
రక్షణమంత్రి రాజ్‌నాథ్




## ఆ 9 టార్గెట్లు ఇవే..

**ముజఫరాబాద్, మే 7:** పహల్గామ్ దాడి జరిగి సరిగ్గా 15 రోజులు గడిచిన తర్వాత భారతదేశం ప్రతీకారం తీర్చుకుంది. నేడు తెల్లవారు జామున 1:44 గంటల ప్రాంతంలో భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్, ఆక్రమిత జమ్మూ కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. బహావల్‌పూర్‌లోని మసూద్ అజార్ రహస్య స్థావరంసహా తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారతదేశం బాంబు దాడి చేసింది. ఈ క్షిపణి దాడిలో ఇంటర్‌సర్వీసెస్ ఇంటెలిజెన్స్ మద్దతు ఉన్న లష్కరే తోయిబా, జైషే మొహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి భారత వ్యతిరేక ఉగ్రవాద >>2

**పహల్గాంలో 26 మందిని బలిగొన్న ఘటనకు 2 వారాల్లోనే దీటైన జవాబిచ్చింది భారత్. అర్ధరాత్రి దాయాది దేశంలోని ఉగ్ర స్థావరాలపై అత్యాధునిక క్షిపణులతో జరిపిన దాడిలో 100 మంది పైగా ఉగ్రవాదులు హతమైనట్లు సమాచారం. ఆడబిడ్డ సిందూరాన్ని చెరిపేసిన ముష్కరులను అరగంట వ్యవధిలో 'ఆపరేషన్ సిందూర్' పేరుతో అంతమొందించడం అపూర్వమే అని చెప్పాలి.**

# ఉగ్రమూకలపై అగ్నివర్షం



## పాక్‌లోని స్థావరాలపై విరుచుకుపడిన భారత్

- అర్థరాత్రి 23 నిముషాలు సాగిన 'ఆపరేషన్ సిందూర్'
- మొత్తం 9 ఉగ్ర క్యాంపులు ఏకకాలంలో ధ్వంసం
- క్షిపణులు, బాంబులు, ఆత్మాహుతి డ్రోన్లతో సర్జికల్ స్ట్రైక్
- భారీ సంఖ్యలో ఉగ్రవాదులు హతం
- పహల్గాం ఘటనకు జవాబిచ్చిన భారత్ సైనికులు



ఆపరేషన్ సిందూర్ వివరాలను బుధవారం న్యూఢిల్లీలో మీడియాకి వెల్లడిస్తున్న భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ చిత్రంలో కల్నల్ సోఫియా ఖురేషి, ఐఎఎఫ్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్

**న్యూఢిల్లీ, మే 7:** పహల్గాంలో భారత మహిళల సింధూరాన్ని చెరిపేసిన ముష్కరులను అంతంచేసి భారత్ తన ఆయుధ సత్తాను ప్రపంచానికి చాటిచెప్పింది. కేవలం 25 నిమిషాల్లోనే 24 అత్యాధునిక క్షిపణులను ప్రయోగించి పొరుగుదేశం, శతృదేశం అయినా సాధారణ పౌరులకు ఏమాత్రం నష్టంలేని విధంగా భారత్ తన ఆపరేషన్ సింధూర్ ముగించింది. రాత్రి పొద్దుపోయాక 1.05 నిమిషాలకు ఒక్కసారిగా జరిగిన ఈప్రయోగాల్లో మొత్తం తొమ్మిది ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యాయి. లెక్కలు చెప్పేందుకు సైతం పాక్ వణుకుతున్న వేళ సుమారు 100 మందికిపైగా ఉగ్రవాదులు ఈ దాడిలో హతం అయ్యారు. ఆడబిడ్డ సింధూరాన్ని చెరిపేసిన ముష్కరులకు మహిళా శక్తి ఎలాంటిదో భారత త్రివిధ దళాలు సంయుక్తకార్యాచరణలో చూపించాయి. ప్రధాని మోడీ >>2

## 100 మంది ఉగ్రవాదులు హతం

### ఎమర్జెన్సీ ప్రకటించిన పాక్



**ఇస్లామాబాద్, మే 7:** ఆపరేషన్ సింధూర్‌పేరుతో పాకిస్థాన్ లోని ఉగ్ర స్థావరాలపై భారత్‌ఆర్మీ ఎయిర్ ఫోర్స్ నేవీలు సంయుక్తంగా మెరుపు దాడులు చేసింది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటూ పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేశాయి. బహావల్‌పూర్, కోట్లీ, ముజఫరాబాద్‌పై క్షిపణి దాడులు జరిగాయి. ఈ దాడుల్లో సుమారు 100 మంది ఉగ్రవాదులు మృతి చెందినట్లు సమాచారం. మరికొంతమంది తీవ్రంగా గాయపడినట్లు తెలియవచ్చింది. ఈ నేపథ్యంలో ఏం చేయాలో తెలియని పరిస్థితిలో పాకిస్తాన్ ఎమర్జెనీ ప్రకటించింది.ఎమర్జెన్సీలో ఏమేమి చేయాలో కార్యక్రమాలను చేపడుతోంది. కొద్ది సేపటి క్రితమే ఎమర్జెన్సీని ప్రకటించింది. అలాగే సరిహద్దు ప్రాంతాల్లో భారత్ సైనికులపై పాక్ సేనలు తిరగబడుతున్నాయి. ఈ ఘటనలో ఇరువైపులా ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం. రాత్రి జరిగిన ఆపరేషన్ సింధూర్‌కు ప్రతీకారంగా పాకిస్తాన్ ఇప్పుడు స్పందిస్తోంది. సరిహద్దులో ఉద్రిక్తత నెలకొంది. కాగా భారత్ సేనలు పాకిస్తాన్‌లోని 9 ఉగ్రవాద శిబిరాల్లో దాడులు చేసి వాటిని ధ్వంసం చేశారు. అయితే పహల్గాం దాడి తర్వాత ఉగ్రవాదులను పాక్ ప్రభుత్వం వేరే శిబిరాలకు తరలించింది. మదర్సాలలో పెట్టారు. దీంతో పాకిస్తాన్ ప్రభుత్వం తమ మదర్సాలు, మసీదులు, ప్రార్థనా మందిలపై భారత్ దాడి చేసిందని పాకిస్తాన్ ప్రజలను రెచ్చగొడుతూ.. అక్కడ జరిగిన నష్టాన్ని ప్రపంచం ముందుకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తోంది. మెడికల్ ఎమర్జెన్సీని కూడా ప్రకటించింది. ఆపరేషన్ సింధూర్ పేరుతో >>2



## మోడీ అంతుచూస్తాం..

### ప్రతీకారం తీర్చుకుంటాం.. లష్కరే అధినేత మసూద్ అజహార్ బహిరంగ లేఖ

**భావల్పూర్(పాకిస్తాన్), మే 7:** పాక్‌ఆక్రమిత కాశ్మీర్‌తోపాటు పాకిస్థాన్‌లోని పంజాబ్‌ప్రావిన్స్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలను ఏకకాలంలో ధ్వంసంచేసిన భారత్, పాకిస్తాన్‌కు కంటిమీద కునుకులేకుండాచేసింది. దీనికితోడు లష్కరే అధినేత మౌలానా మసూద్ అజహార్ >>2

## మసూద్ అజహార్ కుటుంబ సభ్యులు హతం 2



బుధవారం విశాఖలో మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న అగ్నిమాపక, ఎస్‌డిఆర్‌ఎఫ్., ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది

## ఉగ్రదాడులపై అప్రమత్తం

### విశాఖలో మాక్‌డ్రిల్ పర్యవేక్షించిన కలెక్టర్, అధికారులు

**విశాఖపట్టణం, మే 7, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా అధికార యంత్రాంగం విశాఖపట్టణం నగరంలో బుధవారం పలు చోట్ల సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించింది. అనుకోని రీతిలో ఉగ్రదాడులు జరిగినా, బాంబులు పేలినా, అగ్ని ప్రమాదాలు వాటిల్లినా ఎలా వ్యవహరించాలి అనే అంశాలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ రక్షణ దళాలు ప్రదర్శనలు ఇచ్చాయి. బుధవారం సాయంత్రం ఒన్ టౌన్ పరిధిలోని రాణీబొమ్మ సెంటర్, క్వీన్ మేరీ బాలికోన్నత పాఠశాలలో వేర్వేరుగా నిర్వహించిన ఆపరేషన్లలో సివిల్ డిఫెన్స్, అగ్నిమాపక, ఎస్‌డిఆర్‌ఎఫ్., ఎన్‌డిఆర్‌ఎఫ్., పోలీసు, జీవీఎంసీ, రెవెన్యూ, సివిల్ సప్లైస్, వైద్య శాఖ, పలువురు వాలంటీర్లు భాగస్వామ్యమయ్యారు. ముందుగా రాణీబొమ్మ సెంటర్లో రెండు భవనాల్లో ఉగ్రమూకలు పొగ బాంబులతో దాడులు చేయగా స్పందించిన అగ్నిమాపకశాఖ సిబ్బంది మంటలను అదుపు చేశాయి. వెనువెంటనే సంఘటనా స్థలానికి మాస్కులు ధరించి చేరుకున్న ఎన్‌డిఆర్‌ఎఫ్., ఎస్‌డిఆర్‌ఎఫ్. సహాయక సిబ్బంది ప్రమాదంలో చిక్కుకున్న ప్రజలను కాపాడారు. నిచ్చెన సాయంతో కొందరిని కిందకు దించగా, మరికొందరిని భద్రతా సిబ్బంది మెట్ల మార్గంద్వారా కిందకుదించారు. ప్రమాదంలో గాయపడిన వారిని హుటాహుటిన ప్రమాద స్థలానికి సమీపంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక వైద్య శిబిరాలకు తరలించి ప్రథమ చికిత్స అందజేశారు. ఒన్ టౌన్ పరిధిలోని క్వీన్ >>2

## ప్రతి ఉద్యోగికి సామర్థ్య శిక్షణ

### ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా పి-4 ఫౌండేషన్

### 'ఆపరేషన్ సిందూర్'పై సమీక్ష జరిపిన చంద్రబాబు



**విజయవాడ, మే 7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కెపాసిటీ బిల్డింగ్‌పై దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మారుతున్న పరిస్థితులు,వివిధరంగాల్లో ఆధునీక ఆవిష్కరణలు, సాంకేతికంశాలను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగులు నిరంతరం తమ సమర్ధతను పెంచుకోవాలన్నారు. గ్రామస్థాయి ఉద్యోగి నుంచి సెక్రటరీ వరకు ప్రతి ఒక్కరికీ కెపాసిటీ బల్డింగ్ కోసం శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో శిక్షణతో సామర్థం పెంచడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని సిఎం స్పష్టంచేశారు. సచివాలయంలో ప్లానింగ్, స్వర్ణాంధ్ర విజన్, జీఎస్డీపీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షచేశారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారి నుంచి సెక్రటరీ వరకు., కానిస్టేబుల్ నుంచి డిజిపి వరకు కెపాసిటీ బిల్డింగ్ జరగాలి అన్నారు. నేను కూడా నిత్యం కెపాసిటీ బిల్డింగ్‌పై దృష్టిపెడతానన్నారు.కొత్త విషయాలు నేర్చుకుంటా..టెక్నాలజీ గురించి తెలుసుకుంటా..సాంకేతిక ద్వారా పాలనలో ఎటువంటి మార్పులు తేవచ్చు అనేది తెలుసుకుంటా. ప్రతి ఉద్యోగి శిక్షణ పొందడం ద్వారా నైపుణ్యాలను పొందవచ్చు. ఇది పాలనలో ఫలితాలకు ఎంతో ఉపయోపడుతుంది. సేవల్లో నాణ్యత పెరుగుతుంది అని సిఎం అన్నారు.

**వచ్చే నెల కల్లా నియోజకవర్గాల విజన్ ప్లాన్**

స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం చేరుకోవడం కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం కాగా... నియోజకవర్గాల వారీగా విజన్ ప్లాన్ వచ్చే నెల నాటికి రూపొందించనున్నామని సిఎం తెలిపారు. అలాగే థీమాటిక్ రిపోర్ట్స్ జూన్‌కు, సెక్టోరల్ రోడ్ మ్యాప్ సెప్టెంబర్ >>2

## దేశాన్ని తల ఎత్తుకునేలా చేసిన ప్రధానికి సెల్యూట్

### - డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్



**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా భారత బలగాలకు పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీసుకున్న చర్యలను పవన్ >>2

## ఐఎఎస్ అధికారి శ్రీలక్ష్మికి 'సుప్రీం'లో చుక్కెదురు

### ఓబుళాపురం కంపెనీ కేసు మరో మలుపు

### మళ్లీ విచారణ జరపాలని 'సుప్రీం' ఆదేశం



**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** ఓబుళాపురం మైనింగ్ కంపెనీ కేసులో కీలకమలుపు చోటు చేసుకుంది. ఐఎఎస్ ఆఫీసర్ శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో తెలంగాణ హైకోర్టు తీర్పుతో సంబంధం లేకుండా 3 నెలల్లో మరోసారి విచారించాలంటూ దిగువ కోర్టుకు సుప్రీంకోర్టు ఆదేశించింది. హైకోర్టు తీర్పును దేశ సర్వోన్నత న్యాయస్థానం పూర్తిగా పక్కన పెట్టేసింది. మూడు నెలల్లో మరోసారి దీనిపై విచారణ జరపాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించింది. హైకోర్టు తీర్పుతో సంబంధం లేకుండా మరోసారి విచారణ చేపట్టాలని సుప్రీం స్పష్టం చేసింది. 2022వ సంవత్సరంలో ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మిని తెలంగాణ హైకోర్టు ఈ కేసు నుంచి డిశ్చార్జ్ చేసిన విషయం తెలిసిందే. ఆ డిశ్చార్జ్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు >>2



భారత సైన్యం జరిపిన 'ఆపరేషన్ సిందూర్' పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ధ్వంసమైన ఉగ్రవాదుల స్థావరాలు

# ఉగ్రమూకలపై అగ్ని వర్షం

>> ఉక్కుసంకల్పంముందు ఉగ్రవాదం విచ్ఛిన్నం అయింది. గడచిన తొమ్మిదిరోజులుగా ప్రధాని త్రివిధ దళాధిపతులతోపాటు, రక్షణ,హోం, భద్రతా సలహాదారులతో జరిపిన ఎడతెగని సమావేశాలు కార్యరూపంలోకి వచ్చాయి. కేవలం అర్ధగంట సమయంకూడా పట్టకుండానే తమ మొత్తం ఆపరేషన్ పూర్తిచేసి భారత త్రివిధ దళాలు తమ సత్తాఏంటో కేవలం దాయాదికే కాదు కయ్యానికి కాలు దువ్వుతున్న ఇతర ప్రపంచదేశాలకు కూడా చూపించాయి. నవవధువు హిమాంశు నర్వాల్ సింధూరాన్ని చెరిపేసిన ఉగ్రవాదులను వెంటాడి హతమార్చుస్తామనిచెప్పినట్లే భారత్ తన శక్తిని చాటిచెప్పింది. అందుకే ఈ దాడులకు 'ఆపరేషన్ సింధూర్' అని ప్రధాని స్వయంగాపేరుపెట్టారు. పేలుడు సమీపించిన ప్రాంతంలో ఉగ్రవాదులు భయంతో పరుగులుతీసారు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్, పంజాబ్‌ప్రావిన్స్‌ల్లో ఉన్న ఉగ్రస్థావరాలను ఏకకాలంలో ధ్వంసంచేసాయి. కేవలం ఉగ్రాదుల స్థావరాలు, ఉగ్రవాదులే లక్ష్యంగా జరిగిన ఈ దాడుల్లో జైషేముహ్మద్, లష్కరే తాయిబా, హిజ్‌బుల్ ముజాహిదీన్ వంటి సంస్థల స్థావరాలన్నీ కుప్పకూలిపోయాయి. పివోకేలోని ముజఫరాబాద్, కోట్లి, బహావల్పూర్, రావల్‌కోట; చక్స్వారీ, బీంబర్, నీలం వ్యాలీ, జీలం చక్వాలలోని ఉగ్రవాద కాంప్లెక్స్‌లపైనే ఈ దాడులునిర్వహించింది. భారత కాశ్మీర్‌ప్రాంతంలోకి చొరబాట్లను ప్రోత్సహించేందుకు రవాణా లాజిస్టిక్స్ పాయింట్లుగా ముజఫరాబాద్, భీంబర్‌లను గుర్తించిన భద్రతా దళాలు ఆపరేషన్ సింధూర్‌లో ధ్వంసంచేసాయి. శిక్షణా శిబిరాలు, గోదాములు, శిక్షణ ఇచ్చే వేదికలు, మొత్తం కూల్చివేసాయి. అయితే పాకిస్థాన్ సైనిక స్థావరాలు టార్గెట్ చేయగలిగే సత్తా ఉన్నా కూడా భారత్ వాటిజోలికి వెళ్లకుండా కేవలం ఉగ్రసంస్థలనే టార్గెట్‌గా ఎంచుకుంది. గుల్పూర్ ఉగ్రక్యాంప్ అంతర్జాతీయ సరిహద్దుకు 30 కిలోమీటర్లదూరంలో ఉంది. లష్కరేతాయిబాకు చెందినదని తేల్చారు. ఇక్కడినుంచే రాజౌరి పూంచ్‌ప్రాంతాల్లోకి చొరబడుతున్నట్లు తేలింది. ఈస్థావరంలోనే 2023, 2024 పూంచ్‌దాడుల్లో పాల్గొన్న ఉగ్రవాదులు శిక్షణపొందారని కూడా భారత్ గుర్తించింది. దాడిచేసిన తొమ్మిది కేంద్రాలు కూడా ఉగ్రవాదులకు స్వర్గధామాలుగా ఉన్నాయి. మర్కజ్ సుభాన్ అల్లాహ్ కేంద్రం భావల్‌పూర్‌లో జైషేముహ్మద్ కేంద్ర కార్యాలయం, మర్కజ్ తైబా మురిద్కే లష్కరే తాయిబాకు స్థావరం కాగా సర్జల్, తెహ్రా కలాన్ జైషేముహ్మద్‌కు కేంద్రంగా ఉంది. హిజ్‌బుల్ ముజాహిదీన్ సంస్థ మెహమూనా జోయా సియాల్కోట్ కేంద్రంగా పనిచేస్తోంది. అలాగే లష్కరేకకు మస్జిద్ అహ్లా హదిత్ బామాలా, కోట్లిలోని మస్జిద్ అబ్బాస్‌జైషేముహమ్మద్, అక్కడే ఉన్న మస్కర్ రహీల్ షహీద్ హిజ్‌బుల్ ముజాహిదీన్‌లు పనిచేస్తున్నాయి. ఇక పీవోకే లోని ముజఫరాబాద్‌లో లష్కరేకు భారీ ఉగ్రశిక్షణా కేంద్రంఉంది. షావైయి నల్లా శిబిరంగా పేరుపొందింది. అక్కడే జైషే సంస్థకు కూడా సైదనా బిలాల్ శిబిరం కూడా నడుస్తోందనిభారత్ నిర్దిష్టమైన నివేదికలు అద్యయనంచేసిన తర్వాతనే దాడులుచేసి సమూలంగా మట్టుబెట్టింది. ప్రధానిమోడీ ఈ ఆపరేషన్ పూర్తయ్యేంతవరకూ నిరంతరం పర్యవేక్షణచేసారు. మరోపక్క రక్షణ మంత్రి రాజ్‌నాథ్,హోంమంత్రి అమిత్‌షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌ధోభాల్‌లు సైతం దాడుల అనంతర పరిణామాలను నిత్యం పర్యవేక్షిస్తూ రాష్ట్రాలను అప్రమత్తంచేసారు. ఒపక్క నిత్యం సమీక్షలు నిర్వహిస్తూ తెల్లవారితే యుద్ధసమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్‌డ్రిల్స్‌ను దేశంలోని 244 జిల్లాల్లో నిర్వహించే క్రమంలో ఈ దాడులు జరిగాయి. గడచిన పదిరోజులుగా భయపడుతూనే ఉన్న పాకిస్థాన్‌కు అంతుచిక్కని విధంగా దాడులు నిర్వహించి భారత్ తన సింధూర శక్తిని నిరూపించింది. దాడుల వివరాలను విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీతోపాటు వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, లెఫ్టినెంట్ కల్నల్ సోఫియా ఖురేషిలు సమగ్రంగా వివరించారు. దాడుల వివరాలను కూడా విడియోలు, చిత్రాలతో సరిహద్దుకుఎంతెంతదూరంలోఉన్నాయో వివరించారు.

## ఆ 9 టార్గెట్లు ఇవే..

>> సంస్థల స్థావరాలన్నీ ధ్వంసమయ్యాయని సమాచారం. ఈ ఉగ్రవాద సంస్థలకు చెందిన అనేక శిక్షణా శిబిరాలు (మర్కజ్) లాంచ్ ప్యాడ్‌లు ప్రస్తుతం పాక్ సైనిక స్థావరాలకు సమీపంలో నడుస్తున్నాయి. భారతదేశంకు వ్యతిరేకంగా ఉగ్రవాద నెట్‌వర్క్‌ను నడుపుతున్న 9 స్థావరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని నిఘా వర్గాలు నిర్ధారించాయి.

**మర్కజ్ సుభాన్ అల్లా, బహావల్పూర్:** ఈ ఉగ్రవాద స్థావరం 2015 నుండి చురుకుగా ఉంది. ఇది జైష్‌ఎమహ్మద్ ప్రధాన కార్యాలయం అని కూడా చెబుతారు. ఈ రహస్య స్థావరం 2019 పుల్వామా దాడితో సహా జెఎం ఉగ్రవాద ప్రణాళికలతో ముడిపడి ఉంది. జెఎం చీఫ్ మోలానా మసూద్ అజార్, ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మోలానా అమ్మర్, మసూద్ అజార్ కుటుంబ సభ్యులు మర్కజ్‌లో నివసించారు. ఇక్కడి నుండే మసూద్ అజార్ భారత్‌కు వ్యతిరేకంగా ప్రచారాలు చేస్తూ, యువత ఇస్లామిక్ జిహాద్‌లో చేరాలని ప్రసంగాలు చేసేవాడు. మర్కజ్ సుభాన్ అల్లాహ్ వద్ద తన కార్యకర్తలకు జెఇఎం క్రమం తప్పకుండా ఆయుధాలు, శారీరక, మతపరమైన శిక్షణను అందించింది.

**మర్కజ్ తైబా, మురిడ్కే:** 2000లో స్థాపించబడిన మర్కజ్ తైబా, పాకిస్తాన్‌లోని పంజాబ్‌లోని నంగల్ సహదాన్ మురిడ్కేలో ఉన్న అల్మా మేటర్, ఎల్ఇటి అతిపెద్ద శిక్షణా కేంద్రం. దీనిలో ఆయుధాలు, శారీరక శిక్షణా సౌకర్యాలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం 1000 మంది విద్యార్థులు ఈ మర్కజ్‌లో చేరుతారని తెలుస్తోంది. ప్రతి సంవత్సరం లష్కర్ కోసం ఉగ్రవాద సంస్థలను సిద్ధం చేస్తుంది. మర్కజ్ తైబా కాంప్లెక్స్ లోపల మసీదు, అతిథి గృహం నిర్మాణానికి ఒసామా బిన్ లాడెన్ రూ. 10 మిలియన్ డాలర్లు ఆర్థిక సహాయం చేశాడు.

**సర్జల్ /తెహ్రా కలాన్:** పాకిస్తాన్‌లోని పంజాబ్‌లో నరోవాల్ జిల్లాలోని షకర్‌గఢ్ తహసీల్‌లో ఉన్న ఈ స్థావరం, జమ్మూ కాశ్మీర్‌లోకి ఉగ్రవాదుల చొరబాటుకు జైష్‌ఎమొహమ్మద్ (జెఎం) ప్రధాన కేంద్రం. జెఎం ఉగ్రవాదులు మహ్మద్ అద్నాన్ అలీ అలియాస్ డాక్టర్, కాషిఫ్ జాన్ ఆ ప్రదేశాన్ని క్రమం తప్పకుండా సందర్శించేవారు.

**మహ్మూనా జోయా సెంటర్, సియాల్‌కోట్:** హిజ్బుల్ ముజాహిదీన్ మహ్మూనా జోయా ఉగ్రవాద స్థావరం భుట్టా కోట్లి ప్రభుత్వ కేంద్రంలో ఉంది. దీనిని హిజ్బుల్ ముజాహిదీన్ క్యాడర్లను జమ్మూ ప్రాంతంలోకి చొరబడటానికి ఉపయోగిస్తారు.

**మర్కజ్ అహ్లే హదీత్ బర్నాలా:** బర్నాలా నగర శివార్లలో కోటే జమీల్ రోడ్డులో ఉన్న భీంబర్, జమ్మూ కాశ్మీర్‌లోని ఎల్ఇటి ప్రధాన శిక్షణా కేంద్రం. పూంచ్ రాజౌరి రియాసి సెక్టార్‌కు ఎల్ఇటి ఉగ్రవాదులను ఆయుధాలను పంపడానికి ఉపయోగించేవారు.

**మర్కజ్ అబ్బాస్, కోట్లి:** ఇది పాకిస్తాన్‌లోని కోట్లిలో ఉన్న జెఇఎమ్ ముఖ్యమైన ఉగ్రవాద స్థావరం. జేఈఎం టాప్ కమాండర్ ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్ సన్నిహితుడు హాఫీజ్ అబ్దుల్ షకూర్ అలియాస్ ఖారీ జర్రార్ ఈ మర్కజ్‌కి నాయకత్వం వహిస్తున్నారు. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాద దాడులకు ప్రణాళికలు వేయడంలో, అమలు చేయడంలో ఖారీ జర్రార్ ప్రత్యక్షంగా పాల్గొన్నాడు.

**మస్కర్ రహీల్ షాహిద్, కోట్లి:** ఇది హిజ్బుల్ ముజాహిదీన్ పురాతన శిక్షణా కేంద్రం. ఇది దాదాపు 150-200 మంది హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తుంది.

**షావై నల్లా క్యాంప్, ముజఫరాబాద్:** ఆక్రమిత కశ్మీర్‌లోని చెలబుండి వంతెన సమీపంలో ఉన్న ఈ ఉగ్రవాద స్థావరం లష్కర్ అత్యంత ముఖ్యమైన శిబిరాలలో ఒకటి. అజ్మల్ కసబ్ సహా 26/11 ముంబైలో దాడి చేసిన ఉగ్రవాదులు ఈ శిబిరంలోనే ఉగ్రవాద శిక్షణ పొందారు. ఈ శిబిరం ఎల్ఇటి కార్యకర్తల నియామకం, నమోదు, శిక్షణ కోసం ఉపయోగిస్తారు. ఇది 2000ల సంవత్సరం నుండి నడుస్తోంది.

**మర్కజ్ సయ్యద్నా బిలాల్:** ముజఫరాబాద్‌లోని ఎర్రకోట ఎదురుగా ఉన్న ఇది ఆక్రమిత కాశ్మీర్‌లోని జైష్ ప్రధాన కేంద్రం. ఈ స్థావరాన్ని ఉగ్రవాదులు జమ్మూ కాశ్మీర్‌లోకి ప్రవేశించేముందు వారికి రవాణాశిబిరంగా ఉపయోగిస్తారు. భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను భారత సైన్యం, నావికాదళం, వైమానిక దళం నిర్వహించాయి. అదే సమయంలో ప్రధాని మోడీ ఆపరేషన్ సిందూర్‌ను నిరంతరం పర్యవేక్షించారు. ఈ దాడిలో 9 ఉగ్రవాద స్థావరాలు పూర్తిగా నాశనం అయ్యాయని సమాచారం

## ఉగ్రవాదులు హతం

>> ఉగ్రస్థావరాలపై ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ కలిసి మెరుపు దాడులు చేశాయి. ఈ దాడుల్లో సుమారు 100 మం దికిపైగా ఉగ్రవాదులు హతమైనట్లు సమా చారం. భారత్ దాడితో పాకిస్థాన్‌లో అలజడి రేగింది. లాహోర్, సియాల్ కోట్ ఎయిర్ పోర్టులను మూసివేసింది. ఇస్లామాబాద్, రావల్పిండిలో మెడికల్ ఎమర్జెన్సీ ప్రకటిం చింది. పాక్ అధికారులు వైద్య సిబ్బందికి సెలవులు రద్దు చేసి.. వెంటనే విధుల్లో చేరా లని ఆదేశాలు జారీ చేశారు. పాకిస్థాన్ లోని ప్రధానఎయిర్ పోర్టుల్లోనూ ఎమర్జెన్సీ ప్రకటించారు.

## మసూద్ అజహార్ కుటుంబసభ్యులు హతం

**ఇస్లామాబాద్, మే 7:** భారత్ చేపట్టిన దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబసభ్యులు హతమయ్యారు. 10 మంది కుటుంబసభ్యులు, మరో నలుగురు అనుచరులు మరణించినట్లు మసూద్ అజార్ వెల్లడించాడు. భారత్ దాడుల్లో మసూద్ అజార్ అక్క, బావ, మేనల్లుడు, అతని భార్యతో పాటు మరో ఐదుగురు మరణించినట్లు చెప్పాడు. జైషే మహ్మద్ ప్రధాన కార్యాలయం బహావల్‌పుర్‌లోని జామియా మస్జిద్ సుబాన్ అల్లాహ్ ప్రాంతంలో జరిగిన దాడిలో మరణించినట్లు తెలిపాడు.భారత్ చేపట్టిన దాడుల్లో జైషే ప్రధాన కేంద్రం కూడా ఉంది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న బహావల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్ అల్లాహ్‌పై భారత సైన్యం దాడి చేసింది. దీన్ని జైషే మహ్మద్‌కు ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా గుర్తిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలకు ఇక్కడే ప్రణాళిక రచించారు. దీనినే మసూద్ తన ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జేషే నెంబర్2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మోలానా అమర్ ఇతరుల కుటుంబ సభ్యులు కూడా ఇక్కడే ఉంటున్నట్లు తెలుస్తోంది. సుమారు 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు సమాచారం.

## అంతుచూస్తాం..

>> కుటుంబంలోని సుమారు 14 మంది చనిపోయారు. వారిలో సోదరి, బావ, మేనల్లుడు వంటి వారితో మొత్తం 10 మంది ఉండగా మరో నలుగురు సహాయకులు కూడా మృతిచెందారని స్వయంగా మసూద్‌ప్రకటించాడు. ఈ క్రమంలోనే ఆతడు విషంకక్కుతూ లేఖ విడుదల చేసాడు. అందులో తానుకూడా చనిపోయి ఉంటే బాగుండేదని మసూద్ అజర్‌ప్రస్తావించాడు. ప్రధాని మోడీ కాశ్మీర్ అంశంలో అన్ని నియమ నిబంధనలు ఉల్లంఘించారని ఆక్రోశించాడు. భారత్‌పై తప్పక ప్రతీకారం తీర్చుకుంటామని తీవ్రస్థాయిలోహెచ్చరికలు చేసాడు. ప్రధానిమోడీపైనా, భారత్‌పైనా ప్రతీకారం తీర్చుకుంటావంటూ లేఖలో హెచ్చరించాడు. భారత్‌పై ఇక ఎంతమాత్రం జాలిచూపించ బోమని బీరాలు పలికాడు.

## ఉగ్రదాడులపై అప్రమత్తం

>> మేరీ బాలికోన్నత పాఠశాలలో ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ప్రత్యేకంగా మాక్ డ్రిల్ నిర్వహించాయి. ఉగ్రమూకల దాడుల నేపథ్యంలో తరగతి గదుల్లో చిక్కుకున్న విద్యార్థులను, ఉపాధ్యాయులను ఎలా రక్షించాలో, వారు ఎలా వ్యవహరించాలో ప్రదర్శనలు ఇస్తూ అప్రమత్తం చేశాయి. అలారం మోగినప్పుడు ఏ విధంగా స్పందించాలో.. సేఫ్ జోన్ కు ఎలా చేరుకోవాలో తెలిపాయి. రోప్ ల సాయంతో భవనాలపై నుంచి కిందకు ఎలా దిగాలో చేసి చూపించాయి. ఈ క్రమంలో ఎస్.డి.ఆర్.ఎఫ్. ప్రత్యేక వాహనంలో ఉండే పరికరాల వినియోగం, వాటితో ప్రమాదంనుంచి ఎలా తప్పించుకోవచ్చో ఎస్‌డిఆర్‌ఎఫ్. అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్‌డిఆర్‌ఎఫ్ ఐజీ రాజకుమారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ ప్రక్రియను దగ్గరుంచి పర్యవేక్షించారు.

## 'ఆపరేషన్ సిందూర్'కు హనుమంతుడే స్ఫూర్తి

### రక్షణమంత్రి రాజ్‌నాథ్

**న్యూఢిల్లీ, మే 7:** ఆపరేషన్ సిందూర్‌లో లంకా దహనం చేసిన హనుమంతుడే తమకు ఆదర్శమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్(పీవోకే)లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసినందుకు భారత సైన్యాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బిఆర్ఒ) మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన ఆపరేషన్ సిందూర్‌కు ఆర్మీకి పూర్తి స్వేచ్ఛనిచ్చిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో భారత సాయుధ దళాలు అందరినీ గర్వపడేలా చేశాయని రక్షణ మంత్రి అన్నారు. నిన్న రాత్రి భారత సాయుధ దళాలు తమ శౌర్యం, ధైర్యాన్ని ప్రదర్శించి కొత్త చరిత్రను సృష్టించాయన్నారు. భారత సాయుధ దళాలు కచ్చితత్వం, అప్రమత్తతతో వ్యవహరించాయని నిర్దేశించిన లక్ష్యాలను సరైన సమయంలో కచ్చితత్వంతో నాశనం చేశాయన్నారు. అంతేకాకుండా, సైన్యం మానవత్వంతో వ్యవహరించిందని, పౌరులకు ఎలాంటి నష్టం జరగకుండా చూసుకోవడంలో భారత సాయుధ దళాలు జాగ్రత్తలు తీసుకున్నాయన్నార. యావత్ దేశం తరపున సైనికులు, అధికారులను అభినందిస్తున్నట్లు చెప్పారు. సాయుధ దళాలకు మద్దతు ఇచ్చినందుకు ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అశోక వనానికి వెళ్ళేటప్పుడు హనుమంతుడు అనుసరించిన సూత్రాన్ని ఈ దాడిలో తాము అనుసరించినట్లు రాజ్‌నాథ్ చెప్పారు. తమ అమాయక ప్రజలను చంపిన వారిని మాత్రమే తాము లక్ష్యంగా చేసుకున్నట్లు రక్షణ మంత్రి అన్నారు. తన గడ్డపై జరిగిన దాడికి ప్రతిస్పందించే హక్కును భారత్‌కు ఉందని రాజ్‌నాథ్ చెప్పారు. ఈసారి కూడా, మునుపటిలాగే తగిన సమాధానం భారత్ ఇచ్చినట్లు వివరించారు. మౌలిక వసతులకు ప్రాధాన్యత సరిహద్దుల్లో మౌలికవసతులు మెరుగు పరిచేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

## ప్రధాని, సైన్యానికి అండగా నిలుద్దాం!

### -మంత్రి నారా లోకేష్



**సత్యవేడు, మే 7 ప్రభాతవార్త:** ఈరోజు మనందరం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నాం, అయితే మనవద్ద నమో (నరేంద్ర మోడీ) మిసైల్ ఉంది. ప్రధాని మోడీ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు, భారత సైనికులు పాకిస్థాన్ పైకి వెళ్లి స్ట్రయిక్స్ చేస్తున్నారు, ఉగ్రవాదులపై ఆపరేషన్ సింధూర్ పేరిట యుద్ధం ప్రకటించారు, రాష్ట్రమంతా ప్రధాన మంత్రి, భారత సైన్యానికి అండగా నిలబడాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా సత్యవేడులో ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత లోకేష్ మాట్లాడుతూ... మనందరం తొలుత భారతీయులం, మనకోసం సరిహద్దుల్లో యుద్ధం చేస్తున్న సైనికులకు సంఘీభావం తెలపాలని అన్నారు. పాదయాత్రలో మీ అందరికీ హామీ ఇచ్చా, సీనియర్లు, జూనియర్లను సమానంగా గౌరవిస్తా, పనిచేసే వారిని ప్రోత్సహిస్తానని హామీ ఇచ్చాను, ఎప్పుడు మీ ప్రాంతానికి వచ్చినా మిమ్మల్నే ముందుగా కలుస్తానని చెప్పా. ఇచ్చిన మాట ప్రకారమే ఈరోజు ఉత్తమ కార్యకర్తలను కలిశాను. కార్యకర్తలు పార్టీ నాయకుల చుట్టూ కాదు, ప్రజల చుట్టూ తిరగాలి. మన పార్టీ కేడర్‌లో ఉన్న మరో జబ్బు పేరు అలక. ఇది మనపార్టీ, పార్టీలో సంస్కరణల కోసం జగన్ కంటే ఎక్కువగా నేను పార్టీలో పోరాడా. ఇది మనపార్టీ, సమస్యలు ఏవైనా ఉంటే మనం మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి. నిర్ణయాలు తీసుకునే క్రమంలో కొన్నిసార్లు సమయం పట్టవచ్చు కానీ, కార్యకర్తల మనోభీష్టానికి వ్యతిరేకంగా ఏ నిర్ణయం తీసుకోంఅన్నారు.

## ప్రతి ఉద్యోగికి సామర్థ్య శిక్షణ

>> నాటికి రూపొందుతాయని అధికారులు వివరించారు. కీలక పాలసీలైన జీరో పావర్టీ పీ4, పాపులేషన్ మేనేజ్మెంట్ అంశాలను విజన్‌లో పొందుపరుస్తారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు నెలకొల్పేందుకు 143 నియోజకవర్గాల్లో స్థలాలు గుర్తించారు. జీరోపావర్టీ పీ4 కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్రంలో 15,315 బంగారు కుటుంబాలను 1,118 మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. పీ4 కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి ముఖ్యమంత్రి చైర్మన్‌గా 25 మందితో కూడిన జనరల్ బాడీ... దీనికి అనుబంధంగా ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఎంపవర్డ్ టీమ్స్‌తో స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు జనాభా నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ తీసుకురానుందని సిఎం తెలిపారు., జనాభా పెరుగుదలను ప్రోత్సహించేందుకు ఇప్పటికే ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంది. మహిళా ఉద్యోగులకు ఇద్దరు పిల్లల వరకు ఇచ్చే ప్రసూతి సెలవుల పరిమితిని ఎత్తివేసింది. అలాగే ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలున్నా స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులుగా మినహాయింపు ఇచ్చింది. జనాభా పెరుగుదలకు ఉన్న అవకాశాలు, అడ్డంకులపై ప్రత్యేకంగా సర్వే నిర్వహించి... వాటి ఆధారంగా పాలసీ తీసుకురానుంది.

## ప్రధానికి సెల్యూట్

>> కల్యాణ్ ప్రశంసించారు. పాకిస్తాన్‌పై ప్రధాని మోడీ చర్యలు అభినందనీయమని పవన్ కల్యాణ్ సెల్యూట్ చేశారు. మరోసారి భారతదేశాన్ని తల ఎత్తుకునేలా చేసినందుకు ప్రధానికి పవన్ కల్యాణ్ సెల్యూట్ చేశారు. మరోసారి భారతదేశాన్ని తల ఎత్తుకునేలా ప్రధాని మోడీ చేశారని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు ఆనందంగా ఉందంటూ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ట్విట్టర్ వేదికగా పోస్టు చేశారు. కాశ్మీర్ అనేది దేశంలో భాగం.1990 లో కాశ్మీర్ పండిట్ లను చంపారు. అంత్యక్రియలను చేయడానికి వచ్చిన వారిని చంపారు.సరైన సమయంలో ఆర్మీ సరైన నిర్ణయం తీసుకుందన్నారు.

## టిటిడి, పర్యాటకశాఖల మధ్య భూ బదలాయింపు

### తిరుపతి అర్బన్‌లో 35 ఎకరాలు భూ కేటాయింపు

### ప్రైవేట్ సంస్థలకు భూకేటాయింపులు ఉండవు

### టిటిడి బోర్డు అత్యవసర సమావేశంలో కీలక నిర్ణయం

**తిరుమల, మే 7ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ఏడుకొండలను కాపాడుకోవడంలో భాగంగా కొండక్రిందిభాగంలో ఎక్కడా ఎవరికీ స్థలాలు కేటాయింపులు చేయబోమని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు స్పష్టం చేశారు. ఈ విషయంగా ఇప్పటికే సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. గత బోర్డులో తిరుపతి అలిపిరి ప్రాంతంలో రాష్ట్రపర్యాటక శాఖకు కేటాయించిన స్థలాలను రద్దుచేసి, వాటిని టిటిడి తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా పరస్పరం భూ బదలాయింపుల్లో తిరుపతి అర్బన్ పరిధిలో 35ఎకరాలు భూములను పర్యాటకశాఖకు కేటాయించేందుకు టిటిడి బోర్డు ఆమోదించింది. ఇందుకు అవసరమైన ప్రక్రియ వేగవంతం చేయాలని ఛైర్మన్ అధికారులను ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ఏడు కొండల క్రింద,పరిసరాల్లో ప్రైవేటు సంస్థలకు టిటిడి భూ కేటాయింపులు ఉండ కూడదని తీర్మానం చేశారు. బుధవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. ప్రపంచప్రఖ్యాత ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం తిరుమల పవిత్రతను కాపాడేందుకు టిటిడి బోర్డు అత్యధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. తదనుగుణంగా ఏడుకొండలకు ఆనుకుని ఉన్న భూములను ప్రైవేటు వ్యక్తులకు కేటాయించ రాదని నిర్ణయం తీసుకున్నట్లు ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. ఇప్పటికే తిరుపతి రూరల్ మండలం పేరూరు గ్రామంలో సర్వేనంబర్ 604లో ఆంధ్రప్రదేశ్ పర్యాటక సంస్థకు (ఏపిటిఏ) చెందిన 24.68ఎకరాల భూమిని టిటిడికి బదలాయించాలని గతంలో బోర్డు నిర్ణయం తీసుకుంది. ఆస్థలానికి బదులుగా తిరుపతి అర్బన్‌లో సర్వేనంబర్ 588ఏ లో ఉన్న టిటిడికి చెందిన 24.68ఎకరాల స్థలాన్ని పర్యాటక సంస్థకు బదలాయింపులకు బోర్డు ఆమోదం తెలిపింది. అలాగే తిరుపతి రూరల్‌లోని సర్వేనంబర్ 604లో పర్యాటకసంస్థకు చెందిన మరో 10.32 ఎకరాల స్థలాన్ని టిటిడికి బదలాయించడం, దానికి బదులుగా తిరుపతి అర్బన్‌లో సర్వేనంబర్ 588ఏ లో టిటిడికి చెందిన 10.32 ఎకరాల స్థలాన్ని పర్యాటకసంస్థకు కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది.

## వారం - వర్జ్యం

తేది : 08-05-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
ఏకాదశి మ.12.31
ఉత్తరఫల్గుణి రా.9.07
వర్జ్యం ఉ.6.35 - ఉ.8.23
దు.మ.3.04-3.55
శుభసమయం: ఉ..5.15-5.55
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. వాహనాలు, గృహం కొనుగోలు చేస్తారు.

**వృషభం :** వ్యాపారాలలో ఒడిదుడుకులు తొలుగుతాయి. ఉద్యోగాలలో హోదాలు, పదోన్నతులు పొందుతారు.

**మిథునం:** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది.

**కర్కాటకం :** సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**సింహం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**కన్య :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకొంటారు. ఆరోగ్యం పట్ల జాగత్త అవసరం.

**తుల :** ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో కొంత సామాన్యంగా ఉంటాయి. వస్తులాభం.

**వృశ్చికం:** ఉద్యోగాలలో సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. కొత్త మిత్రులు పరిచయమై సాయం అందిస్తారు.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మకరం:** కొత్త కాంట్రాక్టులు దక్కుతాయి. ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. వాహన సౌఖ్యం.

**కుంభం:** వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగాలలో ప్రోత్సాహం లభిస్తుంది. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మీనం:** పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వాహన యోగం. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## 'సుప్రీం'లో చుక్కెదురు

>> నిర్ణయాన్ని తాజాగా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. అనంతపురం జిల్లా ఓబుళాపురం మైనింగ్ కేసులో మంగళవారం హైదరాబాద్ లోని సిబిఐ కోర్టు తుది తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులకు సిబిఐ కోర్టు శిక్ష విధించింది. ప్రధాన నిందితులైన గాలి జనార్దనరెడ్డితో పాటు బివి శ్రీనివాసరెడ్డి, విడి రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.20 వేల చొప్పున జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన విడి రాజగోపాల్‌కు అవినీతి నిరోధక చట్టం కింద అదనంగా మరో 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించింది.

నిందితులు జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 6 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని కోర్టు పేర్కొంది. ఓబుళాపురం మైనింగ్ కార్పొరేషన్‌కు 2 లక్షల రూపాయల జరిమానా విధించింది. వేర్వేరు సెక్షన్ల కింద వేర్వేరుగా ఏడు సంవత్సరాలు శిక్షలు పడినప్పటికీ ఏకకాలంలో వీటిని అనుభవించాలని తీర్పులో తెలిపింది. ఇప్పటికే జైలులో అనుభవించిన శిక్ష సమయాన్ని మినహాయింపునిచ్చింది. ఇది ఇలా ఉండగా ఇదే కేసులో 2004-09 మధ్య గనులశాఖ మంత్రిగా పనిచేసిన సబితా ఇంద్రారెడ్డిని నిర్దోషిగా తేల్చుతూ కోర్టు తీర్పు ఇచ్చింది. సబితతో పాటు విశ్రాంత ఐఎఎస్ కృపానందంను నిర్దోషిగా సిబిఐ కోర్టు తేల్చింది. కేసు విచారణ దశలోనే ఏ5గా ఉన్న లింగారెడ్డి మృతి చెందారు. అదేవిధంగా ఏ6గా ఉన్న శ్రీలక్ష్మిని 2022లో తెలంగాణ హైకోర్టు ఈ కేసునుంచి డిశ్చార్జి చేసింది. తాజాగా డిశ్చార్జ్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తోసిపుచ్చుతూ, మరోసారి విచారణ జరపాలంటూ దిగువ కోర్టుకు ఆదేశించింది.

## రాష్ట్రంలో మరో రెండు రోజులు వర్షాలు

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బుధవారం పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసాయి.మరో వైపు పలు ప్రాంతాల్లో సగటు ఉష్ణోగ్రతలు 36 డిగ్రీల వరకు నమోదయ్యాయి.భిన్న వాతావరణ పరిస్థితుల్లో గురువారం రాష్ట్రంలో పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు 40-50కిమీ వేగంతో ఈదురుగాలులు.. వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. మరోవైపు రేపు గరిష్ట ఉష్ణోగ్రతలు $40-42^0$ మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందని, ..శుక్రవారం నుంచి ఉష్ణోగ్రతల తీవ్రత పెరిగే అవకాశం.. ఉందని తెలిపారు. శుక్రవారం15 మండలాల్లో తీవ్ర వడగాలులు, 28 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. బుధవారం సాయంత్రం 6 గంటల నాటికి అంబేద్కర్ కోనసీమ జిల్లా మధ్యకొంపలులో 86మిమీ, రామచంద్రపురంలో 73.5మిమీ, కొత్తపేటలో 64.5మిమీ, శ్రీకాకుళం జిల్లా నివగాంలో 52మిమీ, అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 48.7మిమీ, కాకినాడ జిల్లా పెద్దాపురంలో 44 మిమీ, తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరంలో 42.5మిమీ చొప్పున వర్షపాతం నమోదైందన్నారు. బుధవారం వైఎస్సార్ జిల్లా సింహాద్రిపురంలో 40.7 ది, నంద్యాల జిల్లా గుల్లదుర్తి, కర్నూలు జిల్లా నేమకల్లులో 40.6 ది, పల్నాడు జిల్లా కాకానిలో 40.2 ది చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు. ఈదురుగాలులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదన్నారు.

## శ్రీహరికోట తీరప్రాంతం చుట్టూ రక్షణ కవచం

**శ్రీహరికోట (తడ), మే 7 ప్రభాతవార్త :** ఇండియా, పాకిస్థాన్ మధ్య యుద్ధమేఘాలు కమ్ముకున్న నేపథ్యంలో భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటకు రక్షణ పెంచారు. ఇందుకు సంబంధించి తిరుపతి జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, సిఐఎస్ఎఫ్ అధికారులతో సమావేశమయ్యారు. మరోవైపు షార్ తీరప్రాంత రక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టింది. సముద్ర తీరంలో నిఘా పెంచి కాపు కాస్తున్నారు. షార్ లోపలికి అపరిచిత వ్యక్తులు ప్రవేశించకుండా నిఘా పెంచారు. ఇదిలావుంటే ఈ నెల 18న శ్రీహరికోట నుంచి కీలకమైన రీశాట్ ఉపగ్రహం ప్రయోగానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కారణంగా కూడా శ్రీహరికోటలో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

## కృష్ణాజిల్లాలోని సముద్ర తీరంలో హై అలర్ట్

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లాలోని సముద్ర తీరంలో హై అలర్ట్ చేస్తూ కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.పాక్ భారత్ మధ్య పరస్పర దాడుల నేపథ్యంలో కేంద్రం హై అలర్ట్ ప్రకటించింది. సముద్ర మార్గం గుండా ఉగ్రవాదులు జిల్లాలోకి రాకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. జిల్లాలో 110 కిలో మీటర్ల సముద్ర తీరం ఉంది. జిల్లా పరిధిలో మూడు మెరైన్ పోలీస్ స్టేషన్లు. పాలకాయతిప్ప (కోడూరు మండలం), గిలకలదిండి (మచిలీపట్నం), ఒర్లగొందితిప్ప (కృత్తివెన్ను మండలం) మెరైన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 150 మంది సిబ్బంది ఉన్నారు. ప్రతి సముద్ర తీర గ్రామంలో మెరైన్ పోలీసులతో పాటు రెండు డ్రోన్ కెమెరాలతో పహారా కాస్తున్నారు. తీర గ్రామాల ప్రజలను మెరైన్ పోలీసులు అప్రమత్తం చేస్తున్నారు. మచిలీపట్నం మెరైన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వినియోగంలో లేని మెరైన్ బోట్లును సంసిద్ధం చేస్తున్నారు.

# వైద్య విద్యలో ప్రతిభ చూపిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

## ఎపిఎంసి చైర్మన్ డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు



**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ పట్టాలతో వైద్య వృత్తిలో ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ వైద్య మండలిదగ్గుమాటి శ్రీహరిరావు అన్నారు. మూడు దశాబ్ధాలుగా వైద్య వృత్తిలో సేవలు అందిస్తున్నాను. అందుకు ప్రతిగా ప్రభుత్వం నాకు ఏపీఎంసీ ఛైర్మన్ గా అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైద్యఆరోగ్య శాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్ లకు ఈ సందర్భంగా ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు కృతజ్ఞతలు తెలిపారు. ఏపీఎంసీ ఛైర్మన్ గా డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు బుధవారం డాక్టర్ ఎన్టీయార్ వైద్య విశ్వ విద్యాలయం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు మాట్లాడుతూ వైద్యులకు, రోగులకు మధ్య వారధిలా పనిచేస్తానని, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళతానని తెలిపారు. రెగ్యూలేటరీ అథారిటీగా మెడికల్ కౌన్సిల్ ఉంటుందన్నారు. హ్యూమన్ రైట్స్, మహిళా కమిషన్ దృష్టికి వచ్చిన సమస్యలపై తక్షణమే స్పందిస్తామని హామి ఇచ్చారు. వారు ఫిర్యాదు చేసిన వారిపై ముందుగా హెచ్చరికలు చేస్తామని, అయినా తీరుమార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు విదేశాల్లో వైద్య విద్యనభ్యసించిన వారు మన రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు.

అయితే ఇతర రాష్ట్రాల్లో కొన్ని వెసులుబాట్లు కల్పించారని, మన రాష్ట్రంలో కూడా ఆ మేరకు నిర్ణయం తీసుకోవాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. అలాగే 70 సంవత్సరాలు దాటిన వైద్యులకు క్రెడిట్ అవర్స్ లో సడలింపులు ఉండేలా నిబంధనలు సడలించనున్నామన్నారు.

రిజిస్ట్రేషన్లు ఇకపై ఆన్ లైన్ విధానంలో స్లాట్ బుకింగ్ పద్దతిలో కొనసాగించనున్నామన్నారు.

# ఉగ్రవాదాన్ని నిరంతరం క్రియాశీలకంగా ఎదుర్కోవాలి



# అల్లూరి మనకు ఆదర్శం

## అల్లూరి చిత్రపటానికి సిఎం చంద్రబాబు నివాళి

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ సమగ్రతను దెబ్బకొట్టాలనుకునే ఉగ్రవాదాన్ని నిరంతరం క్రియాశీలకంగా ఎదుర్కోవాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అన్నారు.మన జాతి ఆత్మగౌరవం దెబ్బతిన్నప్పుడు ఎంతటి త్యాగానికైనా ఉప క్రమించాలన్నారు.స్వాతంత్ర్యం కోసం,మన్యం జనం మాన ప్రాణాల పరిరక్షణకు అమరజీవి అల్లూరి సీతారామరాజు చేసిన త్యాగం మరువలేనిదన్నారు.బుధవారం తన వ్యక్తిగత కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపూలమాల వేసి నివాళులర్పించారు.దేశం కంటే ఎదీ ముఖ్యం కాదన్నారు.దేశ సమగ్రత భద్రతకు మనం అంతా సంఘటితంగా నిలవాలన్నారు.భారత్ అన్ని విధాలుగా అఖండ శక్తిగా అవతరించిందన్నారు.ఈ శక్తి ఎదుర్కోవడం ఎవ్వరి వలన కాదన్నారు.పాకిస్తాన్ మన సహనానికి పరీక్షపెట్టిందన్నారు.ప్రధాని నరేంద్రమోడీ ఆలోచనకు అనుగుణంగా ఆపరేషన్ సింధూర విజయవంతం కావడం హర్షణీయమన్నారు.దేశ సమగ్రత పరిరక్షణలో ప్రధానికి తామంతా అండగా ఉంటామన్నారు.

## అల్లూరి సీతారామరాజు పోరాట చరిత్రను భావి తరాలకు తెలియచెప్పాలి :పవన్ కల్యాణ్

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట చరిత్రను భావి తరాలకు తెలియచెప్పాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.ఆ మేరకు ఆయన తన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు.మన చుట్టూ ఉన్న సమాజంలో నిరుపేదలు, అణగారిన వర్గాలు, పీడిత జనంపట్ల ఎంత బాధ్యతగా నిలిచి అండగా ఉండాలో "మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గారి జీవితాన్ని గురించి తెలుసుకొంటే అర్థం అవుతుంది. తాను విశ్వసించిన పంథాలో బ్రిటిష్ పాలకులపై సాయుధ పోరాటం చేసిన ఆ వీరుడి వర్థంతి నేడు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గారికి హృదయపూర్వకంగా అంజలి ఘటిస్తున్నాను. మన్యంలోని గిరిజనులలో చైతన్యం నింపి, అన్యాయాలను ఎదిరించే ధైర్యాన్ని ఇచ్చిన యోధుడాయన. నేను మన్యం ప్రాంతంలో పర్యటనలకు వెళ్ళిన ప్రతి సందర్భంలో అల్లూరి సీతారామరాజు గారు గురించి వివరించే పోరాట గాథలు స్ఫురణకు వస్తాయి. మన్యం వీరుడి పోరాట పటిమను, అందుకుగల నేపథ్యాన్ని, ఆ చరిత్రను భావి తరాలకు తెలియయాలన్నారు.

# న్యాయస్థానం మాట వినకపోతే జైలుకు వెళ్లాలి

- గుంటూరులో పేదల గుడిసెలు కూల్చేసిన కేసులో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు
- డిప్యూటీ కలెక్టర్ తాతా మోహనరావుపై ఆగ్రహం

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా గుంటూరు జిల్లా లోని అడవితక్కెళ్ళపాడు గ్రామంలో గుడిసెలు కూల్చివేసిన కేసులో కోర్టు ధిక ్కరణ కేసు ఎదుర్కొంటున్న ప్రస్తుత డిప్యూటీ కలెక్టర్ తాతా మోహనరావుపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కరణ కేసులో హైకోర్టు విధించిన రెండు నెలల జైలు శిక్షకు బదులు స్థాయి తగ్గించుకొని తహసీల్దార్గా పనిచేయడానికి అండర్టేకింగ్ ఇవ్వాలని ధర్మాసనం చేసిన సూచనకు మొగ్గు చూపకపోవడం పట్ల జస్టిస్ బిఆర్ గవాయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ మోహనరావు దాఖలు చేసిన ఎస్ఎల్పీపై నిన్న జస్టిస్ ఏజీ మసీహ్తో కలిసి విచారించిన ఆయన...పిటీషనర్ తమ మాట వినకపోతే శిక్షించకుండా వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. తహసీల్దార్ స్థాయిలో పనిచేయడానికి అంగీకరిస్తూ అండర్టేకింగ్ లెటర్ సమర్పించాలన్న కోర్టు సూచనను పరిగణనలోకి తీసుకోకపోవడం, కోర్టు ఉత్తర్వుల పట్ల ఆయన వైఖరిని స్పష్టం చేస్తోంది. మేం ఆయన కెరీర్ను కాపాడాలనుకున్నాం. ఆయన దాన్ని తిరస్కరిస్తే మేమేం చేయలేం. దీన్ని బట్టి ఇదివరకు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు విషయంలో ఆయన ఎలా వ్యవహరించి ఉంటారో స్పష్టమవుతోంది.

అని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు.తమపై ఉదారత చూపాలని పిర్యాది సుప్రీంకోర్టుకు విన్నవించారు.దీనిపై జస్టిస్ గవాయ్ స్పందిస్తూ మీరు 80 మంది పోలీసులను తీసుకెళ్ళి ఇళ్ళను కూల్చినపుడు దేవుడు గుర్తుకురాలేదా? ఇప్పటికైనా మీ పిల్లల గురించి ఆలోచించుకోండి. జైలుకెళ్ళకుండా మిమ్మల్ని రక్షించడానికి ప్రయత్నిస్తున్నాం. ఒకవేళ వెళ్ళాలనుకుంటే వెళ్ళి రెండు నెలలు అక్కడ ఉండండి. అప్పుడు మీ ఉద్యోగం కూడ పోతుంది. మీరు ఒక అడుగు తగ్గి(తహసీల్దార్ పోస్టులో)పనిచేయడానికి సిద్ధమైతే చెప్పండి.

ఇదే మీకిస్తున్న చివరి అవకాశం.ఇందులో శిక్ష నుండి తప్పించుకోలేరు. తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు గుడిసెల జోలికి వెళ్ళొద్దని హైకోర్టు చెప్పాక కూడ ఇలా చేయడం ఏ మాత్రం సమంజసం కాదు. ఎంతటివారైనా చట్టం కంటే గొప్ప కాదు. హైకోర్టు ఉత్తర్వుల పట్ల ఇలా ధిక్కారపూర్వకంగా వ్యవహరించినందుకు మిమ్మల్ని శిక్షించకుండా వదిలిపెట్టం అని జస్టిస్ గవాయ్ స్పష్టం చేశారు.

## సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులకు నోటిఫికేషన్

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** డిఎంఇ పరిధిలోని ఆసుపత్రుల సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో 128 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులకు వాకిన్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు మెంబర్ సెక్రటరీ సూర్యకఈనెల 16న ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఓల్డ్ జిజిహెచ్ క్యాంపస్, హనుమాన్ పేట, విజయవాడ డిఎంఇ కార్యాలయంలో వాకిన్ రిక్రూట్మెంట్డైరెక్ట్ రిక్రూట్మెంట్ మరియు లేటరల్ ఎంట్రీ ద్వారా పోస్టుల భర్తీ సి.టి సర్జరీలో 13, కార్డియాలజీలో 15, ఎండోక్రినాలజీలో 4, మెడికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజీలో 6, మెడికల్ అంకాలజీలో 15, నియోనేటాలజీలో 1, నెఫ్రాలజీలో 17, న్యూరో సర్జరీలో 19, న్యూరాలజీలో 11, పెడియాట్రిక్ సర్జరీలో 3, ప్లాస్టిక్ సర్జరీలో 3, సర్జికల్ అంకాలజీలో 12, యురాలజీలో 8, వాస్క్యులర్ సర్జరీలో 1 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులకు వాకిన్ రిక్రూట్మెంట్ జరుగుతుంది.

# చంద్రబాబు ఆదేశం.. పిడుగుపాటు బాధితులకు సత్వర సాయం

## - యుద్ధప్రాతిపదికన 9 మందికి రూ.4లక్షల చొప్పున విడుదల

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులు,పిడుగుపాటుతో మరణించిన వారి కుటుంబాలకు తక్షణమే సాయం అందించాలన్న సిఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టింది. తిరుపతి,శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు,ప్రకాశం,బాటప్ల జిల్లాల్లో పిడుగుపాటుతో చనిపోయిన 9 మంఆదికి సంబంధించి వారి కుటుంబాలకు,ఒక్కొక్కరికి రూ.4లక్షల చొప్పున పరిహారాన్ని విపత్తుల నిర్వహణశాఖ మంగళవారం విడుదల చేసింది. వీరిలో ఏడుగురి కుటుంబాలకు వెంటనే చెక్కులు పంపిణీ చేశారు. బాపట్ల జిల్లాలో రెండు కుటుంబాలకు బుధవారం గృహనిర్మాణ శాఖ మంత్రి పార్ధసారథి చేతుల మీదుగా అందించనున్నారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు పెట్టుబడి సాయం పంపిణీలో కొంత జాప్యం జరుగనుంది. పంట నష్టం గణనపై తక్షణమే ఆదేశాలు ఇచ్చినా...నిబంధనల ప్రకారం నష్టాన్ని లెక్కించేందుకు కనీసం పది రోజులైనా కావాలని వ్యవసాయశాఖ పేర్కొంటోంది. గతంలో ఈ ప్రక్రియ పూర్తి చేయాలంటే కనీసం 20 రోజులు పట్టేదని...ఇప్పుడు ఇంకా ముందే పూర్తి చేసామన్నారు.

# ఆపరేషన్ సింధూర హర్షణీయం

## - పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**విజయవాడ,మే 7,ప్రభాతవార్తప్రతినిధి:** పాక్ ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో ప్రతి దాడులు చేయడం హర్షణీయమని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. ఇది దేశానికి గర్వకారణమని పేర్కొంటూ.. భారత సైన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. "జై హిందే.. జై భారత్ అంటూ షర్మిలా రెడ్డి 'ఎక్స్" వేదికగా పోస్టు చేశారు. ఈ సమయంలో భారతీయులంతా సంఘటితంగా ఉండాలన్నారు.కలిసి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఇక పోరాటం ఇప్పుడే ప్రారంభమైందంటూ దక్షిణాది నటుడు రజనీకాంత్ ట్వీట్ చేసారు. పాకిస్తాన్పై పోరాటం ఇప్పుడే ప్రారంభమైందని లక్ష్యం పూర్తయ్యేవరకూ ఆగదని తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ పేర్కొన్నారు. దేశం మొత్తం మీతోనే ఉందని.. జైహింద్ అంటూ రజనీకాంత్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. అలాగే జై హింద్ కీ సేనా.. భారత్ మాతాకీ జై.. అంటూ రితేశ్ దేశ్ముఖ్ ట్వీట్ చేశారు. కాగా న్యాయం జరిగిందని, భారత్ మాతా కీ జై అంటూ సినీ నటి ఖుష్బూ ట్వీట్ చేశారు.

## ఎక్స్ సర్వీస్మెన్ల భూమిని నిషేధిత భూముల జాబితాలో కొనసాగించడం సబబు కాదు

# హైకోర్టు కీలక తీర్పు


**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎక్స్ సర్వీస్మెన్లకు ప్రభుత్వం ఇచ్చే అసైన్మెంట్ భూమిపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.వారికి కేటాయించిన ఎక్స్ సర్వీస్మెన్ క్రయ విక్రయాలు చేసేందుకు రూల్స్ అనుమతిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం ఆ భూమిని నిషేధిత భూముల జాబితా (22ఏ)లో కొనసాగించడం సబబు కాదని హైకోర్టు తీర్పు చెప్పింది.తీర్పు వివరాలు బుధవారం న్యాయవాదుల సమాచార పత్రం ద్వారా అందుబాటులోకి వచ్చాయి. నిషేధిత భూముల జాబితా నుంచి తన భూమిని తొలగించాలన్న పిటిషనర్ అభ్యర్థనను తిరుపతి జిల్లా కలెక్టర్ తిరస్కరించడాన్ని ఆక్షేపించింది. కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలను రద్దు చేసింది. పిటిషనర్ భూమిని నిషేధిత భూముల జాబితా నుంచి తక్షణమే తొలగించాలంటూ జస్టిస్ తూటా చంద్ర ధనశేఖర్ తీర్పు వెలువరించారు. ఎక్స్ సర్వీసెమెన్ కోటా కింద అసైన్మెంట్ కింద ఇచ్చిన భూమిని పదేళ్ల తర్వాత అమ్మేందుకు 1993లో జిఒ 1117 జారీ చేసిందని తెలిపారు. పిటిషనర్కు సంబంధించిన వ్యవహారంలో తహశీల్దార్ రిపోర్టు, భూ పరిపాలన ప్రధాన కమిషనర్ సర్క్యులర్ను కలెక్టర్ పట్టించుకోలేదని తప్పుపట్టారు. దేశం కోసం సేవలు అందించిన మాజీ సైనికులకు పదేళ్ల తర్వాత భూమిని అమ్ముకునే హక్కు ఉందన్నారు. తమ్మిశెట్టి బోదయ్య మద్రాసు రెజిమెంట్లో 15 ఏళ్ల పనిచేశారు. 1994లో అప్పటి నెల్లూరు జిల్లా, దొరవారిసత్రం మండలం, పూలతోట గ్రామంలో 3.5 ఎకరాల భూమిని ఎక్స్ సర్వీస్మెన్ కోటా కింద బోదయ్యకు ఇచ్చారు.

# ఉగ్రవాదం అంతమే అంతిమ లక్ష్యం : మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** అందమైన ప్రదేశాలను చూసి ఆస్వాదించేందుకు, ఆహ్లాదమైన వాతావరణంలో గడిపేందుకు వెళ్లిన అమాయకులైన పర్యాటకులను అన్యాయంగా పొట్టనబెట్టుకున్న ఉగ్రమూకల చర్యకు ప్రతిచర్యే "ఆపరేషన్ సిందూర్" అని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.. పహల్గామ్ దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకోవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. భారత సాయుధ బలగాలు ఉగ్రవాద శిబిరాలపై మెరుపుదాడి చేసి గట్టి సమాధానమిచ్చాయని, తీవ్రవాదంపై భారత ఉక్కు సంకల్పానికి ఇది ఒక నిదర్శనం అని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి వందనం అని పేర్కొన్నారు. కశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయలో ఉగ్రమూకల విచక్షణ రహిత కాల్పులతో పహల్గాంలో అన్యాయంగా ఎంతో మంది భారతీయ స్త్రీల నుదటన సింధూరం లేకుండా చేసిన బాధిత పర్యాటకుల ఆత్మలకు ఈ దాడితో శాంతి చేకూరుతుందని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ దాడి పర్యాటకులపై కాదు, భారత్ పై జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు.. అమాయకులైన పర్యాటకులను బలిగొన్న ఘటన హృదయ విదారకమైనదని, దేశ సమగ్రతకు, ఐక్యతకు చిచ్చుపెట్టాలని చూస్తే సహించబోమని తెలిపారు. చేసిన పాపానికి పాకిస్థాన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు..యావత్ భారత దేశం ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండించాల్సిన సమయం ఇదని... భారత సైన్యానికి అండగా నిలవాల్సిన తరుణమని పిలుపు నిచ్చారు... భారతదేశ ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నంచేయలేదని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని సూచించారు.. అందరూ ఏకతాటిపై నిలిచి ఉగ్రవాదాన్ని తిప్పికొట్టాలని, సార్వభౌమత్వాన్ని కాపాడుకుందాం.. ఉగ్రవాదుల దాడుల నుంచి దేశ పౌరులను రక్షించుకుందామన్నారు.

# ఆపరేషన్ సిందూర్ పై తప్పుడు ప్రచారం జరకుండా చూడాలి

## అధికారుల సమావేశంలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆపరేషన్ సిందూర్ అనంతర సివిల్ డిఫెన్స్ కార్యాచరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. సమీక్షకు సిఎస్, డీజీపీలతో పాటు టూరిజం, ఎండోమెంట్, డిజాస్టర్ మేనేజ్మెంట్, హెల్త్, ఆర్ అండ్ బి తో పాటు పలు శాఖల అధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, రైల్వే, ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్ పోర్స్, సిఐఎస్ఎఫ్ అధికారులు సమీక్షలో పాల్గొన్నారు."ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా తీసుకుంటున్న భద్రతా చర్యలు, సన్నద్ధతపైనా... అలాగే మాక్ డ్రిల్స్ నిర్వహణ, ప్రస్తుత పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించడంపైనా చర్చించారు. ఊహించని ఘటనలు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలను అప్రమత్తం చేయడం వంటి అంశాలపై మాట్లాడారు. ఈ సమీక్షలో ఆయా విభాగాలు తమ సన్నద్ధతను సమావేశంలో వివరించాయి. అనంతరం సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... "ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో అన్ని స్థాయిల్లో అధికారులు, సంస్థలు సిద్ధంగా ఉండాలి. కేంద్రం సైతం రాష్ట్ర ప్రభుత్వాల సన్నద్ధతపై పలు సూచనలు చేసింది. వాటిని పూర్తిగా అమలు చేయాలి. ఇలాంటి సమయంలో అన్ని శాఖలు అత్యంత సమన్వయంతో పనిచేయాలి. ప్రజలు ఆందోళన చెందకుండా చూడాల్సిన అవసరం ఉంది. ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. ఇలాంటి సమయంలో తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా చూడాలి. ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే... అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. తీర ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. టీటీడీ వంటి చోట్ల ప్రత్యేక రక్షణ చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలి. 24 గంటలు అన్ని శాఖల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాల్తి అని సిఎం సూచించారు.



## ఐపిఎస్ అధికారి ఎబివెంకటేశ్వరరావుకు హైకోర్టులో ఊరట

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** విశ్రాంత సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు హైకోర్టులో ఊరట లభించింది. నిఘా పరికరాల కొనుగోలు వ్యవహారంలో ఆయనపై ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసుతో పాటు ఛార్జిషీట్ను కొట్టివేసింది. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో దేశ, రాష్ట్ర భద్రతా వ్యవహారాల్లో నిబంధనల్ని అతిక్రమించారంటూ నిఘా విభాగం డైరెక్టర్ జనరల్గా పనిచేసిన ఏబీవీ వెంకటేశ్వరావుపై అభియోగాలు మోపింది. జాతీయ, రాష్ట్ర భద్రతకు ముప్పు కలిగించేలా ఓ విదేశీ రక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థకు పోలీసు సెక్యూరిటీ ప్రోటోకాల్ వ్యవస్థ వివరాలను అప్పగించారని పేర్కొంది.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**
SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత చిరునామా: మెస్సర్స్ శ్రీ సూర్య మార్కెటింగ్ (ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్) శ్రీ అందే వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : శ్రీ అందే ఆంజనేయులు, డోర్ నెం. హెచ్ఐజి-14, హౌసింగ్ బోర్డు కాలనీ, వట్లూరు, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా - 534001. వేరొక చిరునామా : మెస్సర్స్ శ్రీ సూర్య మార్కెటింగ్ (ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్) శ్రీ అందే వీర వెంకట సత్యనారాయణ, డోర్ నెం.3-15, సాయి నగర్, తూర్పులాకులు, కొమడవోలు గ్రామం, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా - 534001. శ్రీ అందే ఆంజనేయులు, తండ్రి : శ్రీ ఎ. కేశవరావు, డి.నెం.1-123, ఆర్ & బి రోడ్డు, బోర్డు స్కూల్ ఎదురుగా, కల్లరమిల్లి, నిడమర్రు మండలం, పశ్చిమగోదావరి జిల్లా - 534198. శ్రీ అప్పికట్ల వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : తిరుమలరావు, డి.నెం.20సి-11-37, గాంధీ నగర్ వీధి, పవర్ పేట, గంగానమ్మ గుడి దగ్గర, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా - 534011.
సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.16-07-2021న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.15-07-2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.97,32,663.12/- (అక్షరాల తొంభై ఏడు లక్షల ముప్పై రెండు వేల ఆరు వందల అరవై మూడు రూపాయల పన్నెండు పైసలు మాత్రమే) + తేది.16.07.2021 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.20.10.2021న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 21-10-2021న (వార్త : పశ్చిమగోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్ప్రెస్ : తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.16-07-2021న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

**ఆస్తి నెం-1: సమాన తనఖాలో ఉన్న శ్రీ అందే వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : శ్రీ అందే ఆంజనేయులు గారికి చెందినవి :** పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్-రిజిస్ట్రార్ పరిధి, ఏలూరు మండలం, కొమడవోలు గ్రామం & గ్రామ పంచాయితీ, తమిలేరు గట్టు రోడ్డు, ఈస్టర్న్ లాక్ ఏరియా సాయినగర్, వార్డు నెం.3, సమీప డోర్ నెం.3-12, ఆర్.ఎస్.నెం.9/5సిలోని ఎ.1.62 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.10-1లోని ఎ.2-57 సెంట్లలో తూర్పు వైపు ఎ.0.03 2/3 సెంట్లు మొత్తం కలిపి ఎ.1-65 2/3 సెంట్ల భూమిని పి.ఆర్.నెం.9/14-08-2008 ప్రకారం నివాస ప్లాట్లుగా అప్రూవ్ అయిన ప్లాన్ ప్రకారం ప్లాటు నెం.15 & 16తో కరెంట్ ఎస్.సి.నెం.482తో గల 248.48 చ॥గ॥లు లేదా 207.76 చ॥మీ॥లు మరియు 260.62 చ॥గ॥లు లేదా 217.913 చ॥మీ॥లు, మొత్తం 509-1-0 చ॥గ॥లు లేదా 425-673 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి శ్రీ అందే వీర వెంకట సత్యనారాయణ, తండ్రి: శ్రీ అందే అంజనేయులు గారి పేరున కలదు. (డాక్యుమెంట్ నెం.5973/2010, తేది.29-07-2010 ఏలూరు ఎస్ఆర్ఓ ప్రకారం). విస్తీర్ణం 248.48 చ॥గ॥లు లేదా 207.76 చ॥మీ॥ల ఖాళీ స్థలంతో గల ప్లాట్ నెం.15కు హద్దులు: ఉత్తరం: 24 అ॥ల వెడల్పు రోడ్డు - 45", తూర్పు: ప్లాటు నెం.16 - 48".03", పడమర: ప్లాటు నెం.14-57", దక్షిణం : ఇతరుల భూమి-51".09". విస్తీర్ణం 260.62 చ॥గ॥లు లేదా 217.913 చ॥మీ॥ల ఖాళీ స్థలంతో గల ప్లాట్ నెం.16కు హద్దులు: ఉత్తరం: 24 అ॥ల వెడల్పు రోడ్డు - 45", తూర్పు: ప్లాటు నెం.17 - 56".00", పడమర: ఐటమ్ నెం.1 ప్రకారం గల ప్లాటు నెం.15-48".03", దక్షిణం : ఇతరుల భూమి-45".06".

**ఆస్తి నెం-2: సమాన తనఖాలో ఉన్న శ్రీ అందే వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : శ్రీ అందే ఆంజనేయులు గారికి చెందినవి :** పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్-రిజిస్ట్రార్ పరిధి, ఏలూరు మండలం, కొమడవోలు గ్రామం & గ్రామ పంచాయితీ, తమిలేరు గట్టు రోడ్డు, ఈస్టర్న్ లాక్ ఏరియా సాయి నగర్, వార్డు నెం.3, సమీప డోర్ నెం.3-12, ఆర్.ఎస్.నెం.9/5సిలోని ఎ.1.62 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.10-1లోని ఎ.2-57 సెంట్లలో తూర్పు వైపు ఎ.0.03 2/3 సెంట్లు మొత్తం కలిపి ఎ.1-65 2/3 సెంట్ల భూమిని పి.ఆర్.నెం.9/14-08-2008 ప్రకారం నివాస ప్లాట్లుగా అప్రూవ్డ్ అయిన ప్లాన్ ప్రకారం ప్లాటు నెం.11తో కరెంట్ ఎస్.సి.నెం.482తో గల 224.15 చ॥గ॥ల (183.04 చ॥గ॥లు + 41.11 చ॥గ॥లు) ఖాళీ నివాస ప్లాటు యావత్తు ఆస్తి శ్రీ అందే వీర వెంకట సత్యనారాయణ, తండ్రి: అంజనేయులు గారి పేరున కలదు. (డాక్యుమెంట్ నెం.8668/2011, తేది.15-11-2011 ప్రకారం). విస్తీర్ణం 224.15 చ॥గ॥ల ఖాళీ స్థలంతో గల ప్లాట్ నెం.11 (183.04 చ॥గ॥లు + 41.11 చ॥గ॥లు) హద్దులు : ఐటమ్ నెం.1: 183.04 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలమునకు హద్దులు: ఉత్తరం : 30 అ॥ల వెడల్పు రోడ్డు - 34".6", తూర్పు : ఐటమ్ నెం.2లోని స్థలం - 47".9", పడమర : ప్లాటు నెం.10 యొక్క స్థలం - 47".9", దక్షిణం : ప్లాటు నెం.12 యొక్క స్థలం - 34".6", ఐటమ్ నెం.2 : 41.11 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలము త్రిభుజాకార బిట్టుకు హద్దులు: ఉత్తరం : 30 అ॥ల వెడల్పు రోడ్డు-15".6", తూర్పు : బి.వెంకట స్వామి గారి భూమి - 51", పడమర : ఐటమ్ నెం.1లోని స్థలం - 47".9", దక్షిణం : నిల్ (లేదు).

**ఆస్తి నెం-3 : సమాన తనఖాలో ఉన్న శ్రీ అందే అంజనేయులు, తండ్రి : శ్రీ కేశవ రావు గారికి చెందినవి :** పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం తాలూకు, గణపవరం సబ్-డివిజన్, ఎనికేపల్లి పంచాయితీ, ఎనికేపల్లి గ్రామం, డోర్ నెం.1/60తో గల 452 చ॥గ॥లు లేదా 376 చ॥మీ॥ల స్థలం అందు గల నివాస పెంకుటిల్లు శ్రీ అందే ఆంజనేయులు, తండ్రి : కేశవ రావు గారి పేరున కలదు. (డాక్యుమెంట్ నెం.1612/1981, తేది.01-08-1981 ప్రకారం). హద్దులు: ఉత్తరం : జి.సుబ్రహ్మణ్యం గారి స్థలం-67'-2", తూర్పు : ఎల్.ధర్మారావు గారి స్థలం - 50"-0", పడమర : రోడ్డు-57"-0", దక్షిణం : జి.మన్నలు గారి స్థలం - 85"-0".

**ఆస్తి నెం-4 : సమాన తనఖాలో ఉన్న శ్రీ అప్పికట్ల వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : శ్రీ తిరుమలరావు గారికి చెందినవి :** పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్-డివిజన్, ఏలూరు మండలం, ఏలూరు మున్సిపల్ పట్టణం, దబ్బాపి వార్డు, నరసింహరావు పేట (ఫిరంగుల దిబ్బ), సమీప డోర్ నెం.28-1-53/30, ఆర్.ఎస్.నెం.80/7లోని మొత్తం ఎ.24 సెంట్లలో తూర్పు వైపు ప్లాటు నెం.1, 2తో గల 600 చ॥గ॥లలో దక్షిణం వైపు సింగిల్ బిట్, ప్లాటు నెం.2తో గల 300 చ॥గ॥లు లేదా 250.83 చ॥మీ॥ల ఖాళీ నివాస స్థలం శ్రీ అప్పికట్ల వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : శ్రీ తిరుమల రావు గారి పేరున కలదు. (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.5036/2006, తేది.17-05-2006 ప్రకారం). హద్దులు : ఉత్తరం : వేగి ప్రసాద్ గారికి జవ్వాది నాగేశ్వరీ దేవి అమ్మిన ప్లాటు నెం.1లోని 300 చ॥గ॥ల స్థలం, తూర్పు : వర్దిసీడి కృష్ణమూర్తి గారి స్థలం, పడమర : ఈ నెంబరులోని భూమి నుండి దారి కొరకు వదిలిన స్థలం, దక్షిణం : రోడ్డు.

తేది: 28-10-2024
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి. వరప్రసాద్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.77028 77188, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 8330952080

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1) ఋణగ్రహీత: శ్రీ కొత్తమాసు సదాశివ, తండ్రి : సత్యనారాయణ, డోర్ నెం.14-2-49, పోతూరి వారి వీధి, 2వ లైన్, కొత్తపేట, గుంటూరు, గుంటూరు జిల్లా - 522001. వేరొక చిరునామా: మెస్సర్స్ దత్తసాయి ఎంపోరియం, ప్రొప్రయిటర్ : శ్రీ కొత్తమాసు సదాశివ, తండ్రి : సత్యనారాయణ, డోర్ నెం.13-2-104, గుంటూరు వారి తోట, 1వ లైన్, కొత్తపేట, గుంటూరు, గుంటూరు జిల్లా - 522001. డిమాండ్ నోటీసు తేది: 01-08-2023
బకాయి మొత్తం : తేది.31-07-2023 నాటికి రూ.46,05,400/- + తేది.01.08.2023 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

షెడ్యూలు ఆస్తి వివరములు:
ఐటమ్ నెం.1: పశ్చిమ గోదావరి జిల్లా, పెదపాడు మండలం, వట్లూరు సబ్ రిజిస్ట్రీ, తాళ్ళమూడి రెవెన్యూ గ్రామం, అప్పన్నవీడు గ్రామ పంచాయితీ, డోర్ నెం.2-186 వద్ద ఆర్.ఎస్.నెం.70/1 లోని 600 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 34.81 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంలోని "శ్రీ నివాసం" రెండవ అంతస్తు నందు 1378 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో (కార్ పార్కింగ్ ఏరియాతో సహా) గల నివాస రెండు బెడ్ రూమ్ సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ నెం.301 యావత్తు ఆస్తి శ్రీ కొత్తమాసు సదాశివ, తండ్రి : సత్యనారాయణ గారికి చెందినది. (రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3020/2019, తేది.08.11.2019 ప్రకారం). స్థలం హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం: వల్లభనేని రామశేషయ్య గారి స్థలం, పడమర : వల్లభనేని బుల్లి వీర రాఘవయ్య గారి స్థలం కొంతమేర మరియు గూడపాటి కనక దుర్గాంబ గారి స్థలం కొంతమేర, ఉత్తరం : ఇదే సర్వే నెంబర్ లోని మిగిలిన స్థలం అనగా 174.4 చ॥గ॥లు., ఫ్లాట్ హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : కామన్ కారిడార్.

| రిజర్వు ధర : రూ.20,70,000/- | ధరావత్తు : రూ.2,07,000/- | బిడ్ పెంపుదల : రూ.10,000/- |
|---|---|---|

2) ఋణగ్రహీత: శ్రీమతి షేక్ నూర్జహాన్, భర్త : మస్తాన్ వలీ, డోర్ నెం.15-10-84, వినోభా నగర్, 4వ లైన్, గుంటూరు, గుంటూరు జిల్లా - 522002. వేరొక చిరునామా: మెస్సర్స్ గ్లోబల్ ఎంటర్ప్రైజెస్, ప్రొప్రయిటర్ : శ్రీమతి షేక్ నూర్జహాన్, భర్త: మస్తాన్ వలీ, డోర్ నెం.15-10-98, వినోభా నగర్, పాత గుంటూరు, గుంటూరు జిల్లా - 522002. డిమాండ్ నోటీసు తేది: 01-07-2023
బకాయి మొత్తం : తేది.28-06-2023 నాటికి రూ.47,22,397/- + తేది.29.06.2023 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

షెడ్యూలు ఆస్తి వివరములు:
ఐటమ్ నెం.1: పశ్చిమ గోదావరి జిల్లా, పెదపాడు మండలం, వట్లూరు సబ్ రిజిస్ట్రీ, తాళ్ళమూడి రెవెన్యూ గ్రామం, అప్పన్నవీడు గ్రామ పంచాయితీ, డోర్ నెం.2-186 వద్ద ఆర్.ఎస్.నెం.70/1 లోని 600 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 34.81 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంలోని "శ్రీ నివాసం" రెండవ అంతస్తు నందు 1278 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో (కార్ పార్కింగ్ ఏరియాతో సహా) గల నివాస రెండు బెడ్ రూమ్ సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ నెం.302 యావత్తు ఆస్తి శ్రీమతి షేక్ నూర్జహాన్, భర్త : మస్తాన్ వలీ గారికి చెందినది. (రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2333/2019, తేది.30.08.2019 ప్రకారం). స్థలం హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం: వల్లభనేని రామశేషయ్య గారి స్థలం, పడమర : వల్లభనేని బుల్లి వీర రాఘవయ్య గారి స్థలం కొంతమేర మరియు గూడపాటి కనక దుర్గాంబ గారి స్థలం కొంతమేర, ఉత్తరం : ఇదే సర్వే నెంబర్ లోని మిగిలిన స్థలం అనగా 174.4 చ॥గ॥లు., ఫ్లాట్ హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : కామన్ కారిడార్.

| రిజర్వు ధర : రూ.20,70,000/- | ధరావత్తు : రూ.2,07,000/- | బిడ్ పెంపుదల : రూ.10,000/- |
|---|---|---|

ఇ-వేలం తేదీ : 11-06-2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:08-05-2025 నుండి 10-06-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

**ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు**
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక -1: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్సైట్లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డీను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:07-05-2025, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వార్త


ఇతరులు అనుసరించడానికి, తమనే ఉదాహరణగా తీసుకోవాలని తమకు తామే ఎవరైతే అనుకుంటారో, వారు అభివృద్ధి చెందలేరు.

-గోల్డ్‌స్మిత్

# ఇక సమరమే!

కయ్యానికి కాలు దువ్వుతూ కవ్వింపు చర్యలతో రెచ్చగొట్టిన పాక్ సైన్యానికి బుద్ధి చెప్పేందుకు భారత్ సైన్యం ఒకడుగు ముందుకేసింది. ఉగ్రవాదాన్ని సమర్థించే పాక్‌కు బుద్ధిచెప్పాలని తలపోసిన కేంద్ర మంత్రివర్గ నిర్ణయాన్ని త్రివిధ దళాలు మరో అడుగు ముందుకేసి మంగళవారం అర్ధరాత్రి బాగా పొద్దుపోయాక పాక్‌సేనలపై లంఘించుకున్నాయి. కొద్ది రోజుల క్రితం త్రివిధ దళాధిపతులతో జరిగిన అత్యున్నత సమావేశంలో పహెల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా దేనికైనా తాము సిద్ధమేనని త్రివిధదళాలు ముందుకొచ్చాయి. అందుకు ప్రధాని మోడీ అంగీకార ముద్రవేసి పూర్తి భద్రత బాధ్యతతోపాటు అన్ని అధికారాలనూ త్రివిధ దళాలకు దఖలుపరిచారు. ఇంత పెద్ద నిర్ణయం తీసుకున్నారంటే యుద్ధ సన్నాహాలు జరుగుతున్నట్లే దేశ ప్రజలు యావత్తూ భావించారు. మిత్రదేశాలే కాకుండా ప్రపంచ దేశాలన్నీ భారత్ ఉగ్రవాదంపై తీసుకునే ఎలాంటి చర్యలనైనా సమర్థించేందుకు మద్దతు పలికాయి. ఈ విషయంలో ఐక్యరాజ్యసమితితో పాకిస్థాన్‌కు ఎలాంటి మద్దతు లభించలేదు. సభ్యదేశాలు పాక్ ఉగ్రవాదాన్ని ఎగోదస్తోందనే అభిప్రాయానికి రావడంలో భారత్ తన విజ్ఞతను ప్రదర్శించింది. పాక్‌ను ఒంటరి చేయడంలో భారత్ పాలకులు దౌత్యనీతితో వ్యవహరించారు. నిశ్శబ్ధం బద్దలయ్యే ముందు భారత ప్రజలకు పేరిట 'మాక్ డ్రిల్' ప్రదర్శనలు నిర్వహించి వైమానిక దాడులను ఎదుర్కొనడమెలాగో నేర్పారు. అది యుద్ధ సన్నద్ధతలో ఒక భాగం. మాతృభూమిలో జరిగిన మారణహోమానికి విదేశాల్లో ఉన్న ప్రతి భారతీయుడు తల్లడిల్లిపోయారు. పాకిస్థాన్ పీచమణచాలని ప్రధాని నరేంద్రమోడీని వేడుకున్నారు. కాంగ్రెస్ వంటి ప్రధాన ప్రతిపక్షం మజ్లిస్ ఎ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీలతో సహా అన్ని రాజకీయ పక్షాలు బేషరతుగా మద్దతు పలి కాయి. అన్ని విపక్షాలు, విజ్ఞులు సైతం పాక్‌పై సైనిక చర్య తీసుకోవాలని కోరాయి. ఈసారి ఎలాగైనా మనదైన పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనపరుచుకోవడమొక్కటే మనముందున్న తక్షణ కర్తవ్యంగా పాలకులకు హితోబోధ చేశాయి. ఇలాంటి క్లిష్టసమయంలో ప్రభుత్వం బహిరంగంగా నోరు మెదపదు. సమయం కోసం వేచి చూసింది. ఉన్నట్టుండి భారత్ సైన్యం పాక్ 9 ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసి ధ్వంసం చేసింది. ఎప్పుడూ జరిగే యుద్ధరీతి కన్నా ఈసారి అందుకు భిన్నంగా భారత్ ప్రణాళికాబద్ధంగా ఆపరేషన్ సింధూర్' దాడికి అంకురార్పణ చేసింది. 23 నిమిషాల పాటు చేసిన దాడిలో వందకుపైగా శిక్షణ పొందుతున్న ఉగ్రవాదులు హతమాయ్యారు. 4 జైష్ మహ్మద్, 3 లష్కర్ తొయిబా, 2 హిజ్‌బుల్ ముజాహిదీన్‌లకు చెందిన ఆయా శిబిరాల్లో ఉగ్రవాద శిక్షణ జరుగుతోందని స్పష్టమైన సమాచారంతో సైన్యం అటు దృష్టి సారించింది. పహెల్గాం దాడిలో 26 మంది మృతులు పురుషులే.వారి భార్యల సింధూరానికి ప్రతీకగా 'ఆపరేషన్ సింధూర్' పేరిట ఉగ్రవాదుల ఏరివేత కార్యక్రమాన్ని చేపట్టడం భారత్ ఏస్థాయిలో పాక్ మీద ప్రతీకార చర్యకు దిగనున్నదో స్పష్టమవుతోంది.. దేశంలో చాలా ప్రాంతాల్లో ప్రజలు గుమిగూడి 'భారత్ దేశం ఉగ్రవాద దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని ప్రపంచానికి తెలియచేస్తున్నందుకు భారత్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తోంది. ఆసేతు హిమాచలం భారతీయులంతా పాక్‌పై సైనిక చర్యపట్ల హర్షం వెలిబుచ్చుతోంది. జమ్ముకాశ్మీర్ ఆర్థికాభివృద్ధిని అడ్డుకునేందుకే ఏప్రిల్22న ఉగ్రవాదులు దాడిచేసి 26మంది పర్యాటకులను హతమార్చారని, లష్కర్ తోయిబా అనుబంధ సంస్థ టిఆర్‌ఎఫ్ (ది రెసిస్టెంట్ ఫ్రంట్) సోషల్ మీడియా ద్వారా తామే ఆ దాడి చేశామని ప్రకటించుకున్నందున ఆ సంస్థను మట్టుపెట్టే దిశగా ఆలోచించామని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ మీడియాకు వెల్లడించారు. గతంలో 'సర్జికల్ స్ట్రైక్స్'లో భంగపడినా అణ్వాయుధాలున్నాయననే గర్వంతోనే పాక్‌దురాగతానికి పాల్పడింది. అడుగడుగునా పాక్ భారత్‌ను కవ్విస్తోంది. గతానికి ఇప్పటికీ తేడా ఏమిటంటే నిన్నమొన్నటి పహల్గామ్ ఊచకోత అనంతరం పాక్ తమదేశంలో ఉగ్రవాద శిబిరాలున్నాయన్న విషయం నిజమేనని అంగీకరించారు. భారత్ భూభాగంలో విమానాలు కూల్చేసినట్లు,భారత్ సైనికులు 26మంది హతమైనట్లు పాక్ గ్లోబెల్ ప్రచారానికి పాల్పడింది. కేవలం తమను నమ్మని పాక్ ప్రజల నుండి సానుభూతిని పొందేందు కు ఇలాంటి ప్రచారాలు చేస్తున్నట్లు జనానికి విదితమే. ఈసారైనా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనపరచుకోలేకపోతే భారత్ ఉదార స్వభావాన్ని అంగీకరించలేనివారు విమర్శలు గుప్పించే అవకా శముంది. అందుకే భారత్ లక్ష్యం పాక్ ఆక్రమ కాశ్మీర్ స్వాధీనమే కావాలని భారతీయులంతా కోరుకుంటున్నారు. భారత్ సైన్యానికి సంఘీభావంగా దేశమంతటా పౌరులు ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఇలాంటి తరుణంలో జాతి మొత్తం ఏకమవ్వాల్సిన అవసరాన్ని అన్నివర్గాల ప్రజలూ గుర్తించారు. ఇంతాజరిగాక ఇప్పుడు 'ఆపరేషన్ సింధూర్' పైమౌనంగా ఉండాలని పాక్‌కు అమెరికా హితవు పలుకుతోంది. పాక్ నేతలు తామే భారత్‌కు చెందిన క్షిపణులు, డ్రోన్లను మట్టికరిపించామని మేకపోతు గాంభీర్యాన్ని ప్రకటిస్తున్నారు. కాశ్మీర్ ముజాహిదీన్‌లు దాడి జరిపిన వెంటనే కాశ్మీర్ తమ వశమవుతుందంటూ పాక్ ఆర్మీ ఛీఫ్ జనరల్ సయ్యద్ అసిమ్ మునీర్ రెచ్చగొట్టే ప్రసంగమే భారత్‌కు కోపకారణమైంది. లేకుంటే పాక్ ఉగ్రవాదాన్ని వదిలిపెడతానన్నా భారత్ శాంతించేది.

ఒక గొప్ప జాతిగా మారాలనుకున్న దేశ ప్రజలకు సామూహిక క్రమశిక్షణ అన్నది అత్యావశ్యకమైన నిబంధన.




మహాత్మాగాంధీ

ప్రతి ఒక్కరికీ తనని గురించి బహుకొద్దిగా మాత్రమే తెలుస్తుంది. మనిషికి తనని తాను తెలుసుకోవడం చాలా కష్టమైన పని.



సిసిరో

# ప్రజావాక్కు



## వాగ్దానాలు చేయడం మానుకోవాలి

ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్1995లో పదవీ విరమణ చేసినవారికి2014నుండి కదలని వెయ్యిరూపాయల పెన్షన్ను ఈ మే నెలనుండి కేంద్రప్రభుత్వం పెంచేసిందని తప్పుడు వార్తలు గూగుల్‌న్యూస్ నుండి ప్రతీరోజు ప్రధాని మోడి, ఫైనాన్స్ మినిష్టరు నిర్మలా సీతారామన్ గారి ఫోటోలతో వస్తున్నాయి. పెన్షను కూడా 3000, 7000,7500, 8000,9000వరకు పెంచారని రకరకాలఅవాస్తవ సమాచారాన్ని ప్రసారం చేస్తున్నది. ఇదంతా వట్టి బూటికమని ఈ పెన్షన్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వంతో నిత్యం సంప్రదిస్తున్న నేషనల్ ఏజిటీషన్ కమిటి నాయకులు విజ్ఞప్తులు చేస్తున్నారు. కేంద్రం మోసపూరిత వాగ్దానాలు చేయడం మానుకోవాలి.

- డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

## అసమాతలను తగ్గించాలి

ఉపాధిహామీ పథకం పౌరుల కనీస హక్కుగా రూపొందించబడిన ఈ పథకం అసమానతలకు ఆలవాలంగా ఉంటుంది. ఉపాధి హామీలో రాష్ట్రాలకు కనీసం హక్కు లేకుండా ఉన్నది. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా పనులను ఎంపిక చేసుకునే బాధ్యత రాష్ట్రాల చేతిలో ఉండాలి. కానీ కేంద్రం కర్ర పెత్తనం చేస్తున్నది. సాగులో లేని బీడు భూములు తెలంగాణలో అయిదు శాతంవరకు ఉన్నాయి.వాటిని సాగులోకి తెచ్చేందుకు భూమి అభివృద్ధికార్యక్రమాలు చేపడుదాం అంటే ఆ ప్రాజెక్టను పనుల జాబితాలోంచి తీసివేశారు.

-బి. అవినాష్, జనగామ

## హైస్కూళ్లలో ప్రాథమిక తరగతులు వద్దు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 900ఉన్నతపాఠశాలల్లో 3,4, 5 తరగతులను కొనసాగిస్తూ కొత్తగా 1,2 తరగతులను కూడా విలీనంచేస్తామని విద్యాశాఖ పేర్కొన్నది.117 రద్దు చేసి హై స్కూళ్లలోని 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లోకి వెనక్కి పంపంచమని విజ్ఞప్తి చేస్తుంటే 1,2 తరగతులనుకూడా హైస్కూళ్లలో విలీనం చేయటం ఎంత వరకు సబబు. 3,4,5 తరగతులను హైస్కూళ్లలో గత ప్రభుత్వంవిలీనం చేయటంతో ప్రభుత్వ ప్రాథమిక విద్యా వ్యవస్థ నిర్వీర్యమైంది. ప్రస్తుత ప్రభుత్వం 1,2 తరగతులను కూడా హై స్కూళ్లలో విలీనం చేస్తే ప్రాథమిక విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యే అవకాశం ఉంది.

-వి. సురేష్, నెల్లూరు జిల్లా

## ఎన్ఐసిని అనుసంధించాలి

సెంట్రల్ గోవ్స్ హెల్త్ సిస్టమ్ లబ్ధిదారుల అన్ని ప్రయోజనాల కోసం ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్‌పై అమలు చేయబడుతోంది. చాలా రోజులనుండివ్యవస్థ ఎన్ఐసితో అనుసంధానించబడింది. రోగులకు చికిత్స చేసేటప్పుడు కొన్ని రోజులలో ఈ సమస్య ఉన్నప్పటికీ, ఇది ఎక్కువ కాలం అడ్డంకిని సృష్టించలేదు. ఇటీవల కొత్త సాఫ్ట్‌వేర్‌బదులుగా ఎన్ఐసిని అనుసంధానించినట్లు కనిపిస్తుంది.లబ్ధిదారులు టోకెన్లను పొందలేకపోతున్నారు. ఈ కొత్త వ్యవస్థ దాని వ్యయంతో సంబంధం లేకుండా అధికారికంగా మరింత వేగంగా సౌకర్యవంతంగా ఉండాలి.దీనితీవ్రత శీఘ్ర చికిత్స లేదా ప్రవేశం అవసరమయ్యే రోగులతోముడిపడిఉంది. ఈలబ్ధిదారుల సెంట్రల్ యూనియన్ ఈ పరిస్థితిని దాని పరిచర్యకునివేదించింది.మంచి,వేగవంతమైన పనిచేయగల వ్యవస్థను వెంటనే కనెక్ట్‌చేయాలి.లేదా దానిలోపాలను ఎత్తి చూపాలి.

- బొల్లోజు మేఘనధమ్, విశాఖపట్నం

## సహజ డెలివరీలకు ప్రాధాన్యమివ్వాలి

మే నెలమొదటివారంలో అంతర్జాతీయ మంత్రసానుల దినోత్సవం జరిగిందని వార్తల్లోచూసాను.హైదరాబాద్‌లోని ఫెర్నాండజ్ హాస్పటల్‌వారు మేనెల 3నుండి5 వతారీఖు వరకు మంత్రసాని దినోత్సవం ఘనంగా జరుపుకున్నది. దశాబ్దాలక్రితం వరకు పల్లెటూళ్లలో మంత్రసానులు ఎటువంటి కష్టమైన పురుళ్లను ఇళ్ళల్లోనే నులకమంచాల మీద ఏ పరికరాలు వాడకుండా అతి తెలిగ్గా పోసేవారు. వీరికి చదువు లేకపోయినా అనుభవంతోనే ఈ పనిచేసేవారు. పురిటిగదులు ఎ.సి.లుకావు. గదుల శానిటైజేషను కూడాచేసేవారుకారు.ఈమధ్య ప్రభుత్వం కూడా సాధ్యమైనంత వరకు సిజేరియన్ జోలికి వెళ్లక సహజ డెలివరీలకు ప్రాధాన్యమివ్వాలని సూచన చేయడం హర్షదాయకం.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## నిపుణుల కమిటీ అవసరం

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో ఒక విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. ఏర్పడింది అనడం కంటె రాష్ట్ర ప్రభుత్వమే ఇలాంటి పరిస్థితిని సృష్టించింది అని చెప్పడమే సమంజసంగా ఉంటుంది. పదవీ విరమణ చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకుపదవీ విరమణ బెనిఫిట్స్ ఇవ్వటం సంప్రదాయం. కాని ఆసంప్రదాయాన్ని ప్రస్తుత ప్రభుత్వం పక్కన పెటడ్డం వలన దుస్థితి ఏర్పడింది. ఆదాయమంతా గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికే పోతోందని చెప్తున్నారు.

-జి.అశోక్, గోదూరు, జగిత్యాలజిల్లా

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సాగు రంగంలో జన్యు సవరణ సరికొత్త విప్లవం

**ప్రయోగశాలలు పరిశోధనా క్షేత్రాల్లో కనిపించిన అద్భుతమైన ఫలితాలు రైతు పొలాల్లోనూ రావాలంటే సరైన సాగు పద్ధతులు పాటించాలి. దీనిపై రైతులకు తగిన శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. నాణ్యమైన, ప్రమాణీకరించిన విత్తనాలను సరైన సమయంలో, సరసమైన ధరలకు రైతులకు అందుబాటులో ఉంచడం మరో సవాలు. ఈ కొత్తసాంకేతిక పరిజ్ఞానం వంగడాలపై శాస్త్రీయ సమాచారాన్ని సులభమైన భాషలో రైతులకు, ప్రజా సంఘాలకు, వినియోగదారులకు చేరవేయడం ద్వారా అవగాహన పెంచాలి. రైతులకు ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేసి,వారు స్వయంగా వీటి పనితీరును పరిశీలించే అవకాశం కల్పించాలి. సమర్థవంతమైన విత్తన ఉత్పత్తి పంపిణీ వ్యవస్థను నెలకొల్పాలి. ఈ వంగడాలపై జరిగిన జరుగుతున్న భద్రతా పరీక్షల వివరాలను పారదర్శకంగా వెల్లడించాలి. అలాగే నియంత్రణ పరమైన అడ్డంకులను తగ్గించాలి. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయం.**

డి.జె మోహన రావు

భారతీయ వ్యవసాయ పరిశోధనా చరిత్రలో ఒక మహత్తర ఘట్టం ఆవిష్కృతమైంది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దేశంలోనే మొట్టమొదటి సారిగా జన్యు సవరణ (జీనోమ్ ఎడిటెడ్) సాంకేతికతద్వారా అభివృద్ధి చేయబడిన విప్లవాత్మకమైన రెండు వరి వంగడాలను విజయవంతంగా విడుదల చేసినట్లు ప్రకటించారు. ఈ నూతన వంగడాలు 'కమల' (డీఆర్ఆర్ ధాన్ 100), 'పూసా డీఎస్టీ రైస్ 1' భారతీయ వ్యవసాయ పరిశోధనా రంగానికి ఒక కొత్త దిక్సూచిగా నిలుస్తాయి. ఇది కేవలం సాంకేతికపరమైన విజయం మాత్రమే కాదు, మారుతున్న వాతావరణ పరిస్థితులు దేశంలో వేగంగా పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలను దృష్టిలో ఉంచుకుని చూస్తే ఈ పరిణామం దేశ వ్యవసాయ భవిష్యత్తుకు ఒక బలమైన భరోసాను కలిగిస్తుంది. ఈ చారిత్రాత్మకమైన వంగడాలను మే 2025లో అధికారికంగా విడుదల చేయడం జరిగింది. అయితే ఇవి ప్రస్తుతం పరిశోధనా దశ నుండి క్షేత్రస్థాయిలో రైతుల సాగుకు అందుబాటులోకి రావడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉంది. రైతుల కోసం నాణ్యమైన విత్తనాలఉత్పత్తి, వాటిని విస్తృతంగా పంపిణీ చేసే ప్రక్రియలు పూర్తి కావాల్సి ఉంది. ఈ నూతన వంగడాలు జన్యు సవరణ పద్ధతిలో అభివృద్ధి చేయబడ్డాయి. జన్యుమార్పిడి (జీఎం) పద్ధతిలో ఒక జీవి (ఉదా: వరి మొక్క) జన్యువులలోకి పూర్తిగా భిన్నమైన మరొక జీవి (ఉదా: బ్యాక్టీరియా, వైరస్ వేరే మొక్క) నుండి వేరుచేసిన జన్యువులను శాశ్వతంగా ప్రవేశపెడతారు. అంటే, మొక్క జన్యు పదార్థంలోకి 'విదే' డీఎన్ఏ' చేరుతుంది. ఈ విధంగా బయటి నుండి చేర్చబడిన జన్యువుల ద్వారా మొక్కలో కొత్త లక్షణాలు వస్తాయి. దీనికి భిన్నంగా, జన్యు సవరణ (జీనోమ్ ఎడిటింగ్) అనేది ఒక మొక్క సొంత జన్యువులలోనే అత్యంత ఖచ్చితమైన, నిర్దిష్టమైన మార్పులు చేసే అధునాతన పద్ధతి. క్రిస్పర్‌కాస్ వంటి సాధనాలను ఉపయోగించి, మొక్క డీఎన్ఏలోని కావలసిన నిర్దిష్ట భాగాలను కత్తిరించడం, తొలగించడం చాలా స్వల్ప మార్పులు చేయడం జరుగుతుంది. ఈ ప్రక్రియ సహజంగా జరిగే మ్యూటేషన్స్ వలెనే ఉంటుంది. కానీ ప్రయోగశాలలో అత్యంత నియంత్రిత, ఖచ్చితమైన పద్ధతిలో నిర్వహిస్తారు. ఈ పద్ధతిలో బయటి నుండి ఎటువంటి అదనపు జన్యువులను మొక్కలోకి చేర్చరు. బదులుగా మొక్క సొంత జన్యు పదార్థంలోనే నిర్దిష్టమైన మార్పులు చేయడం ద్వారా కావలసిన లక్షణాలను (అధిక దిగుబడి, తెగుళ్ల నిరోధకత వంటివి) తీసుకురావడం దీని ముఖ్య ఉద్దేశ్యం.జన్యు సవరణలో మొక్క సొంత జన్యువులలోనే నిర్దిష్ట మార్పులుచేస్తారు. బయటి డీఎన్ఏ సాధారణంగా ఉపయోగించరు. ఈ ప్రాథమిక భేదం నియంత్రణ ఆమోదం పరంగా చాలా ప్రాధాన్యతను సంతరించుకుంది. 'కమల' (డీఆర్ఆర్ ధాన్ 100) వంగడాన్ని ఐసీఏఆర్ ఆధ్వర్యంలోని ఐఐఆర్ఆర్, హైదరాబాద్ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఇది తెలుగు రాష్ట్రాలతో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన సాంబ మసూరి (బీపీటీ 5204) రకం నుండి జన్యు సవరణ ద్వారా మెరుగుపరచబడింది. రెండవ వంగడం 'పూసా డీఎస్టీరైస్ 1' ను ఐసీఏఆర్ ఆధ్వర్యంలోనిఐఏఆర్ఐ, న్యూఢిల్లీ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. దీనికి మూలంగా ఎంటీయు 1010 (కాటన్ దొరా సన్నాలు) అనే మరొక ప్రసిద్ధ సన్నగింజల వరి రకాన్ని ఉపయోగించారు. ఈ రెండు వినూత్నమైన వంగడాలను క్రిస్పర్‌కాస్ ఆధారిత ఎస్డీఎన్1 అనే ఒక ప్రత్యేకమైన జన్యు సవరణ పద్ధతిని ఉపయోగించి అభివృద్ధి చేయడం జరిగింది. 'కమల'



వంగడం, సాంబ మసూరి కంటే దాదాపు 19శాతం అధిక దిగుబడినిచ్చే సామర్థ్యాన్ని కలిగి ఉంది. సాధారణంగా 145 నుండి 150 రోజుల వరకు సమయం తీసుకునే సాంబ మసూరితో పోలిస్తే, 'కమల' కేవలం సుమారు 130 రోజుల్లోనే అంటే 15నుండి 20 రోజులు ముందుగానే కోతకు వస్తుంది (పక్వానికి రావడం). ఈ తక్కువ కాల వ్యవధి కారణంగా సాగునీటి వినియోగం గణనీయంగా తగ్గి, విలువైన నీటిని ఆదా చేయవచ్చు. అంతేకాకుండా ఈ వంగడం కరువు పరిస్థితులను కూడా సమర్థవంతంగా తట్టుకునే శక్తిని కలిగి ఉంది. అధిక నత్రజని వినియోగ సామర్థ్యాన్ని కలిగి ఉండటం వల్ల వ్యవసాయంలో ఎరువుల వాడకం కూడా తగ్గించవచ్చు. దీని కాండం చాలా గట్టిగా ఉండటం వల్ల బలమైన గాలులకు, ఇతర వాతావరణ పరిస్థితులకు పంట నేల కూలకుండా తట్టుకుంటుంది. ఈ తక్కువ కాల వ్యవధి పర్యావరణానికి కూడా ఎంతో మేలు చేస్తుంది మీథేన్ వంటి హరితగృహ వాయువుల ఉద్గారాలను తగ్గిస్తుంది. నాణ్యత పరంగా సాంబమసూరి మంచి గింజ, దాని ప్రత్యేకమైన వంట నాణ్యతను ఏ మాత్రం కోల్పోకుండా నిలుపుకుంది. ఇక రెండవ వంగడం 'పూసా డీఎస్టీ రైస్ 1' కరువుతో పాటు నేలలోని అధిక లవణీయతను (ఉప్పుదనం) కూడా సమర్థవంతంగా తట్టుకోగల ప్రత్యేకమైన లక్షణాన్ని కలిగి ఉంది. ఈ ప్రత్యేకమైన లక్షణాన్ని డీఎస్టీ అనే నిర్దిష్ట జన్యువును సవరించడం ద్వారా సాధించారు. దీనిని ముఖ్యంగా కరువు ఎక్కువగా ఉండే ప్రాంతాలు, అధిక లవణీయత కలిగిన నేలలు లేదా తీర ప్రాంతాలకు అనుకూలంగా అభివృద్ధి చేశారు.ఒత్తిడితో కూడిన (అధిక లవణీయత,తీవ్రమైనకరవు) పరిస్థితుల్లో ఈ వంగడాన్ని సాగు చేసినప్పుడు, ఇది దాని మూల వంగడమైన ఎంటీయు 1010 కంటే గణనీయంగా ఎక్కువ దిగుబడినిచ్చింది (దాదాపు 9.66శాతం నుండి 30.4శాతం వరకు).ఈవంగడం కూడా ఎంటీయు 1010 లోని ప్రత్యేకమైన సన్నగింజల నాణ్యతను కలిగి ఉండటం విశేషం.అంతేకాకుండా, ఈ రెండు వంగడాలు కూడా తక్కువ మొత్తంలో ఎరువులను ఉపయోగించి పెరిగే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. వీటిఅధిక దిగుబడి సామర్థ్యం నేరుగా రైతుల ఆదాయాన్ని పెంచుతుంది. కరవు,అధిక లవణీయత వంటి తీవ్రమైన వాతావరణ సవాళ్లను సమర్థవంతంగా తట్టుకునే లక్షణాలు ఉండటం వల్ల పంటనష్టాన్ని గణనీయంగా తగ్గించి, రైతాంగానికి ఒక రకమైన భరోసాను కలిగిస్తాయి. వీటి సాగుకు తక్కువ నీటిని ఉపయోగించడం వల్ల విలువైన నీటివనరులను సంరక్షించవచ్చు. పర్యావరణ హితమైన సాగు పద్ధతులు భవిష్యత్ తరాల కోసం సహజ వనరులను పరిరక్షించడంలో సహాయపడతాయి. ఈ కొత్త వరి వంగడాలు భవిష్యత్ వంగడాల లక్ష్యాన్ని చేరుకోవడంలో ఒక కీలకమైన పాత్ర పోషిస్తాయి. జన్యు సవరణ వంటి అత్యాధునిక సాంకేతికతపై రైతుల్లో,సామాన్య ప్రజల్లోసరైన అవగాహన లేకపోవడం ఒక ముఖ్యమైన సమస్య. వీటి భద్రతపై శాస్త్రీయ ఆధారాల సమాచారాన్ని ప్రజలకు అందించడం ప్రభుత్వ కర్తవ్యం. ప్రయోగశాలలు పరిశోధనా క్షేత్రాల్లో కనిపించిన అద్భుతమైన ఫలితాలు రైతు పొలాల్లోనూ రావాలంటే సరైన సాగు పద్ధతులు పాటించాలి. దీనిపై రైతులకు తగిన శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. నాణ్యమైన, ప్రమాణీకరించిన విత్తనాలను సరైన సమయంలో, సరసమైన ధరలకురైతులకు అందుబాటులో ఉంచడం మరో సవాలు. ఈ కొత్తసాంకేతిక పరిజ్ఞానం వంగడాలపై శాస్త్రీయ సమాచారాన్ని సులభమైన భాషలో రైతులకు,ప్రజా సంఘాలకు, వినియోగదారులకు చేరవేయడం ద్వారా అవగాహన పెంచాలి.రైతులకు ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటుచేసి, వారు స్వయంగా వీటి పనితీరును పరిశీలించే అవకాశం కల్పించాలి. సమర్థవంతమైన విత్తన ఉత్పత్తి పంపిణీ వ్యవస్థను నెలకొల్పాలి.ఈవంగడాలపై జరిగిన జరుగుతున్న భద్రతా పరీక్షల వివరాలను పారదర్శకంగా వెల్లడించాలి. అలాగే నియంత్రణ పరమైన అడ్డంకులను తగ్గించాలి. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయం భవిష్యత్తులో మరిన్ని పటిష్టమైన చర్యలు ఆశిద్దాం. ●

# భద్రతా మండలిలో పాక్‌కు చీవాట్లు

కనుమ ఎల్లారెడ్డి

పహెల్గాం దాడిలో పాక్‌కు చెందిన లష్కరే హస్తం ఉండటంతో, దాన్ని పక్కదారి పట్టించాలన్న పాక్ కుటిల శక్తులు పారలేదు. ఐక్యరాజ్య సమితిలోని భద్రతా మండలిలో పాక్, పహెల్గాం ఉగ్రదాడి భారత్ స్వయం కృతం అని చెప్పబోయి చతికిలపడింది. భద్రతామండలిలో పాక్ ప్రతినిధి అసిమ్ ఇఫ్తిఖర్ అహ్మద్‌కు తగిన గుణపాఠం భద్రతా మండలి చెప్పింది. పాక్‌కు ఏ ఒక్క దేశం మద్దతు పలుకలేదు. పాక్ మిత్ర దేశం అయిన చైనా కూడా పాక్‌కు మద్దతు చెప్పలేదు. పైగా భారత్ మాపై దాడిచేస్తే విశ్వంలో ఎవరూ మిగలరు అని పాక్ రక్షణ మంత్రి ఖవాజావ్యాఖ్యలు దుమారం లేపాయి. ఆది భారత్‌పై మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. భద్రతా మండలిలోని సభ్యులు పాక్‌ను ఉక్కిరి, బిక్కిరిచేసి మీవి తప్పులు పెట్టుకుని మళ్లీ భారత్‌పై చాడీలు చెబుతారా! అంటూ ఏకి పారేసింది. ఉగ్రదాడులు మీవి, లష్కరే మీభూభాగం లోనిది, అణు ఆయుధాలు, క్షిపణుల ప్రయోగం మీరు చేస్తున్నారు అని భద్రతా మండలి పాక్ పై నిప్పులు చెరిగింది. పర్యాటకుల మీద దాడి చేయడం హేయం. వాస్తవాలు కళ్ల ముందు కనిపిస్తూఉంటే భారత్ చూస్తూ ఊరుకోదు. మీ రెండుదేశాలు చర్చలద్వారా ఉద్రిక్తతలు తగ్గించుకోవాలి అని భద్రతా మండలి పాక్‌కు హితవు పలికింది. చైనా మద్దతు ఏలాగూ భారత్‌కు ఉండటంతో భారత ప్రధాని మోదీ భద్రతా మండలిలోని శాశ్వత సభ్య దేశాలైన అమెరికా, బ్రిటన్, రష్యా, ఫ్రాన్స్ దేశాలతో పాక్ వైఖరిని, ఉగ్రదాడిని వివరించారు. భద్రతా మండలిలో పాక్ ఏకాకి అయిపోయింది. ఇది భారత్ సాధించిన విజయం. అయినా పర్యాటకులను చంపటం భారత్‌ను ప్రతీకారం తీర్చుకోమంటూనే చెబుతోంది. ప్రతీకారంతో సహా పాక్ ఆర్థిక మూలాలపై దెబ్బకొట్టి, కోలుకోలేని స్థితికి తేవాలనే





యోచనలో భారత్ ఉంది. భారత్‌తో పోరాడితే మనకే నష్టం అని పాక్‌లోని ఓ మత గురువు చెప్పడం, అక్కడి మసీదులో ఉన్న వాళ్లు కూడా ఎవరూ పాక్‌కు అనుకూలంగా మాట్లాడ లేదు. తప్పు మాదే అనే మిషతో ఉన్నారు. పాక్ ప్రజలు కూడా పాక్‌నే తిట్టి పోస్తుఉంటే ప్రభుత్వం తలలు పట్టుకుంది. భారత్‌ను శరణు వేడటమే తరువాయి అప్పుడే భారత్ శాంతిస్తుంది. లేకపోతే పాక్ నామరూపాలు లేకుండా పోతుంది. యుద్ధానికి భారత్ చేస్తున్న అన్నీ ప్రయత్నాలను పాక్ నిశితంగా గమనిస్తోంది. కనుక ఉగ్రదాడికి మేము మీతో పయనిస్తామని, తప్పు అయిందని క్షమాపణ కోరితే భారత్ స్పందిస్తుంది. లేకపోతే పాక్ తీవ్ర పరిణామాలు చూడవలసి వస్తుంది. పాక్‌కు విశ్వంలో ఏ దేశం మద్దతు పలకదు. ఇప్పటికే పాక్ ఆర్మీ వాహనం పై ఉగ్రమూకలు దాడిచేసి ఏడుగురు సైనికులను పొట్టన బెట్టుకున్నారు. బలూచిస్థాన్ ఉగ్రవాదులు ఈ దాడిచేశారని పాక్ అనుమానం. ఇంకా నయం ఈ దాడి భారత్ చేసింది అని అనలేదు. ఉగ్రవాదాన్ని పెంచి, పోషించేది పాక్ ఏ అని ఈ సంఘటనతో రుజువైంది. భద్రతా మండలి అధ్యక్షుడుకూడా సెకెరిస్ కూడా పాక్‌ను తప్పు పట్టారు. ఇప్పుడు భారత్‌తో, పాక్ మిత్రత్వాన్ని కోరుకోవాలి. పాక్ సరిహద్దు, రాజస్థాన్‌లో భారత్ వాయు సేన భారీస్థాయిలో యుద్ధానికి సిద్ధమైంది. అక్కడ మాక్ డ్రిల్ నిర్వహణ ప్రారంభమైంది. అన్ని అస్త్రాలు సిద్ధం చేసుకుని పక్కా దాడి చేయాలని భారత్ సన్నద్ధమవుంది. పాక్ ఆత్మరక్షణలో పడింది. భారత్‌తో సామరస్యానికి ముస్లిం దేశాలను ఉపయోగిస్తోంది. ఆ దేశాలు కూడా పాక్ కుటిల పద్ధతులను ఎండ గట్టాయి. పహెల్గాం దాడిని అన్ని దేశాలు పాక్‌ను దోషిగా చూపిస్తున్న తరుణంలో పాక్‌కు ఒక్కటే దారి, భారత్‌తో చేయి కలిపి ఉగ్రదాడులకు క్షమాపణ చెప్పి, ఉగ్రవాదులను ఏరి వేస్తామని, భారత్‌కు అండగా ఉంటామని చెప్పడమే పాక్‌కు శ్రేయస్కరం. మరి పాక్ ఆ దిశలో అడుగులు వేస్తుందో లేదో, భారత్ అంగీకరిస్తుందో లేదో ప్రతీకార జ్వాలతో ఉంటుందో కాలమే సమాధానం చెప్పాలి. ●

# ప్రభుత్వ ఉద్యోగాలపైనే యువత చూపు

తరిగోపుల నారాయణస్వామి

ఈ రోజుల్లో మన సామాజిక జీవనంలో ఒక విచిత్రమైన విరుద్ధత కనిపిస్తోంది. సేవల విషయంలో ప్రజలు అధికంగా ప్రైవేటు రంగాన్ని ఆశ్రయిస్తున్నా, ఉద్యోగాల విషయంలో మాత్రం ప్రభుత్వరంగానికే మొగ్గు చూపుతున్నారు. ఈ భావన సామాజికంగా స్థిరపడిపోవడం ఒకవైపు ఆలోచనాత్మకమైనదిగా, మరోవైపు ప్రభుత్వ రంగంపై ప్రజల అపార నమ్మకానికి సంకేతంగా నిలుస్తోంది. ఉదాహరణకు విద్యారంగాన్ని తీసుకుంటే, చాలామంది తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ విద్యాసంస్థలను ఆశ్రయిస్తున్నారు. ఫీజు భారమున్నా, మెరుగైన భవిష్యత్తు కోసం వాటినే ఎంచుకుంటున్నారు. కానీ అదే తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా స్థిర ఉద్యోగం పొందాలని కోరికపడుతున్నారు. ఇది ప్రత్యక్షంగా చూస్తే, సేవల విషయంలో ప్రైవేట్, ఉద్యోగాల విషయంలో మాత్రం ప్రభుత్వరంగానికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం గమనించదగిన అంశం. వైద్యరంగంలోనూ ఇదే విరుద్ధత కనిపిస్తుంది. ప్రజలలో మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులవైపు మొగ్గు స్పష్టంగా కనిపిస్తుంది. కానీ ప్రభుత్వ వైద్యశాఖల్లో ఉద్యోగం పొందాలని యువత పోటీ పడుతుంది. విశేషంగా చూస్తే,సేవలకు ప్రైవేట్,ఉద్యోగ భద్రతకు మాత్రం ప్రభుత్వ రంగం – ఇదే ధోరణి. రవాణా వ్యవస్థలోనూ ప్రజల నిత్య జీవితంలో ప్రైవేట్ క్యాబ్‌లు, ఆటోలు, బస్సులపాత్ర పెరుగుతున్నా,ప్రభుత్వ రవాణాసంస్థల్లో ఉద్యోగం కోసమే పోటీ పరీక్షలు పెరుగుతున్నాయి. ఇది ప్రభుత్వ రంగంపై ఉన్న గౌరవానికి ప్రతిరూపం కావొచ్చు. కానీ అదే సమయంలో, ప్రభుత్వం అందించే రవాణా సేవలను ప్రజలు విస్మరిస్తుండటంలో సమకాలీన అభ్యాసాల స్పష్టత దాగివుంది.టెలికాం రంగంలో జియో,ఎయిర్‌టెల్ వంటి సంస్థల సేవలు వినియోగిస్తూ ఉండే యువత బిఎస్ఎన్ఎల్ వంటి ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలు రావాలని కలలు కంటున్నాడు. ఈ విధంగా, సమాజం సేవలకు, ఉపాధికి మధ్య స్పష్టమైన విభజనను చాటిచెప్పుతోంది. ఇంధన రంగంలోనూ ఈ విరుద్ధత కనిపిస్తుంది. గ్యాస్ పంపిణీ, డిజిటల్ సర్వీసులు వంటి అంశాల్లో ప్రైవేట్ సంస్థల ఆధిపత్యం పెరుగుతోంది. కానీ ఇండియన్ ఆయిల్,హెచ్‌పీసీఎల్ వంటి ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగం పొందాలని యువత ఆసక్తిని చూపుతోంది. ఇంటర్నెట్, టెక్నాలజీ రంగాల్లోనూ ప్రజలు గూగుల్, ఫేస్‌బుక్,యూట్యూబ్ వంటి ప్రైవేట్ సేవలపై పూర్తిగా ఆధారపడుతున్నారు. కానీ ప్రభుత్వ ఐటీశాఖలు,నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ వంటి సంస్థల్లో ఉద్యోగం కావాలని ప్రయత్నిస్తున్నారు.



అంటే సేవలు ప్రైవేటు రంగంలో, ఉద్యోగాల పట్ల మాత్రం ప్రభుత్వ రంగంపై ఆశ. గ్రామీణాభివృద్ధి రం గంలో, ప్రభుత్వ పథకాల అమలుకు అవసరమైన సిబ్బందినిప్రజలు ఆశిస్తున్నారు. అయితే గ్రామాల్లోనూ ప్రైవేట్ నాన్‌గవర్నమెంటల్ సంస్థల (విబివీ) సేవలు పెరుగుతున్నాయి. కానీ ఉద్యోగం మాత్రం గ్రామీణ అభివృద్ధి శాఖల్లోనే కావాలని యువత భావిస్తోంది. బహుళరంగాల్లో ఈ ధోరణి విస్తరించి ఉంది. అనేక మంది విద్యార్థులు, ప్రభుత్వ రంగాలపై నమ్మకంతో కోచింగ్ సెంటర్లలో పోటీ పరీక్షల కోసం ఖర్చులు వెచ్చిస్తున్నారు. అయితే జీవనశైలిలో మాత్రం ప్రైవేట్ సేవలపై ఆధారపడుతున్నారు. ఇది వ్యక్తిగత ఆశలతో సహా సామాజిక ఆర్థిక పరిణామాలనూ ప్రతిబింబిస్తుంది. ఇక్కడ ఒక ప్రశ్న తలెత్తుతుంది.సేవల విషయంలో ప్రభుత్వ రంగాన్ని నమ్మకుండా, ఉద్యోగం విషయంలో మాత్రం ప్రభుత్వ రంగానికే అధిక ప్రాధాన్యం ఇవ్వడం సమంజసమా? ఇది ప్రభుత్వ రంగంపై భద్రత, గౌరవం, స్థిరత అనే నమ్మకంతో కూడిన నిర్ణయం కావొచ్చు. కానీ అదే సమయంలో ప్రభుత్వ రంగసేవలపై ప్రగాఢ విశ్వాసం లేకపోవడం కూడా తెలుస్తోంది. ప్రజల ఈ తత్వం వల్ల ప్రభుత్వ రంగంపై ఉద్యోగాల ఒత్తిడి పెరిగిపోతోంది. ఉద్యోగాలు అధిక సంఖ్యలో ఇవ్వాల్సిన అవసరం ఏర్పడుతోంది. అయితే ఇది ఆర్థికపరంగా సాధ్యమైనది కాదు. ప్రభుత్వం అందించే ఉద్యోగాల పరిమితి ఉండటం వల్ల, నిరుద్యోగిత సమస్య తీవ్రంగా కనిపిస్తోంది. అయితే, ప్రైవేట్ రంగాన్ని పూర్తిగా విస్మరించకూడదు. ప్రస్తుతం ఎంతో మందియువత ప్రైవేట్ రంగాలలోనే తమ సామర్థ్యాన్ని చూపిస్తున్నారు. స్టార్టప్‌లు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, డిజిటల్ సేవలు వంటి విభాగాల్లో అనేక ఉద్యోగాలు నెలకొంటున్నాయి.ఈ అవకాశాలను గౌరవంగా స్వీకరించడం సమాజ అభివృద్ధికి అవసరం. మరోవైపు, ప్రభుత్వ రంగం తన సేవల నాణ్యతను మెరుగుపరచాల్సిన అవసరంఉంది. సేవలలో నాణ్యత పెరిగితే, ప్రజలు ఉద్యోగాలపరంగా మాత్రమే కాకుండా, సేవల పరంగానూ ప్రభుత్వరంగంపై మరింత నమ్మకంతో ముందుకు వస్తారు. ప్రజలలో ఉండే ఈ విరుద్ధ ధోరణిని గుర్తించి, సమగ్రంగా సమాజాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలంటే ప్రభుత్వరంగానికి మరింత సామర్థ్యాన్ని ఇచ్చేందుకు, ప్రజల నమ్మకాన్ని మరింత బలపరిచేందుకు అవసరమైన విధానాలపై దృష్టిపెట్టాలి. ఉద్యోగభద్రత, గౌరవం, వేతన సమతుల్యత వంటి అంశాల్లో ప్రభుత్వరంగం ఎలా నిలబడతుందో, అదే రీతిగా సేవల నాణ్యతలోనూ నిలవాల్సిన అవసరం ఉంది. అప్పుడే ఈ విరుద్ధ ధోరణితొలగి,సమతుల్య అభివృద్ధి సాధ్యమవుతుంది. సహజంగా ప్రతిఒక్కరూ ప్రభుత్వ రంగంలో సేవలు పొందాలనే లక్ష్యం తో ముందుకెళ్లాలి. ఉద్యోగం కోసం ప్రభుత్వ రంగాన్ని ఆశించడంలో తప్పేమీ లేదు. అయితే అదే సమానంగా, సేవల విషయంలోనూ ప్రభుత్వ రంగాన్ని అభివృద్ధి చేసి, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అవసరం. అప్పుడు మాత్రమే ప్రభుత్వ రంగం అంటే ఉద్యోగ భద్రత మాత్రమే కాదు – నాణ్యమైన సేవల మూలం కూడా అనే అవగాహన ఏర్పడుతుంది. ●

# సరిహద్దుల్లో ఆగని కాల్పులు



**శ్రీనగర్, మే 7:** భారత వైమానిక దాడుల తర్వాత నియంత్రణరేఖ, అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి పాకిస్థాన్ భారీగా కాల్పులు జరుపుతోంది. ముఖ్యంగా సరిహద్దు గ్రామాలు, ప్రజల ఇళ్లపై మోర్టార్లు, ఫిరంగులను ప్రయోగించింది. పాక్ కాల్పుల్లో సరిహద్దు గ్రామాలకు చెందిన 12 మంది ప్రాణాలు కోల్పోగా 42మంది గాయపడినట్లు పూంచ్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పర్వైజ్ అహ్మద్ వెల్లడించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు చెప్పారు. పాక్ కాల్పులను భారత సైన్యం సమర్థంగా తిప్పికొడుతోంది. భారత్ ఎదురుదాడిలో పాకిస్థాన్ సైనిక పోస్టులు ధ్వంసమైనట్లు తెలుస్తోంది. భారత మెరుపు దాడులకు ఏం చేయాలో పాలుపోని పాకిస్థాన్ జమ్ముకశ్మీర్‌లో పెద్ద ఎత్తున కాల్పులు జరుపుతోంది. మోర్టార్లు, ఫిరంగులతో సరిహద్దు గ్రామాలపై దాడులకు దిగింది. పాకిస్థాన్ రేంజర్లు రాత్రి నుంచి నిరంతరాయంగా జరుపుతున్న కాల్పులను భారత సైన్యం సమర్థంగా తిప్పికొడుతోంది. అయితే పాక్ రేంజర్లు పూంచ్ జిల్లాలో భారత సరిహద్దు గ్రామాలను, ప్రజల ఇళ్లను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరుపుతున్నారు.

## ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్థాన్‌కు వణుకు

ఫలితంగా అమాయకులైన పౌరులు ప్రాణాలు కోల్పోగా అనేక మంది గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

పూంచ్‌తోపాటు రాజౌరి, కుప్వారా జిల్లాలోని యురి, కర్నాహ్, తంగ్ధర్ సెక్టార్‌లలోనూ పాక్ భారీ ఎత్తున కాల్పులు జరు పుతోంది. భారత్ భీకరకంగా ఎదురుకాల్పులకు దిగడంతో పాక్‌వైపు ఆర్మీ పోస్టులు ధ్వంసమై నట్లు తెలుస్తోంది. పొరుగుదేశంలో భారీగానే నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. భారత్‌పాక్ మధ్య ఉద్రిక్తపరిస్థితుల నేపథ్యంలో జమ్మూ ప్రాంతంలోని ఐదు సరిహద్దు జిల్లాల్లోని అన్ని విద్యా సంస్థలనుమూసివేశారు. జమ్ము, సాంబ, కథువ, రాజౌరి, పూంచ్ జిల్లాల్లో విద్యాసంస్థలు బుధవారం మూసివేస్తున్నట్లు డివిజినల్ కమిషనర్ రమేష్ కుమార్ చెప్పారు. పాకిస్థాన్ కాల్పుల్లో సరిహద్దు గ్రామాల్లో ఇళ్లు, దుకాణాలు, అనేక వాహనాలు దెబ్బతిన్నాయి. పాక్ కాల్పుల నుంచి తప్పించుకునేందుకు సరిహద్దు గ్రామాల ప్రజలు భూగర్భ బంకర్లలో ఆశ్రయం పొందుతున్నారు. మరికొంత మంది సురక్షిత ప్రాంతాలకు వలసపోతున్నారు. పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకుంటున్న పంజాబ్‌లోనూ అప్రమత్తత ప్రకటించారు.

ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దు జిల్లాలైన ఫిరోజ్‌పూర్, పఠాన్ కోట్, ఫజిల్కా, అమృత్ సర్, గురుదాస్‌పూర్‌లో నేడు అన్ని విద్యాసంస్థలను మూసివేశారు. పఠాన్‌కోట్ జిల్లాలో 72 గంటలపాటు విద్యాసంస్థలను మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో శ్రీనగర్ సహా 18 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. శ్రీనగర్ విమానాశ్రయాన్ని భారత వాయుసేన ఆధీనంలోకి సుకుంది. లేహ్, జమ్ము, అమృత్‌సర్, పఠాన్‌కోట్, చండీగఢ్, జోధ్‌పూర్, జైసల్మేర్, షిమ్లా, ధర్మశాల జామ్‌నగర్ విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. భారత విమానయాన సంస్థలు దాదాపు 200కుపైగా విమానాలను రద్దు చేశాయి. ఒక్క ఇండిగోనే 165పైగా విమానాలను రద్దు చేసింది. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, స్పైస్‌జెట్, ఆకాశ ఎయిర్, కొన్ని విదేశీ విమానయాన సంస్థలు వేర్వేరు విమానాశ్రయాలకు తమ విమానాలను రద్దు చేశాయి.



# 'ఆపరేషన్ సింధూర్'

## ప్రధానిమోడీ పెట్టినపేరే!

**న్యూఢిల్లీ, మే 7:** పహల్గాం ఉగ్రదాడిపై ప్రతీకారంతో రగిలిపోయిన భారత్ తానేంటో చూపించింది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సింధూర్ పేరిట విరుచుకుపడింది. అయితే భారత్ మెరుపు దాడులకు ఆపరేషన్ సింధూర్ అనే పేరును ఎవరు పెట్టారని దానిపై దేశవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొన్న వేళ అధికారిక వర్గాలు స్పందించాయి. ఆపరేషన్ సింధూర్ పేరును సూచించింది ప్రధాని మోడీ అని అధికారిక వర్గాలు చెప్పాయి. అంతకుముందు కూడా మోడీనే స్వయంగా పెట్టినట్లు కథనాలు వెలువడ్డాయి. మన మహిళలు భర్తలను కోల్పోయారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని భారత్ ఎక్కడున్నా వదిలిపెట్టదు అనేలా మన ప్రతిస్పందన కచ్చితంగా కనిపించాలి అని మోడీ అధికారులకు స్పష్టంగా చెప్పినట్లు సమాచారం. ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలోని ప్రముఖ బైసరన్ లోయలో ఉన్న పర్యాటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. ముఖ్యంగా అక్కడ ఉన్న జంటల్లో పురుషులను వేరు చేశారు. ఆ తర్వాత వారిని మతం అడిగి మరీ కాల్చి చంపారు. అయితే ఉగ్రవాదులు చేసిన జంటల్లో అప్పటికి ఆరు రోజుల క్రితమే పెళ్లైన నవవధూవరులు వినయ్ నర్వాల్, హిమాన్షి కూడా ఉన్నారు. భారత నేవీ అధికారి అయిన వినయ్‌నర్వాల్‌ను ముష్కరులు కాల్చి చంపేశారు. తన కాళ్ల పారాణి ఆరకముందే హిమాన్షి జీవితంలో చీకటి అలుముకుంది. దీంతో వినయ్ మృతదేహం వద్ద కూర్చుని గుండెలవిసేలా ఆమె రోదించింది. అందుకు సంబంధించిన ఫొటో దేశాన్ని కుదిపేసింది. అయితే హిందూ మహిళలు తమ వివాహ స్థితిని సూచించడానికి నుదిటిన సింధూరం పెట్టుకుంటారు. పెళ్లి మండపంపై వరుడు, వధువుకు తొలిసారి సింధూరం పెడతాడు. కానీ హిమాన్షి అలా జరిగిన ఆరు రోజులకే భర్తను, తన ఐదో తనాన్ని కోల్పోయింది. అలా 26మంది మహిళల సిందూరాన్ని దూరం ఉగ్రవాదులపై ప్రతీకారం తీర్చుకునేందుకే భారత సైన్యం చేపట్టిన దాడికి ప్రధాని మోడీ ఆపరేషన్ సింధూర్ అని పెట్టినట్లు తెలుస్తోంది. అయితే మంగళవారం అర్ధరాత్రి 1:44 గంటలకు ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేపట్టింది. భారత ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా దాడిని నిర్వహించాయి. మిస్సైళ్లతో లక్ష్యాలపై విరుచుకుపడ్డాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌తోపాటు పాకిస్థాన్‌లోని ఉగ్ర మౌలిక సదుపాయాలను ధ్వంసంచేశాయి. భారత్‌పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్రపన్నినట్లు భావిస్తున్న తొమ్మిది స్థావరాలపై దాడులు చేపట్టాయి. పూర్తి కచ్చితత్వంతో దాడులు చేసినట్లు పేర్కొన్నాయి. ఉద్రిక్త పరిస్థితులకు తావులేకుండా పాక్ సైనికసదుపాయాలపై ఎక్కడాదాడులు చేపట్టలేదని వెల్లడించాయి.



## సిబిఐ డైరెక్టర్ పదవీకాలం పొడిగింపు

**న్యూఢిల్లీ, మే 7:** కేంద్ర ప్రభుత్వం సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పదవీకాలాన్ని పొడిగించింది. మరో ఏడాది పాటు ఆయన పదవిలో కొనసాగనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన సిబిఐ కొత్త డైరెక్టర్ నియామకం కోసం సమావేశం జరిగిన తర్వాతనే కేంద్రనిర్ణయం వెలువడింది. సీజేఐ జస్టిస్ సంజీవ్ కన్నా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హాజరయ్యారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం సిబిఐ డైరెక్టర్‌గా ప్రవీణ్ సూద్ పదవీకాలాన్ని పొడిగించగా.. ఈ మేరకు డీవోపీటీ ఆదేశాలు జారీ చేసింది. ప్రవీణ్ సూద్ 25 మే 2023న రెండేళ్ల పాటు సిబిఐ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఆయన ఈ పదవిలో మే 2026 వరకు కొనసాగుతారు. సోమవారం ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన ఎంపిక కమిటీ సమావేశంలో ఆయన పదవీకాలాన్ని పొడిగించాలని నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం పేర్కొంది. ప్రవీణ్ సూద్ 1986 బ్యాచ్‌కు చెందిన కర్నాటక కేడర్ ఐపీఎస్ అధికారి.

## 'తొమ్మిది ఉగ్ర స్థావరాలను ధ్వంసంచేసాం'

### విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్

**న్యూఢిల్లీ, మే 7:** విదేశాంగశాఖ, రక్షణశాఖ సంయుక్త మీడియా సమావేశం నిర్వహించింది. ఉగ్ర ఘటనలపై మీడియా సమావేశంలో వీడియో ప్రదర్శించింది. ఈ మీడియా సమావేశంలో విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మీడియాతో మాట్లాడారు. పక్కా ప్లానింగ్‌తో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టాం అని వెల్లడించారు. సీమాంతర ఉగ్రవాదంపై పోరాటం భారత్ హక్కుగా పేర్కొన్నారు. కరుడుగట్టిన ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీకి ట్రైనింగ్ ఇచ్చిన శిబిరాలను ధ్వంసం చేశామన్నారు. పహల్గాం ఘటనలో 26 మందిని పొట్టన పెట్టుకున్నారు. ఉగ్ర మూకలకు పాకిస్థాన్ అండగా నిలుస్తోంది. పహల్గాం ఉగ్రదాడి వెనక టిఆర్‌ఎఫ్ ఉంది. టిఆర్‌ఎఫ్‌కు పాకిస్థాన్ అండదండలున్నాయి. లష్కరే తొయిబా, జైషే మహ్మద్‌పై ఇప్పటికే నిషేధం ఉంది. ఉగ్ర సంస్థలపై నిషేధం దృష్ట్యా టీఆర్‌ఎఫ్ పేరుతో కార్యకలాపాలు. టీఆర్‌ఎఫ్ వెనక ఉన్నది లష్కరే తొయిబా, జైషే మహ్మద్ ఉగ్ర సంస్థలే. జమ్ముకశ్మీర్‌ను అతలాకుతలం చేయడమే లక్ష్యంగా పహల్గాం దాడి. కొంతకాలంగా కశ్మీర్‌లో పర్యాటకం వృద్ధి చెందుతోంది. జమ్ముకశ్మీర్ అభివృద్ధిని అడ్డుకునేందుకే పహల్గాం దాడి. పహల్గాంలో అతి క్రూరంగా ఉగ్రదాడి జరిగింది. కుటుంబసభ్యుల కళ్ల ముందే కిరాతకంగా చంపారు. టిఆర్‌ఎఫ్ గురించి ఇప్పటికే ఐరాసకు ఫిర్యాదు చేశాం. ప్రత్యక్ష సాక్షుల వివరాల ఆధారంగా నిందితులను గుర్తించాం. ఉగ్రవాదాన్ని పెంచి పోషించే పాక్ చరిత్ర ప్రపంచానికి తెలిసిందే. ఉగ్రవాదంపై పోరులో భాగంగా ఇప్పటికే అనేక చర్యలు చేపట్టాం. అని విక్రమ్ మిస్రీ వెల్లడించారు. 21 స్థావరాలను గుర్తించాం. 9 కేంద్రాలను టార్గెట్ చేశాం. అనంతరం, ఆపరేషన్ సింధూర్ జరిపిన తీరును కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ వివరించారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి మృతులకు న్యాయం



విక్రమ్ మిస్రీ



సోఫియా ఖురేషి



వ్యోమికా సింగ్

చేసేందుకే ఆపరేషన్ సిందూర్ చేపట్టాం. గత 30ఏళ్లుగా పాకిస్థాన్ టెర్రరిస్టులను సౌకర్యాలు కల్పిస్తోంది. ఆ దేశంతో పాటు పీఓకేలోనూ టెర్రరిస్ట్ క్యాంప్‌లు ఉన్నాయి. ఇంటెలిజెన్స్ సమాచారం సాయంతో మొత్తం 21 స్థావరాలనుగుర్తించాం. అందులో 9 ఉగ్రశిబిరాలను లక్ష్యంగా చేసుకున్నాం.

మేము కేవలం ఉగ్ర శిబిరాలపైనే దాడులు చేశాం. పాకిస్థాన్ పౌరులకు హాని చేయకుండా రీతిలో వీటిని నిర్వహించాం. ఆర్మీ శిబిరాలను లక్ష్యంగా చేసుకోలేదు. మే6, 7 అర్ధరాత్రి 1.05-1.30 గంటల మధ్య ఆపరేషన్ సింధూర్ జరిగింది. భారత్ టార్గెట్ చేసిన వాటిల్లో లాహోర్‌కు 40కిలో మీటర్ల దూరంలోని మురిద్కేలో లష్కరే తోయిబా కూడా ఉంది. ఇక్కడ 26/11 ముంబయి దాడులకు పాల్పలడిన ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీ ట్రైనింగ్ తీసుకున్నారని కర్నల్ సోఫియా ఖురేషి తెలిపారు. అధికారులు ఈ ఆపరేషన్ సింధూర్ దాడుల తీరును వివరిస్తుండగా, దాడులు వీడియో ప్రజెంటేషన్‌ను మీడియాకు ప్రదర్శించారు. సమావేశానికి ముందు గతంలో భారత్ జరిపిన దాడుల వీడియోలను ప్రదర్శించారు. ఇంకా ప్రత్యేకంగా చరిత్రలో తొలిసారి మహిళా మిలిటరీ అధికారులతో ఆపరేషన్ వివరాలని వెల్లడించడం విశేషం.

## త్రివిధ దళాలకు కేబినెట్ ప్రశంసలు

**న్యూఢిల్లీ, మే 7:** భారత త్రివిధ దళాలకు ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం అభినందనలు తెలిపింది. పాకిస్థాన్ పీవోకేలోని ఉగ్రవాద స్థావరాలపై సాయుధ దళాలు నిర్వహించిన దాడి గురించి వివరించడానికి కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఆ సమావేశం గురించి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బుధవారం ఉదయం 11 గంటలకు ఢిల్లీలోని పార్లమెంట్ లైబ్రరీ భవనంలోని కమిటీ రూమ్‌లో ప్రభుత్వం అఖిల పక్ష నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన కొన్ని గంటల తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ భేటీ అయ్యింది. సైన్యం నిర్వహించిన ఆపరేషన్‌ను కేబినెట్ ప్రశంసించింది. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. భద్రతాబలగాలు చేసిన కచ్చితమైన దాడిగా ఆపరేషన్ సిందూర్‌ను అభివర్ణించారని సమాచారం. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారట. ఈ సమావేశంలో కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఐటీఐ అప్‌గ్రేడేషన్ కోసం 60వేల కోట్ల రూపాయల జాతీయ పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ భేటీకి ముందు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ సరిహద్దుల్లో పరిస్థితి గురించి ప్రధానికి వివరించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై సైన్యం మెరుపుదాడులునిర్వహించింది. అత్యంత కచ్చితత్వంతో పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీం 'లోని 9 ఉగ్ర శిబిరాలపై దాడులు జరిపింది. మరోవైపు, కేబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును ప్రధాని మోడీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారివీరు సమావేశం అయ్యారు. దీంతో ఈభేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. రాష్ట్రపతితో మోడీ సమావే టశమైన విషయాన్ని రాష్ట్రపతి కార్యాలయం సోషల్ మీడియాలో వెల్లడించింది. అందుకు సంబంధించిన చిత్రాలను కూడా షేర్ చేసింది.

## పహల్గాం అమరులకు ఆత్మశాంతి

### ఘటనలో కుటుంబసభ్యులను కోల్పోయిన బాధితులు



**న్యూఢిల్లీ, మే 7:** పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడికి దిగిన భారత ప్రభుత్వం, ఆర్మీపై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది. అదే సమయంలో ప్రధాని మోడీ సరైన నిర్ణయం తీసుకున్నారంటూ పహల్గాం దాడి బాధిత కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తంచేశారు. ఉగ్రవాది దాడిలో మరణించిన శుభం ద్వివేది, సంతోష్ జగ్‌దలే కుటుంబసభ్యులు మోడీకి ధన్యవాదాలు తెలిపారు. తమకున్యాయం జరిగిందని చెప్పారు. నా భర్త మరణానికి ప్రతీకారం తీర్చుకున్నందుకు ప్రధాని మోడీకి కృతజ్ఞతలు. నా కుటుంబం మొత్తం ఆయనపై నమ్మకం పెట్టుకున్నాం. ఆయన పాక్‌కు సమాధానం ఇచ్చిన విధానం మా నమ్మకాన్ని సజీవంగా ఉంచింది. ఇదే నా భర్తకు నిజమైన నివాళి. నా భర్త ఈరోజు ఎక్కడ ఉన్నా, ప్రశాంతంగా ఉంటారు అని శుభం ద్వివేది సతీమణి తెలిపారు. కుటుంబం మొత్తం ఎంతో సంతోషంగా ఉందని శుభంద్వివేది తండ్రి సంజయ్ ద్వివేది అన్నారు. భారత సైన్యం తీసుకున్న చర్య దేశ ప్రభుత్వంపై విశ్వాసాన్ని కలిగించిందనిఅన్నారు. నేను నిరంతరం వార్తలు చూస్తూనే ఉన్నా. ఈ సందర్భంగా భారత ఆర్మీకి సెల్యూట్ చేస్తున్నా. ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు. దేశ ప్రజల బాధను విని పాక్ ఉగ్ర స్థావరాలపై ఎటాక్ చేసినందుకు కృతజ్ఞతలు. ఉగ్రవాదులపై దాడి చేస్తున్నట్లు వార్తలను విన్నప్పటినుంచి మా కుటుంబం మొత్తం ఎంతో సంతోషంగా ఉంది అని చెప్పారు. బాధితులకు న్యాయం జరిగిందని శుభమ్ ద్వివేది బంధువు మనోజ్ ద్వివేది అన్నారు. ఏప్రిల్ 22న మా శుభమ్‌ప్రాణాలు కోల్పోయినప్పుడు దేశంలో ఒక విప్లవం రాబోతోందని చెప్పాం. ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి ప్రధాని మోడీ కఠినమైన చర్యలు తీసుకుంటారని మాకు కచ్చితంగా తెలుసు. సైన్యం ఈరోజు ఇచ్చిన నిజమైన నివాళికి నేను ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మనోజ్ చెప్పారు. తండ్రి చనిపోయిన బాధలో కూడా ఇప్పుడు ఆనందపడుతున్నాం. ప్రధాని మోడీ తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటారని మాకు తెలుసు. ఈ ఆపరేషన్‌కు పెట్టిన పేరే అందుకు నిదర్శనం. ఉగ్రవాదుల వల్ల సోదరీమణులు తమ సింధూరం కోల్పోయినందున వారికి గుర్తుగా ఈ దాడులకు నామకరణం చేశారు. ఆనందంతో కూడిన కన్నీళ్లు ఆగవు" అని సంతోష్ జగ్‌దలే కుమార్తె అశ్విరి తెలిపారు.

ఆపరేషన్ సింధూర్ పేరు వినగానే నా కళ్లలో నీళ్లు తిరిగాయి. భారతీయ కుమార్తెల సింధూరం తుడిచిపెట్టిన ఉగ్రవాదులకు ఇదే సరైన సమాధానం. అందుకు ప్రభుత్వానికి, మోడీకి నా హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ మీడియాతో మాట్లాడారు సంతోష్ జగ్‌దలే సతీమణి. మరోవైపు పహల్గాం దాడిలో మరణించిన వారి కుటుంబసభ్యులకు ఉపశమనం కలిగిందని కేరళకు చెందిన ఎన్ రామచంద్రన్ కుమార్తె ఆరాథి తెలిపారు. ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వంతోపాటు భారత సైన్యానికి బిగ్ సెల్యూట్ చేశారు.

## ఆపరేషన్ సింధూర్‌పై భారత్‌కు ప్రపంచ దేశాల మద్దతు

**న్యూఢిల్లీ, మే 7:** పాకిస్థాన్ భూభాగంలోని ఉగ్రస్థావ రాలపై జరిగిన మెరుపుదాడులపై ప్రపంచ దేశాలు స్పందించాయి. భారత్‌పాక్‌ల ఘర్షణ త్వరగా ముగుస్తుందని అమెరికా ఆకాంక్షించింది. భారత్ దాడి చేయడం విచారకరమంటూ చైనా వ్యాఖ్యానించింది. భారత్, పాకిస్థాన్ రెండూ తమ పొరుగుదేశాలని తెలిపింది. రెండు దేశాల మధ్య ఘర్షణను ప్రపంచం భరించలేదని ఐక్యరాజ్య సమితి ఆందోళన వ్యక్తం చేసింది. భారత వైమానిక దాడులకు సంబంధించిన నివేదికల గురించి తమకు తెలిసిందని అమెరికా ప్రకటించింది. భారత్‌పాకిస్థాన్ మధ్య నెలకొన్న పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. దాడులు జరిగిన వెంటనే జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియోకు ఫోన్ చేశారు. అత్యంత కచ్చితత్వంతో దాడులు జరిపామని, పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాల జోలికి వెళ్లలేదని దోవల్ పేర్కొన్నట్లు వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయం తెలిపింది. భారత్‌పాక్ మధ్య ఘర్షణలు అతిత్వరగా ముగిసిపోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆకాంక్షించారు.

అటు భారత్, పాకిస్థాన్ జాతీయ భద్రతా సలహాదారులతో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో మాట్లాడారు. ఇరు దేశాలు కమ్యూనికేషన్ మార్గాలను తెరిచి ఉంచాలని, ఉద్రిక్తతలను నివారించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితులపై ఆందోళన చెందుతున్నామని చైనా తెలిపింది. భారత్, పాకిస్థాన్ రెండూ తమ పొరుగుదేశాలని, అన్ని రకాలుగా ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొంది. భారత్ చేసిన దాడులు విచారకరమని తెలిపింది. శాంతి, స్థిరత్వం కోసం భారత్‌పాక్ చొరవ చూపాలని, పరిస్థితిని సంక్లిష్టం చేయకుండా సంయమనం పాటించాలని కోరింది.

మరోవైపు, భారత మెరుపుదాడులతో పెరిగిన ఘర్షణలపై ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది. భారత్, పాకిస్థాన్‌లు సైనిక సంయమనం పాటిం చాలని ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్ కోరారు. రెండు అణ్వస్త్ర దేశాల మధ్య సైనిక ఘర్షణను ప్రపంచం భరించలేదన్నారు. ఆత్మరక్షణ నిమిత్తం దాడి చేసే హక్కు భారత్‌కు ఉందని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ ఎక్స్‌లో పోస్టు చేశారు.

అమాయకులపై దాడి చేసి దాక్కోవడం కుదరదనే విషయాన్ని ఉగ్రవాదులు తెలుసుకో వాలని హెచ్చరించారు. ఆత్మరక్షణ కోసం భారత్ చ తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. భారత్‌పాక్ మధ్యఘర్షణలను ప్రపంచం భరించలేదని యూఎఇ ఉప ప్రధానమంత్రి షేక్ అబ్దుల్లా బిన్ జాయెద్ అన్నారు. ఇరు దేశాలు సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని సూచించారు. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు.

# గతంలో సైనిక ఆపరేషన్లు ఎలా జరిగాయంటే?

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** పహల్గాం ఉగ్రదాడి తరువాత పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై సైన్యం మంగళవారం అర్థరాత్రి దాటిన తరువాత ఆపరేషన్ సింధూర్ పేరిట మెరుపు దాడులుచేసి నేలమట్టం చేయడం ప్రపంచ వ్యాప్తంగా సంచలనం రేపింది. కేవలం 25 నిమిషాల వ్యవధిలో పలు ఉగ్రవాద స్థావరాలను సైన్యం ధ్వంసంచేసింది.కాగా భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ తరహాలో గతంలోనూ అనేక ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించడం గమనార్హం.

ఇందులో ముఖ్య మైనది 2019లో జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వా మాలో సిఆర్‌పిఎఫ్ బలగాలు ప్రయాణిస్తున్న బస్సుపై జరిగిన ఆత్మాహుతి దాడి తరువాత చేబట్టిన ఆపరేషన్ బులందర్ ఎంతో కీలకమై నది. 2019 ఫిబ్రవరిలో ఆపరేషన్ బులందర్ పేరిట సైన్యం పాకిస్తాన్‌లోని బాలకోట్‌లో గల జైష్ ఏ మహమ్మద్ ఉగ్రవాద శిబిరాలపై వైమా నిక దాడులు నిర్వహించింది.

1971 తరువాత పాక్‌లో భారత్ వైమానిక దాడులు చేయడం ఇదే మొదటిసారి. ఈ దాడుల్లో భారీగా ఉగ్రవాదులు మరణించగా ఈ సమయంలోనే వైమానిక దళ పైలట్ అభినందన్ వర్ధమాన్ పాక్ సైనికులకు పట్టు బడ్డాడు. అయితే అమెరికాజోక్యంతో వారం రోజుల తరువాత ఆయనను పాక్ భారత్‌కు అప్పగించింది.

దీనికి ముందు 2016లో జమ్మూ కాశ్మీర్‌లోని బారాముల్లా జిల్లా యూరీలో గల మిలటరీ బేస్‌పై ఉగ్రవాదులు దాడియేసి 19 మంది సైనికులను చంపారు. దీనికి ప్రతిగా వారంరోజుల వ్యవధిలోనే భారత సైన్యం నియంత్రణ రేఖను దాటి పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో గల ఉగ్రవాద శిబిరాలను యూరి సర్జికల్ స్ట్రైక్స్ పేరిట ధ్వంసం చేసింది.

ఈ దాడుల్లో భారత సైన్యానికి ఎలాంటి నష్టం వాటిల్లలేదు. అంతకు ముందు 1999లో జరిగిన కార్గిల్ యుద్ధం సమయంలో చేబట్టిన ఆపరేషన్ విజయ్, సఫేద్ సాగర్‌లు అప్పట్లో ప్రపంచ దేశాలను ఆకర్షిం చాయి.ఆ సమయంలోనే పాక్ అధ్యక్షుడుగా వున్న సైన్యాధ్యక్షుడు ముషరఫ్ ఈ ఘటన తరువాత పదవీచ్యుతడయ్యాడు.

**కార్గిల్ కొండలను పాక్ ఆక్రమించగా ఆపరేషన్ మేఘ్‌దూత్‌తో తిప్పికొట్టిన ఇందిరా గాంధీ**

ఇందిరాగాంధీ హయాంలో చేబట్టిన ఆపరేషన్ మేఘ్‌దూత్ పాక్‌లో వణుకుపుట్టించింది. అప్పట్లో కార్గిల్ కొండలు నిరాయుధీకరణ ఒప్పందంలో భాగంగా పాక్, భారత సైనికులు ఎవరు వెళ్లేందుకు వీల్లేకుండా వుంది. అయితే పాక్ సైనికులు పర్యాటకుల ముసుగులో ఈ కొండలను ఆపరేషన్ అబాబీల్‌లో భాగంగా ఆక్రమించగా దీనికి ప్రతిగా నాటి ప్రధాని ఇందిరా గాంధీ ఆపరేషన్ మేఘ్‌దూత్ పేరిట భారీ సైనిక ఆపరేషన్ చేబట్టారు. భారత సైన్యం ధాటికి



పాక్ సైన్యంలో చాలా మంది చనిపోగా అప్పటి నుంచి కార్గిల్ కొండలు భారత సైన్యం ఆధీనంలోనే వున్నాయి. ఆపరేషన్ మేఘ్‌దూత్ చేబట్టిన కొన్నినెలలకే ఇందిరాగాంధీ ఉగ్రవాదుల కాల్పుల్లో చనిపోయారు. అంతకు ముందు 1971 యుద్ధంలో ఆపరేషన్ కాక్టస్ లిల్లీ ద్వారా భారత సైన్యం మేఘనా నదిని దాటి ప్రస్తుత బంగ్లాదేశ్ రాజధాని ఢాకాను చుట్టుముట్టి పాక్ సైన్యం లక్ష మందిని బంధించింది.

ఇదే సమయంలో ఆపరేషన్ ట్రెడెంట్, ఆపరేషన్ పైథాన్ పేరిట నౌకాదళ ఆపరేషన్లు తొ లిసారిగా యాంటి షిప్ మిసైళ్లను వాడి కరాచిలోని పాక్ నౌకలను, ఇంధన నిల్వలను ధ్వంసం చేసింది.

అంతకు ముందు 1965 యుద్ధం సమయంలో పాక్ ని యంత్రణ రేఖను దాటినపుడు భారత సైన్యం ఆపరేషన్ రిడిల్ ద్వారా లాహోర్, కసూర్ లక్ష్యంగా దాడులు చేసింది.

**కాశ్మీర్ కోసం భారత్..పాక్ తొలియుద్ధం**

ఇదిలావుండగా భారత్, పాక్ స్వాతంత్రం పొందిన కొన్ని నెలలకే ఇరు దేశాల మధ్య ఘర్షణ ఏర్పడింది. కాశ్మీర్‌ను ఆక్రమించేందుకు పాక్ మద్దతు వున్న ట్రైబల్ మిలీషియా దళాలు రాగా ఆ సమయంలో కాశ్మీర్ మహారాజు భారత్‌లో చేరడానికి సంసిద్ధత వ్యక్తం చేశాడు. దీంతో కాశ్మీర్‌ను రక్షించేందుకు భారత సైన్యం పాక్ సైన్యంపై దాడికి దిగింది, ఈ యుద్ధం దాదాపు ఏడాది పాటు సాగింది. చివరకు ఐరాస జోక్యంతో ఇరుదేశాలు కాల్పుల విరమణ పాటించాయి.

ఈసమయంలోనే కాశ్మీర్ మూడింట రెండు వంతుల భాగం భారత్ పరంగా ఒక భాగం పాక్ ఆక్రమణలో వుండిపోయింది. ఈ ప్రాంతానే పాక్ ఆక్రమిత కాశ్మీర్‌గా వుండి పోయింది. దీనినే పాక్‌లో ఆజాద్ కాశ్మీర్‌గా పిలుస్తారు. కాగా ఇందులో నుంచి కొంత భాగాన్ని పాక్ చైనా పరంచేసింది. ఇలా భారత సైన్యం దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు, ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు ఎప్పటి కప్పుడు తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తూనే వుంది. ఆపరేషన్ సింధూర్ ఈ కోవలోనిదే.

## పివోకేలో హతులైన ఉగ్రవాదులకు పాక్ ఆర్మీ అంత్యక్రియలు

**న్యూఢిల్లీ:** పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలు, శిక్షణ కేంద్రాలను భారత్ ధ్వంసం చేసింది. 'ఆపరేషన్ సిందూర్'తో చేపట్టిన ఈ సైనిక చర్యలో సుమారు వంద మంది ఉగ్రవాదులు మరణించినట్లు సమాచారం. భారత్ దాడి తర్వాత పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో హతమైన పలువురు ఉగ్రవాదులకు అంత్యక్రియలు నిర్వహించారు. లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ) కమాండర్ హాఫీజ్ అబ్దుల్ రవూఫ్ ఈ ప్రార్థనలకు నేతృత్వం వహించాడు. నిషేధిత జమాత్ ఉద్‌దవా (జేయూడీ) సభ్యులతోపాటు పాకిస్థాన్ ఆర్మీ, పోలీస్, పౌర అధికారులు ఈ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మురిద్కేలో పాకిస్థాన్ జెండాలు కప్పిన శవపేటికలను పాక్ ఆర్మీ సిబ్బంది మోశారు. ఈ వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కాగా, జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించిన ఘటనపై భారత్ ప్రతీకారం తీర్చుకున్నది. బుధవారం తెల్లవారుజామున 1 గంట నుంచి సుమారు అరగంట పాటు పాకిస్థాన్, పీవోకేలోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు చేసింది.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## ఆపరేషన్ సిందూర్ భారత ఉగ్రవాద అణచివేత లో చారిత్రక మైలురాయి
## కేంద్ర ఉక్కు మంత్రి శ్రీనివాస వర్మ

**భీమవరం మే 7 ప్రభాతవార్త :** పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రవాద శిబిరాలపై భారత త్రివిధ దళాలు నిర్వహించిన "ఆపరేషన్ సిందూర్" సాహసోపేత చర్యగా నిలిచిందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. బుధవారం సాయంత్రం నరసాపురం పార్లమెంట్ బీజేపీ కార్యాలయంలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ పహల్గామ్ లో పర్యాటకుల మీద దాడి చేసి 26 మంది మరణానికి కారణమైన ఉగ్రవాదులకు సంబంధించి పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోనీ శిబిరాల పైన ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, నావికాదళం, వైమానిక దళం సమన్వయంతో ఖచ్చితమైన దాడులు చేసి, ఉగ్రవాద సంస్థ జైష్ ఏ మొహమ్మద్ (జె ఎం) ప్రధాన కార్యాలయాన్ని , వారి శిబిరాలను ధ్వంసం చేశాయన్నారు. ఈ దాడులు భారతదేశం ఉగ్రవాదంపై ఎంత కఠినంగా వ్యవహరిస్తుందో మరోసారి స్పష్టం చేశాయి. ఈ దాడి ఆక్రమిత కాశ్మీర్ లోనీ ఉగ్రవాద శిబిరాలపై దాడి గానే చూడాలి గాని పాకిస్థాన్ పై దాడిగా చూడటం తగదని వర్మ తెలిపారు. భారత ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత దేశ రక్షణకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ ఆర్టికల్ 370, 35ఎ రద్దు , జమ్ము కాశ్మీర్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహణ వంటి ఎన్నో నిర్ణయాలు తీసుకోవడం జరిగింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం చర్యల వల్ల కాశ్మీర్ కు పర్యాటకుల తాకిడి బాగా పెరిగి స్థానికులకు పర్యాటక రంగంపై ఆదాయం వస్తున్న తరుణంలో ఉద్దేశపూర్వకంగానే ఉగ్రవాదులు కాశ్మీర్ లో పర్యాటకులపై దాడికి పాల్పడ్డారు అన్నారు. పర్యాటకులలో అభద్రతాభావం కల్పించాలనే కారణంగానే దాడి చేసి దారుణానికి పాల్పడ్డారు అని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత ప్రభుత్వం పోరాటం చేస్తూ ఉగ్రవాదాన్ని ఎదుర్కోవటంలో ముందు ఉందన్నారు. భారతదేశంపై దాడి చేస్తామని, పాకిస్తాన్ పాలకులు చేస్తున్న ప్రగల్భాలు, ప్రేలాపనలకు లొంగిపోయే ప్రభుత్వం కేంద్రంలో కాదు అని దేశ రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకునే చర్యలకు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వవలసిన అవసరం ఉంది అన్నారు. పాకిస్తాన్ ప్రభుత్వం వక్రబుద్ధి కొనసాగితే ఏ సమయంలోనైనా బుద్ధి చెప్పే అవకాశం ఉందని,



ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత ప్రభుత్వం తీసుకుంటున్నటువంటి చర్యలు ప్రపంచ దేశాలు మద్దతు తెలుపుతున్నాయి అని ఏ సమస్య అయినా సామరస్యంగా సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, అయితే ఏ చర్య తీసుకున్న ప్రజల మద్దతు ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. ప్రధాని మోడీ తీసుకుంటున్న చర్యల వల్ల అభివృద్ధి చెందిన దేశాల కంటే మన ఆర్థిక వ్యవస్థ ఎంతో మెరుగ్గా ఉందని, కేంద్ర ప్రభుత్వం త్రివిధ దళ అధిపతిలతో కలసి ఎటువంటి నిర్ణయం తీసుకున్న అందరూ మద్దతు ఇవ్వవలసిన అవసరం ఉందని శ్రీనివాస వర్మ తెలిపారు

## అల్లూరి సీతారామరాజు కి ఘన నివాళులు..



**ఏలూరు, మే, 7 ప్రభాతవార్త :** దేశంకోసం తన జీవితాన్ని త్యాగం చేసిన అల్లూరి సీతారామరాజును నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా స్థానిక కలెక్టరేట్ లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అల్లూరి చేసిన స్వాతంత్ర్య పోరాటం ఎందరో వీరులకు స్ఫూర్తినిచ్చిందన్నారు. జాతికి అల్లూరి చేసిన సేవలను ఆమె కొనియాడారు. దేశంకోసం, ప్రజల కోసం ప్రతిఒక్కరూ పనిచేయాలని సూచించారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉద్యోగులు ప్రజలకు సేవలను అందించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, సెట్ వెల్ సిఇఓ కె.ఎస్. ప్రభాకరరావు, కలెక్టరేట్ ఏఓ నాంచారయ్య, సహాయ పర్యాటక శాఖ అధికారి పట్టాభి, కలెక్టరేట్ ఆవరణలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, కలెక్టరేట్ లోని పలు విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్ధికి అన్నివిధాల చర్యలు

## జిల్లా ఇంచార్జ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కేంద్ర మంత్రి శ్రీవాసవర్మ, ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు.

**భీమవరం మే 7 ప్రభాతవార్త :** జిల్లా అభివృద్ధికి అన్ని విధాలుగా మేలైన చర్యలను చేపట్టినట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. బుధవారం భీమవరం కలెక్టరేట్ విశిష్ట సమావేశ మందిరం నందు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధ్యక్షతన జిల్లా సమీక్ష మండలి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. తొలుత సమీక్ష ప్రారంభానికి ముందు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, జిల్లా కలెక్టర్ అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గత ఆరు నెలలుగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు, నూతనంగా చేపట్టిన ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో వివరించారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ తొలుత వ్యవసాయ శాఖ పై సమీక్షిస్తూ రబీ సీజన్ లో దిగుబడి ఎంత వచ్చింది, ఎంత కొనుగోలు చేశారు, ఇంకా ఎంత రావచ్చు అనే విషయాలను ప్రస్తావించారు. జిల్లాలో ఏఏ వెరైటీలను సాగు చేస్తున్నారు, వాటికి బహిరంగ మార్కెట్ ఉన్నదా అని అడిగి తెలుసుకున్నారు. రేషన్ పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం, వసతి గృహాలు, ప్రజలు అందరూ వినియోగించే రైతులకు లాభ సాటి అయిన వరి వంగడాలను సాగుకు సూచించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతులను కూడా ఆరా తీసి మంచి వెరైటీని సూచించాలన్నారు. ఈ సందర్భంలో రాష్ట్ర మంత్రి నిమ్మల




రామానాయుడు మాట్లాడుతూ వ్యవసాయ సాగులో డ్రోన్ టెక్నాలజీని బాగా ప్రోత్సహించాలని సూచించారు. రైతులకు 50 శాతం సబ్సిడీపై తార్పాలిన్లను అందించేందుకు ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ఉద్యానవన పంటల సాగుకు ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీపై ప్రజల్లో హార్టికల్చర్ అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. జల వనరుల శాఖపై మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్షిస్తూ నియోజకవర్గాలలో క్షేత్రస్థాయిలో అవసరమైన పనులను గుర్తించి చేపట్టేందుకు స్థానిక శాసనసభ్యులతో మాట్లాడి పనులను చేపట్టాలని ఆదేశించారు. అత్యవసర పనులను ఓ అండ్ ఎం కింద చేపట్టడానికి ప్రతిపాదనలను రూపొందించామని, క్యాబినెట్లో ఆమోదించిన వెంటనే పనులను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలువలు, డ్రైన్లు పూడిక పనులు చేపట్టవలసిన అవసరం ఉందని సభలో వివరించారు. అలాగే ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ కాలువలు, డ్రెయిన్లు పూడుకుపోవడం వలన నరసాపురం ప్రాంతంలో సాగు విస్తీర్ణం తగ్గిపోతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని చర్యలు చేపట్టాలన్నారు. సముద్రపు నీరు ఎగదన్నుతుందని, ఈస్ట్ పొక్కులేరు, వెస్ట్ పొక్కులేర్ షట్టరల గురించి ప్రస్తావించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆక్వా కల్చర్ గురించి సమీక్షిస్తూ ఆక్వా రైతులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ సబ్సిడీపై త్వరలోనే ఒక నిర్ణయాన్ని ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంలో ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ ఉండిలో నిర్మించిన ఫిషరీస్ రీసెర్చ్ స్టేషన్ వినియోగంలోనికి రాలేదని, విలువైన యంత్ర సామాగ్రి నిరుపయోగంగా ఉందని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ వివరణ ఇస్తూ దీనిని వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని వివరించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి విద్యాశాఖ గురించి సమీక్షిస్తున్న సమయంలో మనబడి- మన భవిష్యత్తు పనులు ఏ విధంగా సాగుతున్నాయని ఆరా తీశారు. పాఠశాలల విలీనం కారణంగా స్కూల్స్ మూసివేయడం లక్ష్యం కాదని, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించే లక్ష్యంతో ప్రత్యేక చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంలో రాష్ట్ర ఎస్.సి.పి.సి చైర్ పర్సన్ పీతల సుజాత స్కూల్స్ విలీనం కారణంగా సమస్యను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఏదైనా సమస్య ఉంటే పరిశీలించాలని డీఈఓ ను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ను సమీక్షిస్తున్న సందర్భంలో తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ దివ్యాంగుల సర్టిఫికెట్లు వెరిఫికేషన్ తో దివ్యాంగుల ఇబ్బంది పడుతున్నారని, వైజాగ్, రాజమండ్రి వెళ్లాల్సి వస్తుందని ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఇన్చార్జి మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు ఎక్కువగా జరగాలని సూచించారు. గృహ నిర్మాణ శాఖ సమీక్షలో ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే టిడ్కో గృహాలకు చేయవలసిన చిన్న చిన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు.

## కొత్త రేషన్ కార్డులకోసం దరఖాస్తు చేసుకోండి.

**అత్తిలి - మే 7 ( ప్రభాత వార్త ):** కొత్తగా రేషన్ కార్డులకోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవటానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు అత్తిలి తహసీల్దార్ దశిక వంశీ తెలిపారు. రేషన్ కార్డు లో పేర్లు చేర్చటానికి, పేర్లు తొలగించటానికి ,కార్డు దారునుండి విడిపోవడానికి ,కార్డును వాపసు చేయటానికి ,కార్డులో చిరునామా మార్చటానికి , తప్పుగా నమోదు ఐన ఆధార్ ను సవరించడానికి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. నిర్ణిత సమయంలోగా నిర్దేశిత పత్రాలు సమర్పించిన వారికి పై సేవలు అందించాలని ప్రభుత్వం ఉత్తరువులలో పేర్కొన్నట్లు తెలిపారు.

## బ్రహ్మంం గారి ఆరాధనోత్సవాలు

**అత్తిలి - మే 7 ( ప్రభాత వార్త ):** తణుకు బ్రహ్మంగారి ఆలయంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 322 ఆరాధన ఉత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. విఘ్నేశ్వర పూజ, స్వామివారి పంచామృత అభిషేకం బెజ్జంకి రామారావు దంపతులచే నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు విశేష పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో తమిరి శ్రీనివాసరావు, నాగమల్లి సాంబశివరావు, కోరుమిల్లి సుబ్బారావు ,వెండి శ్రీను, లక్ష్మణరావు , గొల్తి సత్తిబాబు, గానుగుల శ్రీను, బొల్లోజు మల్లికార్జునరావు, ఆలయ ప్రధాన అర్చకులు కడియం ఆచారి తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఎమ్మెల్యే ఆరిమిల్లి చే ప్రారంభోత్సవాలు.

**అత్తిలి - మే 7 ( ప్రభాత వార్త ):** తణుకు నియోజకవర్గం శాసనసభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ లక్ష్మీనారాయణ పురం,కంచుమర్రు గ్రామములలో వివిధ అభివృద్ధి కార్యక్రమలు ప్రారంభోత్సవములు చేస్తారని ఎంపిడిఓ పి. శామ్యూల్ తెలిపారు. లక్ష్మీనారాయణపురం లో మధ్యాహ్నం 3.00 గంటల నుండి కార్యక్రమాలు ప్రారంభమైన అనంతరం కంచుమర్రు లో కార్యక్రమాల లో పాల్గొంటారని తెలిపారు.

# పేదలకు ఆర్థిక భరోసా సీఎం సహాయనిధి

## -9 నెలల్లో నియోజకవర్గంలో రూ. 3 కోట్లు ఆర్థిక సాయం -తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

**తణుకు, మే 6 (ప్రభాత వార్త):** ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ద్వారా వైద్య సదుపాయం పొందలేక సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక భారం పడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం తణుకు నియోజకవర్గంలో 21 మంది లబ్ధిదారులకు రూ. 12.11 లక్షల ఆర్థిక సహాయాన్ని స్థానిక కూటమి కార్యాలయంలో మంగళవారం చెక్కుల రూపంలో అందజేసి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తణుకు నియోజకవర్గంలోని బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సుమారు రూ. కోట్లు చెల్లించినట్లు చెప్పారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా పేద, దిగువ మధ్యతరగతి వర్గాలను ఆదుకునే విధంగా వారిని అన్ని విధాలుగా ఆర్థికంగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాబోయే



రోజుల్లో ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల మేర బీమా సదుపాయం కల్పించి దాని ద్వారా వైద్య సదుపాయం పొందే విధంగా బడ్జెట్ లో నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించి రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక పథకాలను తీసుకువచ్చి ప్రతి ఒక్కరిని ఆదుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. పేద ప్రజల సంక్షేమం కోసం కూటమి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రాధాకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన తాట్కూర్ గొమ్ము కాలనీ నిర్వాసితులు

**వేలేరుపాడు, ప్రభాత వార్త :** తమ గ్రామాన్ని 41.15 కాంటూర్ పరిధిలో కలిపి ముందుగా పునరావాసం కల్పించాలని కోరుతూ తాట్కూర్ గొమ్ము కాలనీ నిర్వాసితులు ఈరోజు కలెక్టర్ ను కలిశారు. గోదావరి వరదల వలన తమ పడుతున్న ఇబ్బందులను వారికి తెలియజేశారు. తమ గ్రామంలో 73 కుటుంబాలు ఉన్నాయని వారి పరిస్థితి అర్థం చేసుకోని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ న్యాయం చేస్తామని తెలిపారున్నారు. గ్రామసభలకు సహకరించటం వలన ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు . కలెక్టర్ ని సంప్రదించిన వారిలో స్పందన , అర్జా బిక్షంరావు , వలపర్ల చిట్టిబాబు, అనసూయ, కేడాసి విష్ణు, మానుపల్లి జయమ్మ, నంబూరి కనక, నిర్మల, సీత తదితరులు ఉన్నారు.



## ఇంటర్, టెన్త్ క్లాస్ సప్లమెంటరీ పకడ్బందీగా నిర్వహించాలి.
## - డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు




**భీమవరం మే-07, ప్రభాతవార్త:** బుధవారం జిల్లా కలెక్టరేట్ డిఆర్ఓ ఛాంబర్ లో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు, పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా రెవిన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో మాస్ కాపీ, పేపర్ లీకేజ్ వంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు జరిగే రోజున పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ వారిని ఆదేశించారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు మే 12 నుండి మే 20 వరకు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎస్పి భీమారావు, డిఐఈఓ ఏ.నాగేశ్వరరావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.సత్యనారా యణ, డిపిఓ అరుణ శ్రీ, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు ఎం.వి.ఆర్ దేవరాజు, కెవి రామారావు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




పశ్చిమగోదావరి జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను కాలువలు మరమ్మత్తు అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలపై ఆయన మాట్లాడారు.
ప్రభాతవార్త నరసాపురం

## గ్రంథాలయం లో అల్లూరి వర్ధంతి.



**అత్తిలి - మే 7 ( ప్రభాత వార్త ):** అత్తిలి శాఖా గ్రంథాలయంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయాధికారి డి. కృష్ణారావు అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వేసవి శిక్షణలో భాగంగా రిసోర్స్ పర్సన్ బి. నాగేశ్వరరావు విద్యార్థులకు పుస్తక పఠనం, కథలు చదివించటం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద బాల శిక్ష చదవటం అలవాటు చేసుకోవాలని కోరారు. వి. లక్ష్మణరావు , పి వెంకటేశ్వరరావు ,గంధం శేష వేంద్రరావు , ఎం. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో...,
## శ్లోకాలు నీతి పద్యాలు చెప్పిన చిన్నారులు

**పెనుమంట్ర, మే-07, ప్రభాతవార్త:** మండలంలోని మార్టేరు శాఖ గ్రంధాలయం లో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా 10వ రోజు విశ్రాంత తహసిల్దార్ చిర్ల సూర్యనారాయణా రెడ్డి పిల్లలకు శ్లోకాలు మరియు నీతి పద్యాలు చెప్పించినట్లు గ్రంథపాలకుడు పి టి ఎస్ కుమార్ బుధవారం తెలిపారు. విశ్రాంత ఆంగ్ల అధ్యాపకురాలు పి సువర్ణ పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ మరియు మోరల్ స్టోరీస్ వివరించారని తెలిపారు. రామకృష్ణ సేవా సమితి సభ్యులు ఎల్ వి సూర్య నారాయణ మూర్తి పిల్లలకు సెల్ ఫోన్ తక్కువ ఉపయెగించి పుస్తకాలు ఎక్కువ చదవాలని పిల్లలకు చెప్పాడం జరిగిందన్నారు. గ్రంధాలయంలో పిల్లలు చదరంగం మరియు క్రాఫ్ట్ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కె జాస్మిత రెడ్డి, కె శివాణి, ఎన్ లక్ష్మి ప్రసన్న, కె తనీషా, కె ఫణిశ్రీ నికిల్ రెడ్డి, జి లోచన్, జి తేజ శ్రీ తదితరులు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ లిక్కర్ గోడౌన్ ఆకస్మిక తనిఖీ చేసిన జె. సి.రాహుల్ కుమార్ రెడ్డి.

**భీమవరం మే 7 ప్రభాతవార్త :** ఉండి మండలం, మహాదేవపట్నంలో ఉన్న ఏపీ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎక్సైజ్ లిక్కర్ గోడౌన్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి బుధవారం తనిఖీ చేసి గోడౌన్ లో ఉన్న స్టాక్, స్టాక్ మేనేజ్మెంట్ను పరిశీలించారు. లిక్కర్, బీరు డిమాండ్, సప్లై ఏ విధంగా ఉందని డిపో మేనేజర్ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సి.సి కెమెరాలను పనిచేస్తున్నది, లేనిది, పరిశీలించి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలన్నారు. లిక్కర్, బీర్ల ఆన్లైన్ ఇండెంట్, ఆన్లైన్ డిస్పాచ్, ట్రాన్స్పోర్ట్ వివరాలు పరిశీంచారు. అక్కడ పని చేస్తున్న హమాలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని అప్రమత్తంగా ఉంటూ సక్రమంగా విధులు నిర్వహించాలని డిపో సిబ్బందికి సూచించారు. తనిఖీ సమయంలో డిపో మేనేజరు ఎల్.రంగారెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రమేష్, స్టోర్ ఆఫీసర్ సి.సుబ్బారావు తదితరులు ఉన్నారు.



## నిర్వాసితుల సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలి



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త : పోలవరం నిర్వాసితుల సమస్యల గురించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి త్వరితగిన వారి సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు,రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి,జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు కోరారు. విజయవాడలోని రాష్ట్ర బిజెపి పార్టీ కార్యాలయంలో బుధవారం రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిని కరాటం రాంబాబు కలిసి పోలవరం నిర్వాసితుల సమస్యలను వివరించారు.

## ఏలూరు బైపాస్ మీదుగా విజయవాడకు బస్ సర్వీస్

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త : విజయవాడ వెళ్లే ప్రయాణికులకు సౌకర్యార్థం జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాల వారికి ఈనెల 8వ తేదీ గురువారం నుండి జంగారెడ్డిగూడెం బస్టాండ్ నుండి ఉదయం 6 గంటలకు బయలుదేరే విజయవాడ అల్ట్రా డీలక్స్ సర్వీస్ ను ఏలూరు బైపాస్ మీదుగా నడపబడునని డిపో మేనేజర్ గంగాధర్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# 22న హనుమాన్ శోభాయాత్ర



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: హనుమాన్ శోభా యాత్ర 22వ తేదీ గురువారం రోజున నిర్వహించ నున్నట్లు జంగారెడ్డిగూడెం అభయాంజనేయ స్వామి సేవా కార్యక్రమాల సేవకులు తెలిపారు. గుర్వాయిగూడెంలోని మద్ది ఆంజనేయ స్వామి వారి క్షేత్రంలో శోభాయాత్ర కరపత్రం ను విడుదల చేశారు. శ్రీ మద్ది ఆంజనేయ స్వామి సన్నిధి నుండి బైక్ ర్యాలీ జంగారెడ్డిగూడెం మీదుగా కొత్తపేట ఇందిరానగర్ కాలనీ వద్ద ఉన్న హనుమాన్ మందిరం వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. శోభాయాత్రలో హిందూ బంధువులంతా పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్ది ఆలయ ఈవో ఆర్ వి చందన,ప్రధాన అర్చకులు పట్టణ ప్రముఖులు తిప్పాభట్లు రామకృష్ణ,వేమూరి శ్రీనివాస్, వి. హెచ్. పి రాము తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షురాలిగా విజ్జు గంగాభవాని



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెం మండలం బిజెపి అధ్యక్షురాలుగా విజ్జు గంగాభవాని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల రూరల్ సర్వసభ్య సమావేశం బుధవారం పుట్లగట్లగూడెం లో మండల అధ్యక్షులు పారేపల్లి వెంకట సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ కిషోర్ పాల్గొన్నారు.మండల ఎన్నికలలో అర్జుల మురళీకృష్ణ ఆర్ ఓ గా నిర్వహించారు.అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా సమావేశంలో సభ్యులు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపాటి సత్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు వేమూరి శ్రీనివాసరావు,ఒంటెద్దు యేసు వరప్రసాద్,కే.నారాయణ,విజ్జు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

## నేడు జంగారెడ్డిగూడెంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ పర్యటన



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఈనెల 8వ తేదీ గురువారం జంగారెడ్డిగూడెంలో పర్యటించనున్నారు.ఉదయం 10 గంటలకు స్థానిక సూర్య కాలేజీ రోడ్డు నందు గల కాళీ ప్రదేశంలో వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభిస్తారు. 10:30లకు మెప్మా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద డ్వాక్రా బజార్ ను ప్రారంభించిన తర్వాత 11 గంటలకు జంగారెడ్డిగూడెంలోని పేరంపేట రోడ్ లోని అర్బన్ హెల్త్ సెంటర్లో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు.11:30లకు పట్టణంలోని టొయోట షోరూం ప్రారంభించనున్నారు.

### శాఖ గ్రంథాలయంలో చదవడం మాకెంతో ఇష్టం కార్యక్రమం

పెనుమంట్ర, మే–07, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా 9 వ రోజు శాఖా గ్రంథాలయంలో రామకృష్ణ సేవా సమితి సభ్యులు ఎల్.వి సూర్య నారాయణ మూర్తి పిల్లలకు చదవడం మాకిష్టం ప్రోగాం లో నీతి కథలు మరియు అరేబియన్ నైట్స్ కథలు గురించి వివరించడం జరిగిందని గ్రంథపాలకుడు పి టి ఎస్ కుమార్ మంగళవారం తెలిపారు విశ్రాంతి తహసిల్దార్ చిర్ల సూర్యనారాయణారెడ్డి పిల్లలకు గీతశ్లోకాలు, మరియు సుమతి శతక పద్యములు చెప్పడం జరిగిందని తెలిపారు. పిల్లలు చెస్ శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. ఈ వేసవి శిక్షణా శిబిరంలో కే తనీషా, కే జస్మిత, ఎం గీతిక, సిహెచ్ జయశ్రీ, డి హేమ నందిని, డి హేమ నందిని, ఎం సౌజన్య, జి విమెగ్, బి మోహిత్ కార్తికేయ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మానవత మరియు గ్రంధాలయ సిబ్బంది కలిసి నిర్వహించినట్లు తెలిపారు.

# వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు .

అత్తిలి – మే 7 ( ప్రభాత వార్త ): విద్యార్థులు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అత్తిలి శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణలో భాగంగా రిసోర్స్ పర్సన్ వి. వీరేంద్ర తెలిపారు. అనర్గళంగా మాట్లాడటం , చదివే నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఎస్కె సత్తార్ ఆంగ్ల విద్య ప్రాధాన్యతను తెలిపారు. గ్రంధాలయాధికారి డి. కృష్ణారావు, వై. ప్రసాద్ , జి.శేష వేంద్రరావు, పి వెంకటేశ్వరరావు , దాన కృష్ణ, ఎం. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో పౌష్టికాహార లోపాలను గుర్తించండి

### - ఐసిడిఎస్ సూపర్వైజర్ గాయత్రీ దేవి



చాట్రాయి,మే 7 ప్రభాతవార్త : పిల్లల్లో పౌష్టిక ఆహార లోపాలను నివారించాల్సిన అవసరం ఉందని ఐసీడీఎస్ సూపర్వైజర్ గాయత్రీ దేవి అన్నారు. చాట్రాయి మండలం తుమ్మగూడెం గ్రామంలో అంగనవాడి కేంద్రాల ఆధ్వర్యంలో తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు వెయ్యి రోజులు వయసు వచ్చేవరకు ఆరోగ్యంగా ఉండేందుకుగాను ఎటువంటి ఆహారాన్ని అందించాలని తల్లులకు వివరించారు. పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించాటికీ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసేందుకు తల్లులకు అవగాహన రావాలని చెప్పారు. గర్భవతులకు,బాలింతలకు, కిషోర బాలికలకు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్ హేమలత ఏఎన్ఎం ,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు మరవకూడదు



వేలేరుపాడు, మే7, ప్రభాత వార్త : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చేసిన త్యాగాలను ఎన్నడు మరోకూడదని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ జిల్లా నాయకుడు సిరికొండ రామారావు అన్నారు. వేలేరుపాడులోని సీతారామరాజు విగ్రహం వద్ద బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ తెల్లదొరలను భారతదేశం నుండి తరిమికొట్టిన యోధుల్లో సీతారామరాజు తన వంతు పాత్ర పోషించారని. ఆయన మరణించి ఇప్పటికీ 101 సంవత్సరం అయిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు గడ్డల ముత్యాలరావు, కట్టం ముత్యాలరావు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

## భీమవరం కొత్త బస్టాండ్ లో చలి వేంద్రం ప్రారంభం



భీమవరం మే 6 ప్రభాతవార్త : భీమవరం కొత్త బస్టాండ్ లో మంగళవారం ఆలయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి ప్రారంభించారు. ప్రయాణీకుల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రధాన కూడలిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం గొప్ప విశేషమని డిపో మేనేజర్ అన్నారు. క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని కారులో

### ఆసుపత్రికి తరలించిన ఎంపిపి.

అత్తిలి – మే 7 ( ప్రభాత వార్త ):కంచుమర్రు కు రేషన్ డీలర్ కోరుకొల్లు కుమార్ జోషిబాబు కి మంచిలి గ్రామంలో రోడ్డు ప్రమాదం జరిగింది. అటుగా వెళ్తున్న అత్తిలి మండల పరిషత్ అధ్యక్షులు సుంకర నాగేశ్వరావు ప్రమాదం చూసి న వెంటనే స్పందించి తన కారులో హుటాహుటిన తణుకు హాస్పిటల్ కి తీసుకుని వెళ్లారు. సుంకర మానవతా దృక్పథాన్ని పలువురు అభినందించారు.

### ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి.

అత్తిలి – మే 7 ( ప్రభాత వార్త ):ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవలను ప్రజలు సద్విని యోగ పర్చుకోవాలని ఎంపీడీవో పి.శ్యామ్యూల్ అన్నారు. అత్తిలి, ఊరదళ్లపాలెం, కె.సముద్రపుగట్టు గ్రామ సచివాలయల లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఆధార్కేంద్రాన్ని ఎంపీడీవో పి.శ్యామ్యూల్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 0–5 సంవత్సరాల పిల్లలకు క్రొత్త ఆధార్ లు , అప్డేట్ చేయించడం, మార్పులు చేసుకోవడం, మొబైల్ నెంబర్లు లింకు చేసుకోవడం తదితర కార్యక్రమాలను క్యాంపులో అందుబాటులో ఉంచామన్నారు. ఈ నెల 05 నుండి 08వరకు ,12.నుండి 15 వరకు అవకాశ ముందన్నారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి.



అత్తిలి – మే 7 ( ప్రభాత వార్త ):విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాల్సిందిగా కోరుతూ మండల స్థాయి లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల విద్యాధికారి ఎంవి ఎల్కే ప్రసాద్ ఆధ్వర్యంలో తల్లితండ్రులకు అవగాహన కల్పించారు. మండలంలో నూతన విద్యావిధానం ప్రకారం 4 ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు కాగా, ఉన్నత పాఠశాలలు 11 కు పెరిగినట్లు తెలిపారు. 10 వ తరగతి పరీక్షల్లో కార్పొరేట్ కు ధీటుగా ఫలితాలు వచ్చి నట్లు తెలిపారు.

# మహిళా కళాశాల ఆస్తులు కాపాడాలి..

## కళాశాల అభివృద్ధి జరగాలి...

## కమిటీ నాయకులు రామ్ కుమార్... కావలి నాని.





**నరసాపురం ప్రభాతవార్త :**

నరసాపురం మహిళా కళాశాలలో వసతులు లేవని కళాశాలకు చెందిన ఆస్తులను తక్కువ ధరకు విక్రయించి దొంగ తీర్మానాలు సృష్టించారని కళాశాల పూర్వక రెస్పాండెంట్ కోట్ల వెంకట రామ్ కుమార్ కళాశాల వార్డు ప్రతినిధి వైసీపీ రాష్ట్ర నాయకులు కావలి నాని ఆరోపించారు. పద్మశ్రీ శెట్టి గారి విగ్రహం వద్ద బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శెట్టి విగ్రహానికి తొలుత పాలాభిషేకం చేశారు. బ్రహ్మచారిగా ఉంటూ దాతలను సమీకరించి దశాబ్దాల క్రితం శెట్టి మహిళల కోసం విద్యను అందించాలనే దృఢ సంకల్పంతో చేపట్టిన ఆశయాలను ప్రస్తుత కమిటీ తిరోగమనంలో కి తీసుకుపోయిందని కోట్ల రాంకుమార్ ఆరోపించారు. కళాశాల కార్యదర్శి నూలి శ్రీనివాస్ పై కమిటీలోని మిగతా వ్యక్తులపై ఆయన ధ్వజమెత్తారు. స్థలాలు విక్రయించేందుకు చేసిన తీర్మానాలు సరైనవి కావన్నారు. కళాశాల అభివృద్ధికి పూర్వ వైభవానికి స్థానికులు కొందరు ఆర్యవైశ్యులతో సహా ముందుకు రావడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. మహిళా కళాశాల విషయంలో స్థానికులు తీవ్ర ఆవేదనకు గురయ్యారన్నారు. కావలి నాని మాట్లాడుతూ ఎంపీ లార్డ్స్ లో ఇచ్చిన నిధులతో నిర్మించిన భవనాన్ని అద్దెకు ఇవ్వడం జరిగింది అన్నారు. ఇది పూర్తిగా అన్యాయం అన్నారు. అధ్యాపకులు సరిగా జీతాలు ఇవ్వడం లేదని మరుగుదొడ్లు సరిగా లేవని నిధులు ఉన్న కళాశాలను అభివృద్ధి చేయడం లేదన్నారు. స్థలాన్ని తక్కువ ధరకు విక్రయించారని ఆరోపించారు. పిడి రాజు శిరిఇనీడి రాజ్యలక్ష్మి మందరాజా ముచ్చర్ల త్రిమూర్తులు కొండవీటి త్రినాధ స్వామి చెవల సుబ్రహ్మణ్యం, సమయమంతుల సర్వేశ్వరరావు, తదితరులు మాట్లాడారు. తొలుతా కళాశాల అభివృద్ధిని కాంక్షిస్తూ నినాదాలు చేశారు.



# చాట్రాయిలో మాక్ డ్రిల్



చాట్రాయి, మే 7, ప్రభాతవార్త : భారత్ పాకిస్థాన్ ల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో చాట్రాయి ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. యుద్ధ వాతావరణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి ముఖ్యంగా యువతకు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రాంతాలలో మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడంతో ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం నిర్వహించినట్లు ఎస్సై చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ విజయలక్ష్మి, ఇ వో ఆర్ డి నాగరాజు, సచివాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కొర్లపాటి వెంకమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొన్న

### మాజీ ఎమ్మెల్యే మాధవ నాయుడు



మొగల్తూరు మే 7 (ప్రభాతవార్త) కాళీపట్నం పడమర పంచాయతీలో మూడు సంవత్సరములకు ఒకసారి నిర్వహించే శ్రీ కొర్లపాటి వెంకమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించారు బుధవారం సాయంత్రం మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు శ్రీ కొర్లపాటి వెంకమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా కమిటీ తరపున బండారు మాధవ నాయుడుకి శాలువ కప్పి పూలదండలతో సత్కరించారు

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు నిర్వహణ



మొగల్తూరు మే 7 (ప్రభాతవార్త) శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు ఘనంగా బుధవారం నిర్వహించారు కళ్యాణ మండపంలో మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు అనంతరం యువజన సంఘం ఆధ్వర్యంలో అన్న సమారాధన నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎం ఆర్ నాగేశ్వరరావు అనంతపల్లి సాయిరాం రాజేష్ చీమకుర్తి సతీష్ కారుమూరి రమేష్ అనంతపల్లి బాలాజీ మానేపల్లి చిన్న గుండు రాజా నాగేంద్ర అనంతపల్లి మురారి బొడ్డు రజిని కారుమూరి రత్నకుమారి సీమకుర్తి అరుణ తదితర మహిళలు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వాసవి మాత గ్రామోత్సవం.




ఆగిరిపల్లి మే 7 ప్రభాతవార్త. ఆగిరిపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చలవాది వెంకటరత్నం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కులదేవతైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన సందర్భంగా బుధవారం సాయంత్రంఆగిరిపల్లి పురవీధులను అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం కల్యాణ మండపంలో అమ్మవారికి కుంకుమ పూజ , లలితా సహస్రనామం పారాయణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నాలా చిన్న సత్యంబాబు, ఆర్యవైశ్య కార్యదర్శి ఎం శివరామమూర్తి, కోశాధికారి వై సుధీర్, వైశ్య ప్రముఖులు వై ప్రణీత్ సాంబశివరావు రాంబాబు వై చంద్రశేఖర్ కే వేణు టీ కిరణ్, మండల మహిళా అధ్యక్షురాలు చలవాది శైలజ కుమారి కార్యదర్శి మానేపల్లి సునీత కోశాధికారి మహాలక్ష్మి తదితర సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# టిడిపిలో ఏ హొదా కావాలన్నా కె ఎస్ ఎస్ అవసరం

## కుటుంబ సాధికార సారధుల కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారథి



**కైకలూరు మే 7 (ప్రభాతవార్త) :**

తెలుగుదేశం పార్టీలో ఏ స్థాయిలో పదవులు పొందాలన్నా, అదేవిధంగా నామినేటెడ్ పదవులు పొందాలన్నా కచ్చితంగా కుటుంబ సాధికారిక సారథిగా నమోదు అయి ఉండాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం కైకలూరు పట్టణంలోని సీతారామ ఫంక్షన్ హాల్ నందు కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు అధ్యక్షతన టిడిపి కుటుంబ సాధికార సారథి కార్యక్రమం నిర్వహించగా మంత్రి పార్థసారథి, ఏలూరు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ కుటుంబ సాధికార సారదుల నియామకంపై పార్టీ రాష్ట్ర నాయకత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చి అమలు చేస్తోందని,కుటుంబ సాధికార సారథులు చాలా కీలకమని చెప్పారు. ప్రతి 60 ఓట్ల రేంజ్కు ఇద్దరు కుటుంబ సాధికార సారధులు ఉండాలని చెప్పారు. స్టేట్ కమిటీ, పార్లమెంట్ కమిటీ, నియోజకవర్గ కమిటీ, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ ఉండాలన్నా కచ్చితంగా కుటుంబ సాధికార సారదులుగా తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. ప్రతి 30 ఓట్లకు కుటుంబ సాధికార సారదులు పూర్తి బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కుటుంబ సాధికార సారధులుగ నియమించబడే వారికి తప్పనిసరిగా మెంబర్షిప్ ఉండాలని, వారికి కేటాయించిన ఓటర్లకు కుటుంబ సాధికార సారదులు నిరంతరం అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ప్రతి 60 ఓట్ల రేంజ్కు ఒక పురుషుడు, ఒక మహిళ కుటుంబ సాధికార సారధులుగా ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నానని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షం కానీ ప్రతిపక్షం చేసే విమర్శలను పార్టీ నేతలు తిప్పి కొట్టాలన్నారు.అనంతరం గత ప్రభుత్వ వైఫల్యాలను, ప్రస్తుత కూటమి ప్రభుత్వ అభివృద్ధిని వివరించారు.ముందుగా ఇటీవల మృతి చెందిన టిడిపి నాయకులు తేరా రమేష్ కు పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విట్టల్ రావు, మండల పార్టీ అధ్యక్షులు పెనుమత్స త్రినాధ రాజు, భలే యేసు రాజు, మాల్యాద్రి, కొడాలి వినోద్, బూరుబోయిన శ్రీనివాసరావు,పోలవరపు లక్ష్మిరాణి,బొమ్మన బోయిన విజయలక్ష్మి, జానీ, తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరిసీతారామరాజు పోరాటం

## అందరికీ స్ఫూర్తి:కలెక్టర్ నాగరాణి



**భీమవరం మే 7 ( ప్రభాత వార్త ):**

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట పటిమ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కొనియాడారు. బుధవారం అల్లూరి వర్ధంతి సందర్భంగా భీమవరం జువ్వలపాలెంరోడ్డు లోని అల్లూరి సీతారామరాజు స్మృతి వనం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కాంస్య విగ్రహం వద్ద పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతికి అల్లూరి చేసిన సేవలను కొనియాడారు. అల్లూరి చేసిన స్వాతంత్ర్య పోరాటం ఎందరో వీరులకు స్ఫూర్తినిచ్చిందని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి చరిత్ర ఒక ప్రత్యేక అధ్యాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, సంఘసంస్కర్త కంతేటి వెంకటరాజు, లైన్ ఇంటర్నేషనల్ సిహెచ్ కృష్ణంరాజు, ఉద్దరాజు గాదిరాజు సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్‌లో ఎంజాయ్‌మెంట్ మూవీ 'సింగిల్'

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్ లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ పాటలు సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. సింగిల్ మే 9న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో శ్రీవిష్ణు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. అందరికీ నమస్కారం. మీ అందరినీ కలవడం చాలా ఆనందంగా ఉంది. మే 9న సింగిల్ సినిమా రిలీజ్ కాబోతుంది. మొదటి నుంచి చివరి వరకు ప్రేక్షకుల్ని నవ్వించాలనే ఉద్దేశంతో తీసిన సినిమా ఇది. కొత్త కథ, స్క్రీన్ ప్లే ఉంటుంది. బ్యూటిఫుల్ లవ్ స్టోరీ. ఇంటర్వెల్ క్లైమాక్స్ కొత్తగా ఉంటాయి. అన్ని సన్నివేశాలు కూడా మనల్ని మనం రిలేట్ చేసుకునేలా ఉంటాయి. యంగ్స్టర్స్ అందరికీ చాలా బాగా కనెక్ట్ అవుతుంది. అలాగే ఫ్యామిలీస్ కూడా హ్యాపీగా సినిమా చూడొచ్చు. మేము అనుకున్నది స్క్రీన్ మీదకి చాలా అద్భుతంగా వచ్చింది. ఆడియన్స్ సినిమా చూసి మనస్ఫూర్తిగా ఎంజాయ్ చేస్తారని


హీరో శ్రీవిష్ణు

కోరుకుంటున్నాను. గీతా ఆర్ట్స్‌లో వర్క్ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. నేను ఎప్పటినుంచో గీతా ఆర్ట్స్‌లో చేయాలి. లక్కీగా ఈ సినిమా కుదిరింది 100 కాన్ఫిడెన్స్ ఉన్న జోనర్ ఇది. ఈ జోనర్‌లో గీత ఆర్ట్స్‌తో చేయడం వెరీ వెరీ హ్యాపీ. డైరెక్టర్ కార్తీక్ రాజుతో నాకు టూ ఇయర్స్ ట్రావెల్ ఉంది. చాలా మంచి టీంతో కలిసి సినిమా చేశాం. సినిమా చూసి అందరూ హ్యాపీగా నవ్వుకుంటారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. **డైరెక్టర్ కార్తీక్ రాజు ఈ సినిమా కథ చెప్పినప్పుడు.. ఫైనల్ అవుట్ చూసుకున్నాక మీకు ఎలా అనిపించింది?** కథ చెప్పినప్పుడు చాలా మంచి ఎంటర్టైనర్ అవుతుందని నమ్మకం కలిగింది. ఫైనల్‌గా సినిమా చూసుకున్న తర్వాత చాలా పెద్ద ఎంటర్టైనర్ అవుతుందని అనిపించింది. **టైటిల్ సింగల్ అన్నారు.. ఇద్దరు హీరోయిన్స్ ఉన్నారు?** చాలా కొత్త క్లైమాక్స్ ఇది. అందరికీ నచ్చుతుంది. నా క్యారెక్టర్, వెన్నెల కిషోర్ క్యారెక్టర్. ఇద్దరు హీరోయిన్స్ క్యారెక్టర్స్‌ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. ఈ నాలుగు క్యారెక్టర్లు కూడా ఆడియన్స్‌కి చాలా నచ్చుతాయి. క్లైమాక్స్ చాలా యూనిక్‌గా ఉంటుంది. అందరిని ఎంటర్టైన్ చేస్తుంది. **వెన్నెల కిషోర్ క్యారెక్టర్ గురించి?** మా ఇద్దరిలో ఎవరి క్యారెక్టర్ లేకపోయినా ఈ సినిమా లేదు. సినిమా చూసిన తర్వాత అది మీకే అనిపిస్తుంది. కిషోర్ వచ్చిన తర్వాతే ఈ ప్రాజెక్టుని 100 చేస్తున్నామని భావించాం. **మీరు ఒక క్యారెక్టర్‌కి ఒక క్యారెక్టర్‌కి ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాసెస్‌ని ఎలా చూస్తారు?**

నేను ప్రతి క్యారెక్టర్ నీ ఎంజాయ్ చేస్తాను. డైరెక్టర్‌తోనే ఎక్కువ ట్రావెల్ చేస్తాను. ఆ ట్రావెల్ లోనే 50 వచ్చేస్తుంది. తర్వాత లొకేషన్‌లో ఇంకొంత క్యారెక్టర్ మీద కమాండ్ పెరుగుతుంది. మీరు డైలాగ్స్‌లో సపరేట్‌గా ఒక డిక్షన్ సృష్టించుకున్నారు.. **దానికోసం ఎలాంటి ప్రాక్టీస్ చేస్తుంటారు?** ముఖ్యంగా యంగ్స్టర్స్ ఆ డైలాగ్ డిక్షన్‌ని చాలా ఎంజాయ్ చేస్తున్నారు. వాళ్ళ కోసం నేను సపరేట్‌గా కేర్ తీసుకుని చేస్తున్నాను.


# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'శుభం'

ప్రముఖ నటి సమంత నిర్మాతగా ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద నిర్మిస్తున్న చిత్రం శుభం. ఈ సినిమాకు ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఈ మూవీకి వివేక్ సాగర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, క్లింటన్ సెరెజో సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ క్రమంలో మంగళవారం నాడు సమంత మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన విశేషాలివే..నటిగా ఓ శుక్రవారం ఎలా ఉంటుందో నాకు అనుభవం ఉంది. కానీ నిర్మాతగా ఇది నాకు మొదటి శుక్రవారం. ఎంతో నర్వస్‌గా ఉన్నాను. నిర్మాతకు ఎన్ని కష్టాలు ఉంటాయో నాకు ఇప్పుడు అర్థం అవుతోంది. గత వారం రోజులుగా నిద్రలేని రాత్రులే గడుపుతున్నాను. పోస్ట్ ప్రొడక్షన్ టీం, మిక్సింగ్ టీం, ఎడిటింగ్ ఇలా అందరూ నిద్ర లేకుండా పని చేస్తున్నారు. నాకు నా టీం మీద మరింత గౌరవం పెరిగింది. శుభం చిత్రం చాలా బాగా వచ్చింది. మంచి కథ. సినిమాపై నాకు చాలా నమ్మకం ఉంది. నటిగా నేను ఎంతో చూశాను. ఎంతో అభిమానం లభించింది. కానీ ఇంకా ఏదో చేయాలనే తపన, కోరిక మాత్రం ఉంటూ వచ్చింది. నేను తీసుకున్న ఆ బ్రేక్ టైంలో చాలా ఆలోచించాను. హీరోయిన్‌గా నేను ఏ సినిమాలు చేయలేకపోయాను. అసలు ఇక సినిమాల్లో నటిస్తానో కూడా తెలియని సమయంలో నిర్మాతగా మారాలనే ఆలోచన వచ్చింది. నటించకపోతేనేం సినిమాలు నిర్మించొచ్చు కదా అని అనుకున్నాను. కెరీర్ మొదలు పెట్టి దాదాపు 15 ఏళ్లు అయింది. నాకు ఇంత అనుభవం ఉంది కదా అని ప్రొడక్షన్ కంపెనీ స్టార్ట్ చేశాను. ఎలాంటి హడావిడి లేకుండా సినిమాను ప్రారంభించాం. 8 నెలల్లోనే చిత్రాన్ని పూర్తి చేశాం. ఇప్పుడు ఆడియెన్స్ ముందుకు తీసుకు వస్తున్నాం. శుభం అనే టైటిల్ పెట్టడానికి కారణం ఉంది. ఈ చిత్రంలో ఎక్కువగా సీరియల్ గురించి ఉంటుంది.. ఆ సీరియల్‌లో శుభం కార్డ్ ఎప్పుడు పడుతుందా? అని అంతా ఎదురుచూస్తుంటారు. అందుకే ఆ టైటిల్ పెట్టాం. ఇక నా ప్రొడక్షన్ కంపెనీకి ట్రా లా లా అని పెట్టడానికి కూడా కారణం ఉంది. చిన్నప్పుడు బ్రౌన్ గర్ల్ ఇన్ ది రెయిన్ అనే పద్యం ఉండేది. అందుకే ట్రా లా లా అని పెట్టాం. గౌతమ్ మీనన్ నాకు మొదటి ఛాన్స్ ఇచ్చారు. ఆయన తల్చుకుంటే ఆ టైంలో ఏ టాప్ హీరోయిన్ అయినా నటించే వారు. కానీ ఆయన నాలాంటి కొత్త వారికి అవకాశం ఇచ్చారు. నేను కూడా నిర్మాతగా కొత్త వారిని ఎంకరేజ్ చేయాలనే లక్ష్యంతోనే ఉన్నాను. ఎన్నో కలలు కంటూ సినిమా పరిశ్రమలోకి వస్తారు. మా చిత్రం కోసం శ్రియా, శ్రావణి, షాలినీలు ఎంతో కష్టపడ్డారు. నా సినిమాలో నటించిన వారందరినీ చూస్తే నా పాత రోజులన్నీ గుర్తుకు వచ్చాయి. నటిగా ఉన్నప్పుడు నిర్మాత కష్టాలేవీ నాకు అర్థం కాలేదు. ఒక్క రోజు ఒక్క సీన్ అనుకున్నట్టుగా జరగకపోతే ఎంత నష్టం వస్తుంది.. డబ్బు ఎంత వృథా అవుతుందో నాకు ఇప్పుడు తెలిసి వచ్చింది. ఎంతో మంది టైం వేస్ట్ అవుతుందని అర్థమైంది. శుభం చిత్రంలోని కేమియో పాత్రని నేను చేయాల్సింది కాదు. కానీ నిర్మాతగా మొదటి సారిగా నేను ఎవరి దగ్గరకు వెళ్లి ఫేవర్ అడగాలని అనుకోలేదు. అందుకే ఆ పాత్రను నేనే పోషించాను. నేను ఈ మూవీని ఇంకో మూడు, నాలుగు రోజులు మాత్రమే ప్రమోట్ చేయగలను. కానీ ఆ తరువాత ఈ మూవీ భారమంతా ప్రేక్షకుల మీదే ఉంటుంది. శుభం చిత్రానికి ఎంత ఖర్చు పెట్టాలో అంత ఖర్చు పెట్టాం. సినిమా చూస్తే అందరికీ ఆ విషయం అర్థం అవుతుంది. తక్కువ పెట్టలేదు.. అలా అని ఎక్కువ ఖర్చు పెట్టలేదు. ప్రతీ సినిమాకు కథకు ఎంత కావాలో అంత ఖర్చు పెట్టాల్సి వస్తుంది.



# 'కన్నప్ప' విష్ణు మంచు గ్లోబల్ ప్రమోషన్స్..

డైనమిక్ స్టార్ విష్ణు మంచు తన డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్పను ఓ మైలు రాయి చిత్రంగా మలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మార్కెట్‌ను స్టడీ చేస్తూ గ్లోబల్‌గా ప్రమోట్ చేసేందుకు రెడీ అవుతున్నారు. విష్ణు మంచు నటించిన ఈ హిస్టారికల్ మూవీ ప్రమోషన్స్‌ను అమెరికా నుంచి ప్రారంభించబోతున్నారు. కన్నప్పయుఎస్ టూర్ మే 8న న్యూజెర్సీలో ప్రారంభం కానుంది. అక్కడ విష్ణు నార్త్ బ్రున్స్‌విక్‌లోని రీగల్ కామర్స్ సెంటర్‌లో అభిమానులతో ముచ్చటించనున్నారు.మే 9న డల్లాస్‌కు బయలుదేరి వెళ్లి సాయంత్రం 7 గంటలకు గెలాక్సీ థియేటర్స్ గ్రాండ్ స్కేప్, ది కాలనీ, టెక్సాస్‌లో ప్రేక్షకులతో సందడి చేయనున్నారు. ఈ పర్యటన మే 10న శాన్‌ఫ్రాన్సిస్కో బే ఏరియాలో ముగుస్తుంది. అక్కడ ఆయన ఉదయం 10:30 గంటలకు సినీ లాంజ్ ఫ్రీమాంట్ 7 సినిమాస్‌ను సందర్శిస్తారు. ఈ చిత్రం ఓవర్సీస్ విడుదలను వాసారా చూసుకుంటోంది. అనంతరం ఇండియాకు తిరిగి రానున్న విష్ణు.. దేశంలోని పలు నగరాల్ని చుట్టి రానున్నారు. ఆధ్యాత్మిక తీర్థయాత్రలు, అన్ని వర్గాల ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వడానికి, అన్ని ప్రాంతాల మీడియాతో విష్ణు మంచు ఇంటరాక్ట్ కానున్నారు. కన్నప్ప నుంచి వచ్చిన భక్తి గీతం "శివా శివా శంకరా" విడుదలైనప్పటి నుంచి పాజిటివ్ వైబ్స్ క్రియేట్ అయిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలోని లవ్ ట్రాక్ కూడా అందరినీ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు అందరి దృష్టి కన్నప్ప ట్రైలర్‌పై ఉందన్న సంగతి తెలిసిందే.



# అందరినీ ఆకట్టుకునే '6జర్నీ'


దర్శకుడు బసీర్

రవి ప్రకాష్ రెడ్డి, సమీర్ దత్త, టేస్టీ తేజ, పల్లవి, రమ్యా రెడ్డి తదితరులు ప్రధాన పాత్రల్లో పాల్యం శేషమ్మ, బసిరెడ్డి సమర్పణలో అరుణ కుమారి ఫిలింస్ బ్యానర్ పై రూపొందిన చిత్రం 6జర్నీ. బసీర్ ఆలూరి దర్శకత్వంలో పాల్యం రవి ప్రకాష్ రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సెన్సార్ సహా అన్నీ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని మే 9న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు బసీర్ మాట్లాడుతూ,సినిమా ఇండస్ట్రీలో ఎన్నో కష్టాలు పడ్డాను. ఇది వరకు తెలుగులో సమరం, కన్నడలో మరో చిత్రాన్ని చేశాను. ఇప్పుడు నా మూడో సినిమా 6 జర్నీ అంటూ ఆడియెన్స్ ముందుకు వస్తున్నాను. ఇది ఆరుగురి జీవిత ప్రయాణం. గోవా ట్రిప్‌ను ఎంజాయ్ చేసి సూసైడ్ చేసుకోవాలని అనుకునే ఓ బ్యాచ్ కథే 6జర్నీ. అలాంటి వారి ప్రయాణంలో ఎదురైన పరిస్థితులు ఏంటి? అన్నది ఈ సినిమా కథ. సమీర్, పల్లవి జంట అద్భుతంగా నటించింది. కొత్త అబ్బాయి విలన్‌గా అభిరాం చక్కగా నటించారు. కొత్త మ్యూజిక్ డైరెక్టర్, కొత్త ఫైట్ మాస్టర్ ఇలా అందరూ అద్భుతంగా పని చేశారు. నిర్మాతది మా ఊరే. ఆయనకు సినిమా అంటే చాలా ఇష్టం. ఈ కథ ఆయనకు నచ్చడంతో ప్రాజెక్ట్ ముందుకు వచ్చింది. వర్షాకాలంలో ఈ మూవీ షూటింగ్ చేశాం. షూటింగ్ సమయంలో ఎన్నో కష్టాలు వచ్చాయి. ప్రకృతి మాకు ఎంతో సహకరించింది. ఎన్ని అడ్డంకులు వచ్చినా షూటింగ్ సక్సెస్‌ఫుల్‌గా కంప్లీట్ చేశాం. మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎన్ సింహా మంచి పాటల్ని ఇచ్చారు. మంచి సంగీతం, మంచి పాటలున్నాయి. ఆల్రెడీ మా పాట యూట్యూబ్‌లో ట్రెండ్అవుతున్నాయి. మంచి కాన్సెప్ట్‌తో తీసిన ఈ చిత్రం అందరినీ ఆకట్టు కుంటుంది. క్లైమాక్స్ చాలా గొప్పగా ఉంటుంది. శ్రీరాముడు పుట్టిన నేల మీద ఉగ్రవాదులు దాడి చేయడం ఏంటి? ఇక్కడ యువత ఎలా పోరాడాలి అంటూ దేశ భక్తిని రేకెత్తించేలా క్లైమాక్స్‌ను అద్భుతంగా తెరకెక్కించాం. ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు తగ్గట్టుగా క్లైమాక్స్ ఉంటుంది. సినిమా పూర్తిగా టెర్రరిజం మీదే నడుస్తుంది. అనుకున్న బడ్జెట్ కంటే కాస్త ఎక్కువే అయింది. బోర్డర్‌లో సినిమా షూటింగ్, వర్షాకాలం అవ్వడంతో కాస్త బడ్జెట్ పెరిగింది. మళ్లీఅక్టోబర్‌లో ఓసినిమాను చేయబోతోన్నాను.ముంబై బ్యాక్ డ్రాప్‌లో ఆ చిత్రం ఉంటుంది. ఇంకా చర్చలు జరుగుతున్నాయి.

# 'కింగ్‌డమ్' సాంగ్ రీల్ చేయాలంటూ రిక్వెస్ట్, వీడియో వైరల్



తన కొత్త సినిమా 'కింగ్డమ్' రిలీజ్‌కు రెడీఅవుతున్న నేపథ్యంలో మూవీ ప్రమోషన్‌ను డిఫరెంట్‌గా చేస్తున్నారు హీరో విజయ్ దేవరకొండ. ఆయన తాజాగా ముంబై ఇండియన్స్ ప్లేయర్ తిలక్ వర్మతో కలిసి పికిల్ బాల్ మ్యాచ్ ఆడారు. ఈ మ్యాచ్ బెస్ట్ ఆఫ్ త్రీలో తనను ఓడిస్తే ముంబయి ఇండియన్స్ జెర్సీ వేసుకుంటానని తిలక్ వర్మకు విజయ్ దేవరకొండ ఛాలెంజ్ విసిరారు. ఈ పికిల్ బాల్ మ్యాచ్‌లో 21తో విజయ్ టీమ్ గెలుపొందింది. ఈ మ్యాచ్ వీడియోను ముంబై ఇండియన్స్ టీమ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. ఈ వీడియోకు పెద్ద ఎత్తున నెటిజన్స్, సెలబ్రిటీలు స్పందిస్తున్నారు. విజయ్ కూడా ఈ వీడియోకు స్పందిస్తూ తన కొత్త సినిమా కింగ్డమ్‌లోని హృదయం లోపల సాంగ్‌కు రీల్ చేయాలని తిలక్ వర్మ, రాజంగడ్‌ను కోరారు. హైదరాబాద్‌లో జరిగే ప్లేఆఫ్స్‌కు వస్తానని, ముంబయి టీమ్‌ను సపోర్ట్ చేస్తానని తెలిపారు. వాంఖేడే స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో ముంబై ఇండియన్స్ పోరుకు రెడీ అవుతోంది. కింగ్డమ్ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్ టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీగా రూపొందిస్తున్నారు. కింగ్డమ్ సినిమా ఈ నెల 30న ఈ సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా మీద ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి.


రెజీనా నయా లుక్

# '23' ట్రైలర్ లాంచ్

మల్లేశం, 8 ఎ.ఎం. మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుంచి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ 23తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే సంచలనం సృష్టించింది. ఈ సినిమాని స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. సినిమా మే 16న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. తాజాగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. హీరో ప్రియదర్శి, ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ లిరిసిస్ట్ చంద్రబోస్ చీఫ్ గెస్టులుగా హాజరైన ఈ వేడుక గ్రాండ్‌గా జరిగింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ లిరిసిస్ట్ చంద్రబోస్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ వేడుకలో అందరూ కూడా మనసు అంతరాళంలో నుంచి మాట్లాడినట్టుగా అనిపించింది. డైరెక్టర్ రాజ్ వజ్ర సంకల్పంతో సినిమా తీస్తారు. నిలువెత్తు నిజాయితీ ఉన్న డైరెక్టర్ ఆయన. ఆయనలోని నిజాయితీ 23 సినిమాలో పనిచేసిన నటీనటులు టెక్నీషియన్స్ అందరిలోకి ప్రవహించి అందరూ కూడా చాలా నిజాయితీగా ఈ సినిమాకి పనిచేశారు. ఈ సినిమా కోసం పాటలు రాయడానికి సినిమాని చూడటం జరిగింది. సినిమా చూసిన తర్వాత దీనికి పాటలు రాయడం కంటే ఇంత మంచి సినిమాని ఆడియన్స్‌లోకి ఎలా తీసుకెళ్లాలి, ఎలా రిలీజ్ చేయాలనే ఆలోచన ఎక్కువైంది. సృజనాత్మకతకి పెద్దపీట వేసే దర్శకుడు రాజ్. ఈ సినిమాలో మంచి సాహిత్యం రాసే అవకాశం దొరికింది. ఈ సినిమాలో నటించిన నటీనటులంతా చాలా సహజంగా పాత్రలలో ఒదిగిపోయారు. అసలు నటిస్తున్నారనే భావనే కలగలేదు. అంతా సహజ సిద్ధంగా ఉంది. ఈ సినిమా చాలా పెద్ద విజయం సాధించబోతుంది. నటనపరంగా మరో స్థాయిలో ఉండబోతుందని నమ్మకం నాకు ఉంది. మల్లేశం సినిమా ప్రియదర్శికి ఎలా నటుడిగా జన్మనిచ్చిందో ఈ సినిమా కూడా ఇందులో నటించిన నటీనటులందరికీ కొత్త జన్మ ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాలో మూడు పాటలు రాసే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ రాజ్‌కి మరొకసారి ధన్యవాదాలు అన్నారు. హీరో ప్రియదర్శి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఐదేళ్ల క్రితం ఇదే వేదిక మీద మల్లేశం ప్రి రిలీజ్ ఈవెంట్ చేశాం. ఈ వేడుకకు నన్ను ఇన్వైట్ చేసిన రాజ్‌కి థాంక్యూ. నా కెరీర్‌కి కొత్త ఊపిరినిచ్చిన వ్యక్తి రాజ్. ఆ కృతజ్ఞతతో ఈ వేడుకకి రావడం జరిగింది. నాకు మల్లేశం లాంటి మంచి సినిమానిచ్చిన రాజ్‌కి ఈ వేదిక మీద హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. 23 సినిమా కథ నాకు తెలుసు. ఈ కథని చేయమని రాజ్ నా దగ్గరికి వచ్చారు. కొన్ని వేరే ప్రాజెక్ట్స్ వల్ల నేను చేయడం కుదరలేదు. చాలా గొప్ప సినిమా ఇది. ఇలాంటి గొప్ప ఆలోచన, కథతో ప్రేక్షకులు ముందుకు వస్తున్న రాజ్‌ని చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. చరిత్రలో ఇలాంటి ప్రశ్నలు అడగడం చాలా అవసరం. రాజుగారు లాంటి డైరెక్టర్ ప్రొడ్యూసర్ ఉండడం తెలుగు సినిమా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. డైరెక్టర్ రాజ్ రాచకొండ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. చాలా స్ట్రాంగ్ టెక్నికల్ టీంతో చేసిన సినిమా 23. మార్క్ మ్యూజిక్ చేశారు. చంద్రబోస్, ఇండస్, రెహమాన్ లాంటి రచయితలు సినిమాకి పాటలు రాశారు. కార్తీక్, చిన్మయి, రమ్య బెహరా, కైలాష్ ఖేర్ లాంటి ప్రముఖ సింగర్స్ పాటలు పాడారు. చిన్న సినిమాల్లో ఇది చాలా పెద్ద సినిమా. థియేటర్ కోసం చాలా శ్రద్ధ తీసుకుని టెక్నికల్‌గా చాలా ఫోకస్‌తో చేసిన సినిమా ఇది. ఇది థియేటర్‌కి పర్ఫెక్ట్ సినిమా. దయచేసి ఈ సినిమాని థియేటర్స్‌లో చూడండి. అక్కడ చూస్తే ఓటిటిలో కూడా ఎంకరేజ్మెంట్ ఉంటుంది. ఇలాంటి సినిమాలు థియేటర్స్‌లో ఆడితే థియేటర్స్ కల్చర్ బావుంటుంది. ఇక్కడ పని చేసిన అందరూ కూడా ఫ్యూచర్‌లో పెద్ద సినిమాలకి వర్క్ చేస్తారు. ఇలాంటి సినిమాలుని ప్రభుత్వాలు కూడా ఎంకరేజ్ చేయాలని రిక్వెస్ట్ చేశాను. కమర్షియల్ క్యాలి క్యులేషన్స్‌తో చేసిన సినిమా కాదిది. ఇలాంటి సినిమాలను మీడియా కూడా కాస్త ప్రోత్సహించాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాకి అందరి సహకారం ఉండాలని కోరుతున్నాను అన్నారు. తన్మై మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. నా తొలి సినిమాకే చంద్రబోస్ లిరిక్స్ రాయడం గొప్ప ఆనందాన్నిచ్చింది. ఇందులో ప్రతిపాట మాజర్నీని తెలియ జేస్తుంది. అంత బ్యూటిఫుల్‌గా లిరిక్స్ రాసిన చంద్రబాబుకి ధన్యవాదాలు.



# ఇండస్ట్రీలో తమన్నా రెండు దశాబ్దాలు పూర్తి..

మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు దాటింది. అయినా కూడా జోరు తగ్గడం లేదు. ఇప్పటి వరకు మిల్కీ బ్యూటీ తమన్నా వరుస సినిమాలతో బిజీ బిజీగానే ఉంది. కొన్నాళ్ల క్రితం మిల్కీ బ్యూటీ తమన్నా పనైపోయింది అంటూ కొందరు కామెంట్ చేశారు. ఆ సమయంలోనే తమన్నా సినిమాలకు గుడ్ బై చెబుతుందేమో అని అంతా అనుకున్నారు. కానీ ఆమె పట్టుదలతో సినిమాల్లో కొనసాగింది. ఆ సమయంలో కాస్త ఆఫర్లు తగ్గినా కూడా వెబ్ సిరీస్‌లు, ఐటెం సాంగ్స్‌తో కెరీర్‌ను నిలబెట్టుకుంది. ఇప్పుడు మరోసారి తమన్నా కెరీర్ పీక్స్‌లో ఉంది. హిందీ, తెలుగు భాషల్లోనే కాకుండా ఇతర భాషల్లో కూడా వరుస సినిమాలు చేస్తోంది. ఇటీవల ఈమె ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో లేడీ అఘోరి పాత్రలో నటించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. శివశక్తి పాత్రతో ఓదెల సినిమాలో అద్భుతమైన నటన కనబర్చిన తమన్నా మరోసారి తన నట విశ్వరూపం చూపించింది. తెలుగులో చాలా రోజుల తర్వాత తమన్నా చేసిన ఓదెల 2 నిరాశ పరచింది. అయినా కూడా ఆమె మరిన్ని సినిమాల్లో నటించేందుకు ఆ సినిమా బూస్ట్‌గా నిలిచింది అనడంలో సందేహం లేదు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా కాలం అయినా ఇప్పటికీ ఆమెకు ఉన్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు అనడంలో సందేహం లేదు. సోషల్ మీడియాలోనూ ఆమె ఫాలోయింగ్ అదే స్థాయిలో ఉంది.ఇన్‌స్టాగ్రామ్‌లో తమన్నాకి దాదాపుగా మూడు కోట్ల మంది ఫాలోవర్స్ ఉంటారు. వారిని ఎంటర్‌టైన్ చేసేందుకు గాను అందాల ఆరబోత ఫోటోలతో రెగ్యులర్‌గా రెచ్చి పోతూనే ఉంటుంది. తాజాగా మరోసారి మిల్కీ బ్యూటీ రెడ్ డ్రెస్‌లో తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. సాధారణంగా హీరోయిన్స్ రెడ్ డ్రెస్‌లో చాలా అందంగా కనిపిస్తూ ఉంటారు. తమన్నా ఈ ఫోటోల్లో మరింత అందంగా కనిపిస్తుంది అంటూ అభిమానులు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మిల్కీ బ్యూటీ తమన్నా షేర్ చేసిన ఈ ఫోటోలు ఆమెపై అభిమానంను మరింత పెంచే విధంగా ఉన్నాయని, ఈమె ఇండస్ట్రీలో అడుగు పెట్టి 20ఏళ్లు అయిందంటే నమ్మశక్యంగా లేదని కొందరు అంటున్నారు. ఈ ఏడాది ఇప్పటికే ఓదెల 2, రైడ్ 2 సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన తమన్నా మరో రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలున్నాయి. కేవలం హీరోయిన్‌గానే నటిస్తాను అనే పట్టింపు లేకుండా వచ్చిన ప్రతి ఒక్క ఆఫర్‌ను ఈ అమ్మడు స్వాధీనం చేసుకుంటూ దూసుకుపోతుంది.



# మొక్కల సంరక్షణకు..

ఎంతో మంది మొక్కలు పెంచుకుంటారు. వాటిని ప్రాణం కంటే ఎక్కువగా చూసుకుంటారు. అలాంటిది ఒక్కోసారి రోజుల తరబడి ఇంట్లో లేనప్పుడో లేదంటే సమయం దొరక్క పోవడం వల్లనో వాటి సంరక్షణ విషయంలో శ్రద్ధ చూపక పోవచ్చు. దీనివల్ల అవి వాడిపోతుంటాయి. అయితే అలాంటి వాటికి తిరిగి జీవం పోయాలంటే కొన్ని ఇంటి చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. బియ్యం కడిగిన నీళ్లతో అందాన్ని సంరక్షించుకోవచ్చున్న సంగతి తెలిసిందే! అయితే ఇవే నీటితో మొక్కల్ని తిరిగి పునరుత్తేజితం చేయచ్చంటున్నారు నిపుణులు. ఈ బియ్యం కడిగిన నీటిని ఒక స్ప్రే బాటిల్లో నింపు కొని.. రోజుకోసారి మొక్కలపై, వాటి మొదళ్లపై స్ప్రే చేయాలి. వీటిలో ఉండే స్టార్చ్ మొక్కలకు దివ్యౌషధంలా పనిచేసి వాటికి తిరిగి జీవం పోస్తుంది. వాడిపోయిన మొక్కల్ని పునరుత్తేజితం చేయడంలో అరటి పండు తొక్కలూ సహాయపడతాయి. తొక్కల్ని చిన్న చిన్న ముక్కలు చేసి ఒక గ్లాస్ జార్లో వేయాలి. అందులో లీటరు నీటిని నింపి రాత్రంతా అలాగే వదిలేయాలి. ఉదయాన్నే నీటిని వడకట్టి స్ప్రే బాటిల్లో నింపుకోవాలి. ఈ నీటిని రోజుకోసారి లేదా రెండుసార్లు చొప్పున మొక్కలు, వాటి మొదళ్లపై స్ప్రే చేస్తే సత్ఫలితాలుంటాయి. వీటిలోని పొటాషియం మొక్కల్ని తిరిగి పునరుత్తేజితం చేయడంలో సహకరిస్తుంది.

టేబుల్ స్పూన్ చక్కెర కలిపిన నీళ్లు ఒక స్ప్రే బాటిల్లో నింపి.. మొక్కల ఆకులపై కొద్దిగా స్ప్రే చేయాలి. అయితే ఈ మిశ్రమాన్ని మొక్కల మొదళ్లపై స్ప్రే చేయకపోవడమే మంచిది!



ఎందుకంటే ఇందులోని తియ్యదనం వల్ల కీటకాలు మొక్క ఆరోగ్యాన్ని మరింత దెబ్బతీస్తాయ! కాబట్టి కొద్ది మోతాదులో స్ప్రే చేస్తే వాటికి తక్షణ శక్తి అందుతుంది.. అవి పునరుత్తేజితమవుతాయి. మొక్కలకు తగినంత సూర్యరశ్మి అందకపోయినా వాటి ఆకులు పాలిపోయినట్లుగా తయారవుతాయి. కాబట్టి వాటిని సూర్యరశ్మి తగిలే చోట ఉంచితే ఫలితం ఉంటుంది. మొక్కల్లో వాడిపోయిన ఆకుల్ని తొలగించడం మంచిది. ఫలితంగా వాటి ప్రభావం ఇతర ఆకులపై, మొక్కపై పడకుండా ఉంటుంది. ఇలా వాడిపోయిన ఆకులు/పువ్వుల్ని తొలగించడం వల్ల కూడా మొక్కల్ని పునరుత్తేజితం చేయచ్చంటు న్నారు నిపుణులు. కుండీ చిన్నగా ఉండి, కొన్ని మొక్కల వేర్లు ఎక్కువగా విస్తరించడం వల్ల వాటికి తగినంత పోషణ అందకపోవచ్చు. ఇలాంట ప్పుడూ మొక్కలు వాడిపోతుంటాయి. కాబట్టి పాత కుండీని తొలగించి.. కాస్త పెద్దగా ఉంటే కొత్త కుండీలో మొక్కను తిరిగి నాటితే ఫలితం ఉంటుంది. వీటిలో ఉండే క్లోరైడ్, ఫ్లోరైడ్ మొక్కల ఆరోగ్యా నికి ప్రతి ఫలంగా మార తాయి. కాబట్టి ప్రత్యేకించి నిల్వ చేసిన వర్షపు నీరు, క్లోరైడ్/ఫ్లోరైడ్ రహిత

యాపిల్ నీళ్లతో శరీరం డీ- హైడ్రేట్ అవదు. శక్తి పెరుగుతుంది. నీరసం, నిస్సత్తువ ఉండదు.

**చెలి చిట్కా**

# పారాయణ ఫలం!

అమరావతి నుండి బనారసీ దంపతులు పొట్ట చేత పట్టుకుని పిల్లలతో లండన్ మహానగరం చేరారు. అక్కడ భారతీయ వాతావరణాన్ని తలపించే భోజన వసతి గృహాన్ని తెరుద్దామని. రోజులు అనుకూలించాయి. భారతీయుల నెందరినో ఆకర్షించింది ఆ వసతిగృహం. అన్నిటి



కంటే యజమానురాలయిన ఆజీబాయి అందరినీ ఆపేక్షగా చూసుకునేది. మాతృప్రేమను మరల లండన్‌లో భారతీయులు అనుభవించారు ఆమె సమక్షంలో. ఆమె భర్త మరణించాడు. సవతి కొడుకు ఆమె వద్దకు వచ్చి, ఆ ఇంటిని ఖాళీ చేసి పిల్లలతో సహా వెళ్లిపొమ్మన్నాడు. ఆమె అవాక్కయింది. భయపడింది. గతంలో మహారాష్ట్రకు చెందిన రామచంద్ర తుకారాం కాకడే, ఆయన భార్యతో సహా ఆ వసతి గృహంలో కొంత కాలం ఉన్నారు. ఆ సమయంలో ఆమె ప్రప్రథమంగా సాయిబాబా చిత్రాన్ని చూసింది. కాకడే చేసే పూజలో ఆమె కూడా పాల్గొనేది. ప్రసాదాలను ఆమె స్వయంగా చేసి ఇచ్చేది. ఆయన చదివే పారాయణ గ్రంథం, సాయి పటం ఇచ్చి పూజా విధానం తెలిపాడు. ఇక ఆమె సాయి భక్తురాలైంది. రోజూ సాయి సచ్చరిత్రను పారాయణం చేసేది. ఇక ఆమెకు తోడు నీడ సాయిబాబాయే అని గ్రహించింది. సాయి మహాసమాధి చెంది 42 సంవత్సరాలు అయింది. లండన్ మహానగరంలో తనకు తన పిల్లలకు నిలువ నీడ లేదని గ్రహించి, ఉన్న అతి కొద్ది ఆస్తిని అమ్మివేసి భారతదేశం వచ్చేద్దామను కున్నది. ఆ రోజు జూలై 7, 1961 సంవత్సరం. ఎవరో ఒక పెద్ద మనిషి వచ్చి 'వసతి గృహ వ్యాపారం చేయాలని ఉన్నదా?' అని ప్రశ్నించాడు. ఆమె ఆశ్చర్యపోయింది. అది తనకు గొంతెమ్మ కోర్కె అని తెలుసుకున్నది. ఆయన తనకు తెలిసిన ఒక వసతి గృహం అమ్మకానికున్నదని, అమ్మువారు తనకు తెలుసునని, ఇష్టమైతే సులభ వాయిదాల మీద చెల్లించటానికి తాను ఏర్పాటు చేస్తానని చెప్పాడు. ఆమె సరే అన్నది. అతను అన్ని ఏర్పాట్లు చేశాడు. ఆ తరువాత ఎప్పుడూ అతను కనపడలేదు. తిరిగి లండన్ మహానగరంలో నిలదొక్కుకు నేటట్లు చేశాడా మహానుభావుడు. ఆ మహనీయుడు ఎవరో కాదని, సాయిబాబాయే అని ఆమె గట్టి నమ్మకం. ఎవరు కాదన గలరు. ఆమె జీవితాంతం సాయి సచ్చరిత్ర పారాయణం చేసి తరించింది. ప్రతిఫలం ఆశించ కుండా చేసే పారాయణ, పూజలు తప్పక అక్కరకు వస్తాయి. మనం కూడా నిత్యం సాయి సచ్చరిత్ర పారాయణ చేద్దాం!

**- ఎం.పి.సాయినాథ్**

# కోడలిలో కూతుర్ని చూడండి!

**వ్యథ**

**మా రోజుల్లో కోడళ్లు అత్తలకు భయపడేవారు. ఇప్పుడు కోడళ్లకు అత్తలు భయపడవలసివస్తోంది. నేను అప్పుడు మా అత్తకు భయపడ్డాను. ఆమె వేధింపులు భరించలేక సతమతం అయ్యాను. అయితే మా అమ్మ, నాన్న ఇతర పెద్దల మాట విని సర్దుకుని సంసారం చేశాను. ఉన్న కొద్ది పొలం పనులు చేసుకుంటూ, పశువులను మేపుకుంటూ పాలు అమ్ముకుని బ్రతుకు సాగించాము. ఉన్నదానితో కష్టపడి ఉన్న ఒక కొడుకుని చదివించి ప్రయోజకుడిని చేశాము. మా అబ్బాయి పేరున్న కాలేజీలో ఎం.బి.ఎ చదివి ఒక పెద్ద కంపెనీలో మేనేజరుగా పనిచేస్తున్నాడు. బాగా చదువుకున్న ఒక పేదింటి అమ్మాయిని కోడలుగా తెచ్చుకున్నాము. ఆమె ఒక కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పని చేస్తున్నది.మా అబ్బాయికి నెలకు లక్షా ఇరవైవేలు, కోడలుకు లక్షరూపాయలు జీతం వస్తోంది. ఇద్దరు బెంగుళూరులోనే ఉద్యోగం చేస్తున్నారు. అందరు కలసి ఉందామని భావించి ఊరిలో ఉన్న పొలం అమ్మేసి బెంగుళూరులోనే ఉద్యోగం చేస్తున్నారు. అందరు కలసి ఉందామని భావించి ఊరిలో ఉన్న పొలం అమ్మేసి బెంగుళూరులో స్థలం కొని ఇల్లు కట్టుకున్నాము. మా అబ్బాయికి పెళ్లయి మూడేళ్లు అయింది. ఏడాది క్రితం వారికి ఒక బాబు పుట్టాడు. దానితో మా కోడలు కంపెనీవారి అనుమతి తీసుకుని వర్క్‌ఫ్రం హోం చేస్తోంది. ఇంటిలో ఒక పని కూడా చేయదు. ఏ విషయము పట్టించుకోదు. ఉదయం ఆలస్యంగా నిద్రలేచి స్నానం, టిఫిన్ ముగించుకుని తన గదిలోకి వెళ్లి కంప్యూటర్ ముందు కూర్చుంటుంది. కనీసం బిడ్డకు పాలు కూడా ఇవ్వదు. వాడికి నాన్నమ్మను అయిన నేనే తల్లిపాత్ర పోషిస్తున్నాను. తల్లిపాలు ఇవ్వనందున డబ్బాపాలు పడుతున్నాను. బిడ్డకు పాలు ఇస్తే అందం చెడిపోతుందని ఆపేసింది. అడపాదడపా ఇంటిపనిలో సాయం చేయడం మానేసింది. ఏదైనా సలహా ఇస్తే తిరగబడి సమాధానం చెపుతుంది. ఆమె దృష్టిలో నేను ఒక పనిమనిషిని మాత్రమే. మా అబ్బాయికి కూడా తగిన గౌరవం ఇవ్వదు. వారం క్రితం వారిద్దరి మధ్య మాటామాటా పెరిగింది. మా అబ్బాయి కోపంతో చెంప మీద ఒక దెబ్బ కొట్టాడు. దీనితో ఆమె తిరగబడి తీవ్రంగా హెచ్చరించింది. మొదటిసారి కాబట్టి క్షమిస్తున్నానని, మరొకసారి చేయి చేసుకుంటే కేసుపెట్టి విడాకులు తీసుకుంటానని భయపెట్టింది. ఈ నేపథ్యంలో ఆమెను దారిలో పెట్టే మార్గం చెప్పండి.**

**- ఒక సోదరి, బెంగుళూరు**





ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

అమ్మా! ఇప్పుడు సమాజంలో ఇలాంటి సమస్యలు తరచూ వినిపిస్తున్నాయి. మీలాగే కోడళ్లు తమ మాట వినడం లేదని చాలామంది అత్తలు ఆరోపణలు చేస్తున్నారు. కొందరు కోడళ్ల అహంకారపూరితంగా ప్రవర్తిస్తుండవచ్చు. అయితే కోడళ్లు అందరూ అలా ఉన్నారనడం నిజం కాదు. ఇప్పటి అత్త ఒకప్పటి కోడలే కదా! ఆ రోజు అత్త ఎలా ఉండాలి. ఎలా ఉండకూడదు అని భావించారో ఇప్పుడు, అలా ప్రవర్తించడానికి ప్రయత్నం చేస్తే సగం సమస్యలు తగ్గిపోతాయి. కోడలు అంటే పనిమనిషి కాదు. ఇంటికి వెలుగు, వంశాన్ని ఉద్ధరించే వ్యక్తి అన్నది గుర్తించాలి. ఇప్పటి కోడళ్లలో ఎక్కువ మంది తీరికలేని ఉద్యోగాలు చేస్తున్నారు. స్నేహసంబంధాలు, కుటుంబ సంబంధాలకు దూరం అవుతున్నారు. కొంతమంది అయితే దాంపత్య సుఖాలు అనుభవించలేని స్థితిలో ఉన్నారు. దీనితో తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై విసుగు, కోపం, అసహనం ప్రదర్శి స్తున్నారు. కాబట్టి ఆధునిక అత్తలు కోడళ్లపట్ల 'సహానుభూతి'తో ఆలోచించాలి. కోడలిలో కూతురిని చూడాలి. మీ కూతురు అయితే మీరు ఎలా ఆదరిస్తారో అలాగే కోడలిని ఆదరించడం అలవాటు చేసుకోండి. ఒకసారి అందరు కలసి కుటుంబ కౌన్సిలింగ్ తీసుకోండి. సహనం సర్దుబాటు అల వర్చుకోండి.

# దాహం తీర్చే చెరకురసం

ఎండా కాలంలో వీధి చివర, బేకరీల్లో, ఫుడ్‌కోర్టుల్లో కనిపించడమే కాక, ఇంటి ముందుకూ వచ్చేస్తాయి చెరకురసం బండ్లు. అందరూ ఇష్టంగా తాగే చెరకురసంతో తాత్కాలిక శక్తి మాత్రమే లభిస్తుందనుకుంటే పొరబడినట్లే అదనంగా దీని ద్వారా మరెన్నో లాభాలూ ఉన్నాయంటారు. పోషకాహార నిపుణులు. ఈ పానీయంలోని సహజ చెక్కెరలు అలసిన శరీరాన్ని చురుగ్గా మార్చే ఇంధనంలా పనిచేస్తాయి. దీని ద్వారా లభించే విటమిన్‌సితో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇక, ఎ విటమిన్ కణాల వృద్ధికీ కంటిచూపును మెరుగుపర్చేందుకూ తోడ్పడితే, బి కాంప్లెక్స్ విటమిన్లు శరీరం చురుగ్గా పని చేసేలా చూస్తాయి. అదే విధంగా కాల్షియం, మెగ్నీషియం ఇనుము, పొటాషియం వంటి ఖనిజాలు ఎముకలు దంతాల ఆరోగ్యానికీ, కండర వృద్ధికీ దోహదపడతాయి. చెరకు రసంలోని సోడియం శరీరంలో ఫ్లూయిడ్లు సమతూకంలో ఉండేలా చూస్తుంది. ఇందులోని పీచు జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. దీని ద్వారా శరీరానికి అందే ఇనుముతో ఎర్ర రక్తకణాల వృద్ధి జరిగి, అలసట, నిస్సత్తువ దూరం అవుతుంది. చల్లగా, తియ్యగా ఉండే చెరకురసం మెదడుకీ సాంత్వన అందించి, ఆందోళననూ తగ్గిస్తుంది. తయారీ



దారులు ఇవన్నీ గుర్తించే, ఇప్పుడు అందులోనే బోలెడన్నీ రకాలను తీసుకొచ్చేస్తూ.. ఈ పానీయం రుచిని పెంచేస్తున్నారు. చెరకురసం అనగానే.. బండిమీద అప్పటికప్పుడు తయారు చేసి ఇస్తారు. దాని రుచిలో ఏమాత్రం తేడా ఉండదు. కానీ ప్పుడేమో ఎందులోనైనా రకరకాల ఫ్లేవర్లు. చెరకురసం కూడా నిమ్మ ద్రాక్ష, పుదీనా, అల్లం, పైనాపిల్, స్ట్రాబెర్రీ, మామిడి, యాపిల్.. ఇలా కోరుకున్న రుచుల్లో, ఆయా రంగుల్లో దొరుకుతోంది. ఇవన్నీ కూడా జ్యూస్‌ల మాదిరి, ఎప్పుడు కావాలంటే అప్పుడు తాగేలా వచ్చేస్తూ నోరూరిస్తున్నాయి. బయట నుంచి కాకుండా ఇంట్లోనే చెరకురసం స్వయంగా చేసుకునే తాగాలనుకునేవారి కోసం ఆ ముక్కలు కూడా విడిగా దొరుకుతున్నాయి. అంతేనా సులువుగా నీళ్లలో కలుపుకుని తాగేలా పొడి కూడా అందుబాటులో ఉంది. దీంతో పాటు స్క్వాష్ తరహాలో జ్యూస్ కూడా వచ్చిందిప్పుడు. గ్లాసు చల్లని నీటిలో జ్యూస్‌ను నాలుగైదు టేబుల్ స్పూన్లు కలిపితే అప్పటికప్పుడు కమ్మని చెరకు రసం రెడీఅయినట్లే దీంతో పాప్సికిల్స్, ఐస్‌క్రీమ్, సార్బెట్.. వంటివి చేస్తున్నారు. కాబట్టి.. ఇందులోనూ నచ్చిన రకాలను ట్రై చేయొచ్చు.





కేంద్రమంత్రి జితేంద్రసింగ్, ఇస్రో ఛైర్మన్ నారాయణన్‌లతో అంతరిక్ష శాస్త్రవేత్తలు

## భవిష్యత్ అంతరిక్ష ప్రయోగాలపై ఇస్రో సమావేశాలు

**శ్రీహరికోట (తడ), మే 7 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ త్వరలో చేపట్టనున్న కీలక రాకెట్ల ప్రయోగాలపై ఇస్రో ఛైర్మన్ నారాయణన్, శాస్త్రవేత్తలు కేంద్ర అంతరిక్ష శాఖమంత్రి జితేంద్రసింగ్‌తో సమావేశమయ్యారు. భవిష్యత్‌లో జరిగే మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్ మీద మళ్లీ దృష్టి కేంద్రీకరించారు. భారత వ్యోమగాముల సహకారం, ప్రపంచ అంతరిక్ష పరిశోధనలో భారత్‌కు పెరుగుతున్న పాత్ర, ప్రధాని నరేంద్రమోడీ దార్శనికత గురించి ఈ సమావేశంలో త్వరలో శ్రీహరికోట నుంచి చేపట్టనున్న వివిధ రాకెట్ల ప్రయోగాల గురించి కూడా మాట్లాడారు. ఇస్రో ఉపగ్రహాల వలన దేశ రక్షణకు ఏ మాత్రం ఉపయోగపడతాయన్న దాని మీద చర్చించారు. అంతరిక్ష పరిశోధనలో భారతదేశాన్ని భాగస్వామిగా నిలబెట్టడం కోసం బుధవారం నుంచి మూడురోజులు పాటు అంతర్జాతీయ ఆస్ట్రోనాటికల్ ఫెడరేషన్‌తో పాటు గ్లోబల్ స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు ఇస్రో పెద్దలు పేర్కొన్నారు. గత డిసెంబర్‌లో పిఎస్ఎల్‌వి రాకెట్ ద్వారా రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలను ప్రయోగించి విజయవంతమైన తర్వాత మళ్లీ స్పేడెక్స్-2ని ఇస్రో ప్రారంభిస్తుందని చెప్పారు. గగన్‌యాన్ ప్రాజెక్టు గురించి వివరిస్తూ 2027 మొదట్లో ఈ ప్రయోగం ఉంటుందని, 400 కిలోమీటర్ల దూరంలోని ఎర్త్ ఆర్బిట్‌లోకి వ్యోమగాములను తీసుకెళ్లి సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చే బృహత్తర కార్యక్రమంగా చెప్పారు. ఈ కార్యక్రమం పదేపదే వాయిదా పడుతోంది. అయితే ఇప్పటికి 90 శాతం పనులు పూర్తయ్యాయని, ఎప్పటికప్పుడు సాంకేతికతను అభివృద్ధి చేసుకుంటూ గగన్‌యాన్‌కు సిద్ధపడుతున్నట్లు ఇస్రో వర్గాలు వెల్లడించాయి.

## చర్లపల్లి-బరంపురం మధ్య వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మే 7,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల నుంచి ఒరిస్సాలోని బరంపురం మధ్య వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. చర్లపల్లి నుంచి బరంపురం వెళ్లే నెంబర్ 07027ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 9నుంచి జూన్ 27వరకు ప్రతి శుక్రవారం రాత్రి 8.15గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి, శనివారం మధ్యాహ్నం 2.15గంటలకు బరంపురం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బరంపురం నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07028ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 10నుంచి జూన్ 28వరకు ప్రతి శనివారం సాయంత్రం 4.45గంటలకు బరంపురం నుంచి బయలుదేరి ఆదివారం ఉదయం 11-35గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. మార్గమధ్యలో ఈ రైళ్ల తెలుగు రాష్ట్రాల్లో నల్గొండ, మిర్యాలగూడ, నత్తైనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, యలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం, నౌపాడ, పలస, సోంపేట, ఇచ్ఛాపురం స్టేషన్లలో నిలుస్తాయి.

# 'యుద్ధం వస్తే ఇలా చేయాలి'

- విజయవంతంగా ఆపరేషన్ అభ్యాస్
- సివిల్ డిఫెన్స్ సామాజిక బాధ్యతలను నిర్వహించింది
- డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా





రైల్వేలో నిర్వహించిన మాక్ డ్రిల్

**గుంతకల్లు రైల్వే,మే 7,ప్రభాతవార్త**

పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్-పాక్‌ల మధ్య ఏర్పడిన ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్రప్రభుత్వం ఆదేశాల మేరకు తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే, తూర్పు తీర రైల్వే జోన్‌లలో యుద్ధం వస్తే సామాన్య ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై సివిల్ డిఫెన్స్ సామాజిక బాధ్యతలతో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేసే క్రమం మాక్ డ్రిల్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించింది. సమాజంలో ప్రకృతి వైపరీత్యాలు, పౌర విపత్తులు సంభవించిన సమయంలో పౌరుల ప్రాణాలను రక్షించడం సామాజిక బాధ్యత అని గుంతకల్లు డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్, సీనియర్ డిఇఇటిఆర్‌డి సుదర్శన్‌రెడ్డిలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్, గుంతకల్లు, నాందేడ్, తూర్పు తీర రైల్వే జోన్ పరిధిలోని విశాఖపట్నం రైల్వే స్టేషన్ ప్రాంగణాలలో సివిల్ డిఫెన్స్‌కు చెందిన వందలాది మంది వాలింటర్లు ఆయా రైల్వే స్టేషన్ ప్రాంగణాల ఎదుట నిర్ణీత సమయంలో మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైమానిక దాడులు జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో 12సివిల్ డిఫెన్స్ అధికారులు యుద్ధం వస్తే వ్యవహరించవలసిన విధి విధానాలపై దిశానిర్దేశం చేశారు. యుద్ధసైరన్ మ్రోగగానే ప్రజలు బహిరంగ ప్రదేశాల నుంచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని, ప్రభుత్వ సమాచారం నిమిత్తం టీవీ, రేడియో యాప్‌లను ఎప్పటికప్పుడు వినియోగించుకోవాలని ఇళ్లలో ఉన్నవారు ఎలక్ట్రానిక్ పరికరాలు, లైట్లు, గ్యాస్ స్టవ్‌లను ఆఫ్ చేసి ఉంచాలని యుద్ధం తరహా అత్యవసర పరిస్థితులను సృష్టించి పోలీసులు, పారా మిలటరీ బలగాల పనితీరును మాక్ డ్రిల్‌లో పరిశీలించి తగు జాగ్రత్తలు, అవగాహన కల్పించారు. యుద్ధం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సివిల్ డిఫెన్స్ వాలింటర్లు ప్రదర్శించిన ప్రదర్శనలు, కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

కార్యక్రమంలో సివిల్ డిఫెన్స్ జోనల్ కంట్రోలర్ ఉదయనాథ్ కోట్ల, స్థానిక ఎమర్జెన్సీ అధికారి సుదర్శన్‌రెడ్డి, సీనియర్ సివిల్ డిఫెన్స్ ఇన్‌స్పెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయా రైల్వే స్టేషన్‌ల మేనేజర్‌లు అధిక సంఖ్యలో వివిధ విభాగాల సిబ్బంది, విద్యార్థులు, స్కౌట్స్‌గైడ్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎపి ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ మార్గదర్శకాలు జారీ

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0,2024-29 మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. 4.2 లక్షల కోట్ల ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి ఉద్దేశంగా ఏపీలో ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ రూపకల్పన చేశారు. ఈ రంగంలో 10 బిలియన్ యూఎస్ డాలర్ల విలువైన పెట్టుబడులు ఆకర్షించాలని నిర్ణయించారు.దీని వలన పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలువిశాఖ, తిరుపతి , నెల్లూరు, కడప, అనంతపురంలలో ఎలక్ట్రానిక్ మాన్యు ఫ్యాక్చరింగ్ క్లస్టర్స్ ఉత్పత్తికి అనువుగా ఉన్నట్టు అధికారులు స్పష్టం చేశారు.నైపుణ్యమున్న మానవ వనరులు, అనుకూలమైన ప్రభుత్వ విధానాలు ఈ రంగంలో పెట్టుబడులకు అనుకూలమని వెల్లడించారు. ఏపీలోని లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌తో పాటు విశాఖ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఎలక్ట్రానిక్స్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు అనువుగా ఉన్నట్టు తెలిపారు. ఈ రంగంలో వచ్చే పెట్టుబడులు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను ఆకర్షించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. కేటగిరీల వారీగా ఈ రంగంలో పెట్టుబడుల ఆధారంగా ప్రోత్సాహకాలు ప్రకటిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. అన్ని కేటగిరీల ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లకు వంద శాతం స్టాంపు డ్యూటీ మినహాయింపు ఇచ్చారు. కల్పించిన ఉద్యోగాల ఆధారంగా ఒక్కో ఉద్యోగికి నెలకు 4 వేల నుంచి 6 వేల వరకూ ఐదేళ్ల పాటు ప్రోత్సాహకం ఇవ్వనున్నారు. అన్ని కేటగిరీల్లోని ఎలక్ట్రానిక్ పరిశ్రమలకు ఐదేళ్ల పాటు యూనిట్ విద్యుత్‌ను రూ.1కే సరఫరా చేయాలని నిర్ణయించారు. కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వ శాఖ మంజూరు చేసిన ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్‌ను కడప జిల్లా కొప్పర్తిలో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. వైఎస్ఆర్ ఈఎంసీగా దీన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 380.5 కోట్ల రూపాయలను బుధవారం మంజూరు చేసింది. ఈ క్లస్టర్ ఏర్పాటు కోసం కేంద్ర ఐటీ శాఖ ఇప్పటికే అనుమతులు మంజూరు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ క్లస్టర్ ను ఏర్పాటు చేయనున్నాయి. అలాగే కొప్పర్తిలోని ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌కు పెట్టుబడులు ఆహ్వానించేలా ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. గ్రీన్ కేటగిరీలోని ఎలక్ట్రానిక్ పరిశ్రమలకు తనిఖీలు ఉండవని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆరెంజ్, రెడ్ కేటగిరీకి ఇది వర్తించదని పరిశ్రమల శాఖ వెల్లడించింది. భూమి లీజును 33 ఏళ్ల నుంచి 99 ఏళ్లకు పొడిగించుకునే అవకాశం కల్పించటంతో పాటు అవసరమైతే భూమిని కొనుగోలు చేసేందుకూ వీలుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. మరోవైపు వంద శాతం స్టాంపు డ్యూటీ రీయింబర్స్‌మెంట్ కల్పించాలని నిర్ణయించినట్టు ప్రభుత్వం తెలిపింది. 20 శాతం మేర పెట్టుబడి రాయితీ కూడా ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌లో ఉంటుందని స్పష్టం చేసింది. 250 కోట్లకు మించి పెట్టుబడులు పెట్టే మొబైల్ ఉత్పత్తి పరిశ్రమలకు మెగా స్టేటస్ ఇస్తామన్నారు.


## ఉగ్రవాదులకు తగిన గుణపాఠం ఆపరేషన్ సిందూర

### మంత్రి నారా లోకేశ్

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆపరేషన్ సిందూర పేరిట నిర్వహించిన పాకిస్తాన్ ఉగ్రవాద మూకలపై జరిగిన దాడులపై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు.పాకిస్థాన్ అండ చూసుకుని చెలరేగిపోతున్న ఉగ్రమూకలను మట్టుబెట్టడమే లక్ష్యంగా మట్టుబెట్టింది. భారత సైన్యం తొలి అడుగేసింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా అర్ధరాత్రి వేళ దాయాది దేశంలోని 9 ఉగ్రస్థావరాలపై క్షిపణులతో విరుచుకుపడింది. ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేయడాన్ని హర్షిస్తూ ఎక్స్ వేదికగా 54 సెకన్ల వీడియోను ఆయన పోస్ట్ చేశారు.100 పాకిస్తాన్‌లకు సమాధానం చెప్పే మిసైల్.. ఏప్రధాఆన మంత్రి నారా లోకేష్ అన్నారు.,అమరావతి పునఃప్రారంభోత్సవం సందర్భంగా తన ప్రసంగంలోని కొన్ని మాటలు, నరేంద్ర మోదీ ప్రసంగం, భారత సైన్యం ఉగ్రవాదులపై చేసిన దాడులకు సంబంధించిన దృశ్యాలతో కూడిన 54 సెకన్ల నిడివి గల ఓ వీడియోను ఎక్స్ లో షేర్ చేశారు.

## విజయవాడ విద్యుత్ సౌధ వద్ద సిపిఎం ధర్నా

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ సర్దుబాటు ఛార్జీల భారాలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని, ఆదాని, సెకీ, యాక్సిస్ ఒప్పందాలు రద్దు చేయాలని విజయవాడ గుణదల విద్యుత్ సౌధ వద్ద సీపీఎం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ పాల్గొన్నారు. అదానీ సెకీ ఒప్పందాలు రద్దు చేయాలని అదానీ ఫోటో ఫ్లెక్సీ దగ్ధం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, సిపిఎం నేతలు, కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. కార్యకర్తలను, నేతలను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించడంతో కార్యకర్తలు ప్రతిఘటించారు. పెంచిన విద్యుత్ భారాలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని నినాదాలు చేశారు. విద్యుత్ సౌధ గేటు వద్ద బయటాయించి అవినీతి ఒప్పందాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో కే శ్రీదేవి ,బోయి సత్యాబాబు, బి. రమణ, పి. కృష్ణ, నగర నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



విజయవాడ విద్యుత్తు సౌధ వద్ద ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

# టెన్షన్‌గా ప్లే ఆఫ్ రేస్

## మారుతున్న సమీకరణాలు

## ఆ నాలుగు జట్లకే అవకాశాలు

## పాయింట్ల పట్టికలో అనూహ్య పరిణామాలు



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 18 లీగ్ మ్యాచ్‌లు ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ మెగా క్రికెట్ టోర్నీలో ఇప్పటికే 57 మ్యాచ్ లు పూర్తయ్యాయి. లీగ్ దశలో ఇంకా 14 మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. మరోవైపు ప్లే ఆఫ్ రేస్ జట్లులో టెన్షన్ పుట్టిస్తున్నాయి. ప్లే ఆఫ్ రేస్‌కు చేరుకునేందుకు టీములు పట్టుదలతో సతాత చూపిస్తుండటంతో ఐపీఎల్ లీగ్ దశ మ్యాచ్‌లు ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో 56 మ్యాచ్‌ల తర్వాత, గుజరాత్ టైటాన్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రెండవ స్థానంలో ఉండగా, పంజాబ్‌కింగ్స్, ముంబై ఇండియన్స్ వరుసగా3,4 స్థానాల్లో ఉన్నాయి. మిగిలిన మూడు జట్లు, లక్నో సూపర్ జెయింట్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ కూడా ప్లే ఆఫ్ రేసులో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో క్రికెట్ దిగ్గజాలు ప్లే ఆఫ్ రేస్‌లో ఏ ఏ జట్లు చేరుకునేఅవకాశాలు ఉన్నాయనేదానిపై తర్జన భర్జనలు పడుతున్నారు. ఈ ఏడు జట్లలో ఈసారి ప్లేఆఫ్స్‌లో ఆడే 4 జట్లను అంచనా వేస్తున్నారు. ఈ అంచనాల ప్రకారం ఈసారి గుజరాత్ టైటాన్స్ ప్లే ఆఫ్‌కు చేరుకోవడం ఖాయం. మంచి ప్రదర్శన ఇస్తున్న శుభ్‌మాన్ గిల్ జట్టు మిగతా అన్ని జట్లను అధిగమించి ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటుందని లెక్కలుకడుతున్నారు. అదేవిధంగా, అక్షర్ పటేల్ నేతృత్వంలోని ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కూడాతదుపరిస్థాయికి చేరుకుంటుందని అభిప్రాయపడుతు న్నారు. ఇదే సమయంలో ఈసారి ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు బాగారాణించింది. అందువల్ల లీగ్ దశ ముగిసే సమయానికి ప్లే ఆఫ్స్‌కు కూడా చేరుకుంటుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక శ్రేయాస్ అయ్యర్ నాయకత్వంలోని పంజాబ్ కింగ్స్ జట్టు మంచి ప్రదర్శన చేస్తోంది. అందువల్ల, ఈసారి పంజాబ్‌ను ప్లే ఆఫ్ రౌండ్‌లో కూడా చూడవచ్చని స్పష్టం చేస్తున్నారు. అదేవిధంగా ముంబై ఇండియన్స్ కూడా నాల్గవ జట్టుగా ప్లే ఆఫ్ రౌండ్‌లో కనిపిస్తుంది. హార్దిక్ పాండ్యా నేతృత్వంలోని ముంబై ఇండియన్స్ జట్టు వరుసగా 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. అందువల్ల, మిగిలిన మ్యాచ్‌లలో మంచి ప్రదర్శనతో ముంబై ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. అయితే పాయింట్ల ఇంత వరకూ టాప్‌లో ఉన్న రాయల్ ఛాలెంజర్స్ పరిస్థితి పట్టికలో రెండో స్థానంలోకి దిగజారింది. మిగిలిన జుట్లు పట్టుదలను ప్రదర్శించి పాయింట్ల పట్టికలో పై పైకి చేరుకుంటుండటంతో రాయల్ ఛాలెజర్స్ ప్లే ఆఫ్ రేస్‌లో ఎంత వరకూ నిలబడగలుగుతుందనేదానిపై తర్జన భర్జనలు జరుగుతున్నాయి.

# మహిళల ట్రై సిరీస్ ఫైనల్‌కు భారత్

## దక్షిణాఫ్రికాపై 23 పరుగుల తేడాతో గెలుపు?



**న్యూఢిల్లీ:** వన్డే ట్రై సిరీస్లో భారత మహిళల జట్టు ఫైనల్ కు దూసుకెళ్లింది. ఈ సిరీస్‌లో మూడో విజయాన్ని అందుకొని ఫైనల్ బెర్త్ కన్ఫర్మ్ చేసుకుంది. శ్రీలంక వేదికగా బుధవారం దక్షిణాఫ్రికా మహిళలతో హోరాహోరీగా సాగిన మ్యాచ్ లో 23 పరుగుల తేడాతో విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ జెమీమా రోడ్రిగ్స్ (101 బంతుల్లో 123 పరుగులు, 15 ఫోర్లు, సిక్సర్) మెరుపు సెంచరీకి తోడు బౌలర్లు సమిష్టిగా రాణించడంతో అలవోకంగా గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 337 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్య ఛేదనలో సౌతాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 314 పరుగులకు పరిమితమైంది. 338 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన సౌతాఫ్రికాకు ఆదిలోనే ఎదురు దెబ్బ తగిలింది. లారా గూడాల్ ను 4 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అమన్ జ్యోత్ కౌర్ ఔట్ చేసింది. ఈ దశలో బ్రిట్స్, స్మిత్ రెండో వికెట్ కు 63 పరుగులు జోడించి ఇన్నింగ్స్ ను చక్కదిద్దారు. ఇండియా విజయం ఖాయమన్న దశలో సఫారీ కెప్టెన్ చార్లీ ట్రయాన్ మెరుపులు మెరిపించి కౌర్ సేనను భయపెట్టింది. 43 బంతుల్లోనే 67 పరుగులు చేసి మ్యాచ్ చివరి వరకు పోరాడింది. అయితే కొట్టాల్సిన లక్ష్యం ఎక్కువగా ఉండడంతో విజయానికి 23 పరుగుల దూరంలో ఆగిపోయింది. అంతకు ముందు మొదట బ్యాటింగ్ చేసిన భారత మహిళలు 337 పరుగుల భారీ స్కోర్ చేశారు. ప్రారంభంలోనే రెండు వికెట్లు కోల్పోయినా స్మృతి మందాన, హర్మన్ ప్రీత్ కౌర్ దూకుడుగా బ్యాటింగ్ చేశారు. స్మృతి హాఫ్ సెంచరీ ఔటైన తర్వాత రోడ్రిగ్స్, దీప్తి శర్మ (93) సౌతాఫ్రికా బౌలర్లను దంచి కొట్టారు. దీప్తి 7 పరుగులతో సెంచరీని కోల్పోయింది. ఐదో వికెట్ కు 122 పరుగులు జోడించి జట్టు స్కోర్ ను 337 పరుగులకు చేర్చించారు.



# ఖేలో ఇండియాలో.. మెరిసిన తెలంగాణ

## ఈతలో 3 బంగారు పతకాలు

న్యూఢిల్లీ: ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025 స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ ఈతగాళ్ళు అద్భుతమైన ముద్ర వేశారు. వివిధ విభాగాలలో మూడు బంగారు పతకాలను సాధించారు. పోటీల రెండో రోజున తెలంగాణకు స్విమ్మింగ్‌లో మూడు స్వర్ణాలు సహా సైక్లింగ్‌లో కాంస్యం దక్కింది. బీహార్‌లోని గయా వేదికగా జరుగుతున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో తెలంగాణ ప్లేయర్లు తమ సత్తా చాటి పసిడి పతకాలతో అదరగొట్టారు. పురుషుల 400 మీటర్ల వ్యక్తిగత మెడ్లె ఈవెంట్‌లో రాష్ట్ర యువ స్విమ్మర్ వర్షిత్ ధూలిపూడి 4:38:39 సెకన్ల టైమింగ్‌తో స్వర్ణం కైవసం చేసుకున్నాడు. పురుషుల 100మీటర్ల బ్యాక్ స్ట్రోక్ ఈవెంట్‌లో మైలారి సుహాస్ ప్రీతమ్ 58.73 సెకన్ల టైమింగ్‌తో పసిడి దక్కించుకున్నాడు. ఇక మహిళల 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో సాగి శ్రీనిత్య 1:06:36 సెకన్ల టైమింగ్‌తో స్వర్ణం ఖాతాలో వేసుకుంది. 1కిలోమీటర్ ట్రాక్ సైక్లింగ్ ఈవెంట్‌లో సాయిచరణ్ యాదవ్ (1:09:56సెకన్ల టైమింగ్) మూడో స్థానంతో కాంస్యం కైవసం చేసుకున్నాడు. మొత్తంగా నాలుగు పతకాలతో తెలంగాణ ప్రస్తుతం నాలుగో స్థానంలో కొనసాగుతున్నది. ఇక రాజస్థాన్‌కు చెందిన మయాంక్ చౌదరి తన రెండవ బంగారు పతకాన్ని సాధించాడు. బాలుర 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో టైటిల్‌ను గెలుచుకున్నాడు. అంతకు ముందు రోజు అగ్రస్థానంలో నిలిచిన రాజస్థాన్ మిక్స్‌డ్ జట్టులో అతను కూడా ఉన్నాడు.
మయాంక్ 239.2 పాయింట్లు సాధించి చండీగఢ్‌కు చెందిన ధైర్య ప్రషార్ (235.3) కంటే సులభంగా గెలిచాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన యుగ్ ప్రతాప్ సింగ్ రాథోడ్ 214.8 స్కోరుతో కాంస్యం గెలుచుకున్నాడు. కాగా బాలికల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్ల ఈవెంట్‌లో మహారాష్ట్రకు చెందిన ప్రాచి గైక్వాడ్ కర్ణాటకకు చెందిన తిలోత్తమ సేన్‌ను ఓడించింది. తన రెండవ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో పాల్గొన్న ప్రాచి, మునుపటి ఎడిషన్‌లో తాను కాంస్యం గెలిచిన స్థానాన్ని మెరుగుపరుచుకుంది. తిలోత్తమ 455.6 పాయింట్లతో పోలిస్తే మహారాష్ట్ర అమ్మాయి 458.4 పాయింట్లు సాధించింది.

## బిడబ్ల్యుఎఫ్ ర్యాంకింగ్స్‌లో..

# సింధుకు 16వ స్థానం

## 10వ స్థానంలో నిలిచిన ట్రీసా-గాయత్రి

## పడిపోయిన లక్ష్యసేన్, సాత్విక్-చిరాగ్ జోడీ



**న్యూఢిల్లీ:** బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (బిడబ్ల్యుఎఫ్) ర్యాంకింగ్స్‌లో భారత్ జోడీ సాత్విక్-చిరాగ్ 18వ స్థానానికి పడిపోయింది. అదే సమయంలో పివి సింధు 16వ స్థానానికి ఎగబాకింది. మహిళల డబుల్స్‌లో ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ స్విస్ ఓపెన్ తర్వాత ఆటకు దూరంగా ఉన్నప్పటికీ 10వ స్థానంలో నిలిచారు. గాయాల కారణంగా ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ తర్వాత ఆటకు దూరంగా ఉన్న సాత్విక్-సాయిరాజ్ రాంకిరెడ్డి మరియు చిరాగ్ శెట్టి తాజాగా విడుదల చేసిన బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ ర్యాంకింగ్స్‌లో పెద్ద దెబ్బ తిన్నారు. పురుషుల డబుల్స్ ర్యాంకింగ్స్‌లో మాజీ ప్రపంచ నంబర్ 1 సాత్విక్ చిరాగ్ 11వ స్థానం నుండి 18వ స్థానానికి పడిపోయాడు. ఇటీవల జరిగిన సుదిర్మాన్ కప్‌లో భారతదేశం తరపున నాకౌట్ దశకు చేరుకోలేకపోయిన ఏకైక పురుషుల జంట హరిహరన్ అంసకరుణన్ మరియు రూబన్ కుమార్ రెతినసబాపతి 41వ స్థానానికి చేరుకున్నారు. ఇక మహిళల సింగిల్స్‌లో, రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత, మాజీ ప్రపంచ ఛాంపియన్ పివి సింధు 18వ స్థానం నుండి 16వ స్థానానికి ఎగబాకింది. 29 ఏళ్ల సింధు సుదిర్మాన్ కప్‌లో తన రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. మరోపక్క ఫామ్‌ను కనుగొనడంలో ఇబ్బంది పడుతోంది. ఇక ఇతర భారత్ క్రీడాకారులు మాల్వికా బన్సోద్ (23వ స్థానం), రక్షి త శ్రీ (41వ స్థానం), అనుపమ ఉపాధ్యాయ (42వ స్థానం) మరియు ఆకర్షి కశ్యప్ (47వ స్థానం) టాప్ 50లో ఉన్నారు. కాగా మహిళల డబుల్స్‌లో, ట్రీసా జాలీ మరియు గాయత్రి గోపీచంద్ స్విస్ ఓపెన్ తర్వాత ఆటకు దూరంగా ఉన్నప్పటికీ 10వ స్థానంలో నిలిచారు. పురుషుల సింగిల్స్‌లో, కామన్వెల్త్ గేమ్స్ స్వర్ణ పతక విజేత లక్ష య సేన్ 18వ స్థానం నుండి 19వ స్థానానికి పడిపోయాడు, ఆసియా క్రీడల కాంస్య పతక విజేత హెచ్‌ఎస్ ప్రణయ్ 30వ స్థానం నుండి 35వ స్థానానికి పడిపోయాడు. ప్రియషు రాజవత్ 36వ స్థానం నుండి 33వ స్థానానికి ఎగబాకాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత అగ్రశ్రేణి జోడీ ధ్రువ్ కపిల, తనీషా క్రాస్టో 18వ స్థానం నుంచి 19వ స్థానానికి పడిపోయారు.


# చెస్ ఛాంపియన్‌షిప్ బరిలో గ్రాండ్ మాస్టర్ నిహాల్



**న్యూఢిల్లీ:** యుఎఇలోని అల్ ఐన్‌లో జరిగే ఆసియా కాంటినెంటల్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ నిహాల్ సరిన్ ఫేవరెట్‌గా బరిలోకి దిగనున్నాడు. తొమ్మిది రౌండ్ల ఈవెంట్‌లో టాప్ సీడ్ అయిన ఫామ్‌లో ఉన్న సరిన్, ఈ ఏడాది అక్టోబర్‌లో న్యూఢిల్లీలో జరగనున్న తదుపరి ప్రపంచ చెస్ కప్‌లో బెర్తుతో పాటు, అగ్ర బహుమతి కోసం పోటీపడతాడు. తదుపరి ప్రపంచ చెస్ కప్ కోసం టాప్ 10 స్థానాలు రిజర్వ్ చేయబడిన ఈ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో 18 మంది భారత గ్రాండ్‌మాస్టర్లు పాల్గొంటారు. ఇటీవలే తాష్కెంట్ ఓపెన్ గెలిచిన సరిన్, ఇప్పుడు భారతదేశం నుండి తదుపరి 2700 ఇఎల్ఒ రేటింగ్ ప్లేయర్‌గా అవతరించడానికి సమీపానికి చేరుకున్నాడు. అతడు ప్రతిష్టాత్మక మార్క్‌కు కేవలం ఏడు పాయింట్లు దూరంలో ఉన్నాడు. ఇరాన్‌కు చెందిన అమీన్ తబతాబాయి, ఉజ్బెకిస్తాన్‌కు చెందిన నోడిర్‌బెక్ యాకుబ్బోవ్ వంటి అనేక మంది ఆసియా దిగ్గజాలు ఉండటంతో ఈ ప్రయాణం ఆటుపోట్లుగా ఉడే అవకాశాలు ఉన్నాయి. ఇక భారత్‌కు చెందిన మరో నాల్గవ సీడ్ మురళీ కార్తికేయన్, లియోన్ ల్యూక్ మెండోంకా, ప్రస్తుత ప్రపంచ జూనియర్ ఛాంపియన్ వి. ప్రణవ్ పోడియం ఫినిషింగ్ కోసం ఇతర ప్రధాన పోటీదారులుగా ఉండే అవకాశం ఉంది.

# వాణిజ్యం

# 18 ఎయిర్‌పోర్టులు మూసివేత



**ముంబై, మే 7:** పహల్‌గామ్ ఉగ్ర దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పాక్ ఉగ్ర స్థావరాలపై భారత ఆర్మీ విరుచుకుపడింది. పాకిస్థాన్‌లోని తొమ్మిది స్థావరాలపై మెరుపు దాడులు చేసింది భారత సైన్యం. అయితే అంతర్జాతీయ సరిహద్దుకు దగ్గర్లోని ఉగ్రవాదుల స్థావరాలను మాత్రమే భారత్ టార్గెట్ చేసింది. అంతర్జాతీయ సరిహద్దుకు 100కి.మీ దూరంలోని బహవల్‌పూర్‌లో ఉన్న జైష్ ఏ మొహమ్మద్ ప్రధాన కార్యాలయం మురిడ్కే, సాంబా ఎదురుగా సరిహద్దుకు 30 కి.మీ దూరంలో ఉన్న లష్కరే క్యాంప్‌పై దాడి చేసింది. అయితే ఆపరేషన్ సిందూర్‌లో 80 మందికి పైగా ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఆపరేషన్ సింధూర్ కింద భారతదేశం పాకిస్తాన్‌లోని జైష్ఎ మొహమ్మద్, లష్కరేఎతోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసు కుంది. ఆపరేషన్ సింధూర్‌తో అప్రమత్తమైన పాక్ సరి హద్దుల్లో కాల్పులకు పాల్పడింది. దీంతో అప్రమత్తమైన భారత ప్రభుత్వం జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్ ఎయిర్‌పోర్టును తాత్కాలికంగా మూసివేసింది. కేవలం శ్రీనగర్ మాత్రమే కాదు..సరిహద్దులకు సమీపంలో ఉన్న జమ్మూ, అమృత్సర్, లేహ్, చండీగఢ్, ధర్మశాల ఎయిర్‌పోర్టులను కూడా తాత్కాలికంగా మూసివేశారు. ఈ విమానాశ్రయాల ద్వారా వెళ్లే విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. పాకిస్తాన్‌పై భారతదేశం వైమానిక దాడి చేసిన నేపథ్యంలో ఎయిర్ ఇండియా తన ప్రయాణీకులకు ఒక హెచ్చరిక జారీ చేసింది. పాకిస్తాన్ పిఒకె లోని ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం దాడుల తర్వాత ఎయిర్ ఇండియా, ఇండిగో ఎయిర్‌లైన్స్, స్పైస్ జెట్ ప్రయాణీకులకు ముఖ్య ప్రకటన చేశాయి.. సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా ఎయిర్‌లైన్స్ ప్రయాణీకులు విమానాశ్రయానికి చేరుకోవటానికి ముందుగానే ఈ ప్రకటన గమనించాలని అభ్యర్థించింది. ఈ మేరకు బికనీర్, శ్రీనగర్, జమ్మూ, అమృత్సర్,లేహ్, చండీగఢ్, ధర్మశాల సహా అనేక నగరాలకు విమానాలు రద్దుచేసినట్టుగా సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ప్రకటించారు.

# వివాదంలో యూనియన్ బ్యాంకు

**ముంబై, మే 7:** ప్రభుత్వ రంగ యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా వివాదంలో చిక్కుకుంది. మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు కెవి సుబ్రమణియన్ రాసిన పుస్తకాన్ని 2,00,000 కాపీలను కొనుగోలు చేసేందుకు సుమారు రూ.7.25 కోట్లు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఒక కథనం పేర్కొంది. వారం రోజుల క్రితమే భారత ప్రభుత్వం అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సుబ్రమణియన్‌ను అర్థాంతరంగా తొలగించిన విషయం విదితమే. అందుకు ప్రభుత్వం కారణాలను కూడా వివరించలేదు. సుబ్రమణియన్ పదవీకాలం ముగిసేందుకు ఇంకా ఆరు నెలలు ఉండగానే ఈ నిర్ణయం తీసుకుంది. ఇలాంటి సమయంలో యూనియన్ బ్యాంకు సుబ్రమణియన్ రాసిన పుస్తకం కొనుగోలు వ్యవహారం వివాదంగా మారింది. గతేడాది ఆగస్టులో కెవి సుబ్రమణియన్ ‘ఇండియా@100’ పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ పుస్తకాన్ని కస్టమర్లు, స్థానిక పాఠశాలలు, కాలేజీలు, లైబ్రరీలకు పంపిణీ చేసేందుకు కొనుగోలుచేసింది. దీనికోసం 1,89,450 పేపర్‌బ్యాక్ కాపీలను రూ.350 ధరతో, 10,422 హార్డ్‌కవర్ కాపీలను రూ.597తో ఆర్డర్ చేసింది. దీని కోసం రూ.7.25 కోట్లు ఖర్చు చేసింది. అయితే ఏ ఎంగ్లీష్ పుస్తకమైనా 10వేల కాపీలు అమ్ముడు పోవడం అరుదు.

కానీ యూనియన్ బ్యాంకు ఏకంగా 2 లక్షల కాపీలను కొనడం, ఈ పుస్తకం విడుదలకు ముందే ప్రచురించిన రూపా పబ్లికేషన్స్‌కు 50శాతం మొత్తం బ్యాంకు చెల్లించడం వివాదంగా మారింది. యూనియన్ బ్యాంకుకు చెందిన 18 జోనల్ ఆఫీసుల నుంచి 10వేల చొప్పున కాపీలు ఆర్డర్ చేయడం అనేక సందేహాలను రేకెత్తిస్తోంది.

# ఇంట్రాడేలో సెన్సెక్స్, నిఫ్టీలు పైపైకి


**ముంబై, మే 7:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఓ వైపు పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరిట నిర్వహించిన దాడులు మన మార్కెట్లపై పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. భారత్ కేవలం ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకోవడంతో పాటు ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితుల్లో పాక్ ఈ సమస్యను మరింత జఠిలం చేయకపోవచ్చన్న అంచనాలు ఇందుకు తోడయ్యాయి. విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు, డాలర్ బలహీనడడం అమెరికా, చైనాలో వృద్ధి నెమ్మదించడం, క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం వంటివి మన మార్కెట్లకు పాజిటివ్ అంశాలుగా మారాయి. ఈ కారణంగానే భారత్ పాక్ ఉద్రిక్తతలు పెద్దగా ప్రభావం చూపలేదు. ఆరంభంలో ఓ నష్టాలు చవిచూసినప్పటికీ.. తర్వాత స్వల్ప శ్రేణిలో కదలాడిన చివరికి లాభాల్లో ముగిశాయి. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ దాడులకు పాల్పడిందన్న వార్తల నేపథ్యంలో సెన్సెక్స్ ఉదయం 79,948.80 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై కాసేపటికే లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 80,844.63 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. 105.71 పాయింట్ల నష్టంతో 80,746.78 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 34 పాయింట్ల లాభంతో 24,414.40 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 41 పైసలు క్షీణించి 84.81గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, ఎటర్నల్, అదానీపోర్ట్స్, టాటా స్టీల్ షేర్లు లాభపడ్డాయి. ఏషియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, ఐటీసీ, రిలయన్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 62 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు ధర 3,383 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



**పాక్ స్టాక్ మార్కెట్ కుదేల్:** మరోవైపు మన భద్రతా బలగాలు చేపట్టిన దాడుల కారణంగా పాక్ స్టాక్ మార్కెట్ కుదేలైంది. పాకిస్థాన్ స్టాక్ మార్కెట్ ఇండెక్స్ కరాచీ 100 ఆరంభంలో దాదాపు 6 శాతం నష్టంతో 6,272 పాయింట్లు పతనమైంది. తర్వాత కోలుకుంది. మన మార్కెట్లు ముగిసే సమయానికి 3470 పాయింట్ల నష్టంతో (3.09 శాతం) 110,063 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం భారత్ నుంచి ఎప్పుడైనా ప్రతిఘటన ఎదురుకావొచ్చన్న అంచనాలతో ఇప్పటికే ఆ సూచి దాదాపు 3.7 శాతం మేర నష్టపోయింది. తాజా దాడితో మరో మాస్టర్ స్ట్రోక్ తగిలింది.

# ప్రభుత్వ రుణం దిగిరావాలి..

**న్యూఢిల్లీ, మే 7:** పెరిగిన ప్రభుత్వ రుణం మోస్తరు స్థాయికి దిగిరావాల్సి ఉందని కేంద్ర ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అజయ్‌దత్ అన్నారు. తద్వారా వడ్డీ చెల్లింపులు తగ్గుతాయని, అప్పుడే రేటింగ్ అప్‌గ్రేడ్ అవుతుందన్నారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు. అనిశ్చితులు పెరిగిపోతున్న నేపథ్యంలో భారత్ ఏదో ఒక నిర్దిష్టమైన మార్గానికి పరిమితం కాకూడదన్నారు. ‘మారుతున్న పరిణామాలకు మనం చురుగ్గా స్పందించాలి. నేడు భారత ఆర్థికవ్యవస్థ 4 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి సమీపించింది. మిగిలిన ప్రపంచవ్యాప్తంగా ఏం జరుగుతుందన్నది తెలుసుకునేంత సామర్థ్యం మనకు ఉంది. ఈ దిశగా మనదైన మార్గాన్ని గుర్తించాలి’ అని వివరించారు. ప్రభుత్వ రుణం ప్రస్తుత స్థాయిల నుంచి కచ్చితంగా దిగిరావాలంటూ, అందుకు ద్రవ్య స్థిరీకరణను మార్గంగా పేర్కొన్నారు. దేశ జిడిపిలో పన్నుల వాటా దశాబ్దం క్రితం 16.5 శాతంగా ఉంటే, అది ప్రస్తుతం 18 శాతానికి చేరినట్లు అజయ్‌సేత్ తెలిపారు. ప్రస్తుత ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని చూస్తే, మరో 5-6యేళ్లలో 20 శాతానికి పన్నుల వాటా చేరుకోగలదన్నారు. వ్యయాల గురించి మాట్లాడుతూ, మూలధన వ్యయాలకు అనుకూలంగా తగిన సర్దుబాట్లు జరుగుతున్నట్లు చెప్పారు.




# ఐఫోన్లన్నీ ఇక భారత్‌లోనే తయారీ

**న్యూఢిల్లీ, మే 7:** ప్రస్తుత పరిస్థితుల్లో భారత్‌లో ఉత్పత్తి చేయడం ప్రతి కంపెనీకి ఆర్థికంగా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని కేంద్ర టెలికం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా చెప్పారు. తాము అమెరికాలో విక్రయించబోయే అధిక శాతం ఐఫోన్లు భారత్‌లో తయారైనవే ఉంటాయంటూ టెక్ దిగ్గజం ఆపిల్ ప్రకటించడం ఇందుకు నిదర్శనమని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో తమ మొబైల్ ఫోన్లు అన్నింటినీ భారత్‌లోనే తయారు చేయాలని, సోర్సింగ్ చేయాలని ఆపిల్ నిర్ణయించుకుంది. కాబట్టి భారత్‌లో ఇన్వెస్ట్ చేశారంటే విశ్వసనీయతను, సహజత్వాన్ని అఫోర్డబిలిటీని ఎంచుకున్నట్లే’ అని భారత్ టెలికం కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మంత్రి చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం దన్నుతో దేశీయంగా టెలికం పరికరాల మార్కెట్ అనేక రెట్లు వృద్ధి చెందిందని ఆయన తెలిపారు. రూ.4వేల కోట్ల పెట్టుబడులనేవి రూ.80వేల కోట్ల విక్రయాలకు, రూ.16వేల కోట్లు విలువ చేసే ఎగుమతులతో పాటు 25వేల ఉద్యోగాల కల్పనకు దోహదపడినట్లు సింధియా చెప్పారు. జూన్ త్రైమాసికంలో అమెరికాలో విక్రయించే మెజారిటీ ఐఫోన్లు భారత్‌లో తయారైనవే ఉంటాయని టెక్ దిగ్గజం ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ ఇదివరకే ప్రకటించారు. ఐప్యాడ్, మ్యాక్, ఆపిల్ వాచ్, ఎయిర్‌పాడ్స్ మొదలైనవి వియత్నాంలో తయారైనవి ఉంటాయని పేర్కొన్నారు. ఇతరత్రా దేశాల్లో విక్రయించే ఉత్పత్తులు మాత్రమే అత్యధికంగా చైనాలో తయారవుతాయని పేర్కొన్నారు. చైనా నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై అమెరికా భారీగా టారిఫ్‌లు ప్రకటించిన నేపథ్యంలో కుక్ వ్యాఖ్యలు ఇటీవల ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కొంత మినహాయింపులున్నా, వివిధ టారిఫ్‌లను కలిపితే చైనానుంచి ఎగుమతి చేసే తమఉత్పత్తులపై ఏకంగా 145 శాతం సుంకాలు వర్తిస్తాయని కుక్ తెలిపారు.



# ఆ పోస్టులు అస్సలు నమ్మవద్దు..

**న్యూఢిల్లీ, మే 7:** ఇటీవల సోషల్ మీడియాలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. ఏటీఎంలో బ్యాంకు డెబిట్ కార్డును పెట్టే ముందు రద్దు చేయి బటన్‌ను రెండు సార్లు నొక్కితే మోసాల బారిన పడకుండా ఉండొచ్చని దాని సారాంశం. ఏటీఎంలో లావాదేవీలు నిర్వహించే ముందు మెషీన్‌లోని రద్దు చేయి అనే బటన్ రెండు సార్లు నొక్కితే మంచిదని ఇటీవల సోషల్ మీడియలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. అది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విడుదల చేసినట్టు ప్రచారం జరుగుతోంది. దీంతో చాలా మంది వినియోగదారులు దాన్ని నిజమనుకుంటున్నారు. ఏటీఎం వద్దకు వెళ్లినప్పుడు అలాగే చేస్తున్నారు. అసలు ఇది నిజమేనా అనే సందేహాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా పోస్టు నేపథ్యంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) రంగంలోకి దిగింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టును పరిశీలించింది. అనంతరం అది నకిలీ పోస్టుగా తేల్చింది. ఏటీఎం మెషీన్‌లో అలా చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని వెల్లడించింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆ పోస్టు చేయలేదని కూడా తేల్చి చెప్పింది. సైబర్‌నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఏటీఎంవద్ద అపరిచితులను నమ్మవద్దని హెచ్చరించింది. ఆధునిక కాలంలో పెరిగిన సాంకేతికతతో బ్యాంకు లావాదేవీలు చాలా సులువుగా జరుగుతున్నాయి. గతంలో డబ్బులను తీసుకోవాలంటే ఉదయాన్నే బ్యాంకుకు వెళ్లాల్సి వచ్చేది. అక్కడ లైన్‌లో నిలబడి మన వంతు వచ్చాక డబ్బులను తీసుకునేవాళ్లం. ఈ పని చేయడానికి దాదాపు ఒకపూట సమయం పట్టేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ప్రతిఊరిలోనూ ఏటీఎంలువచ్చేశాయి. ఏ సమయంలోనైనా అక్కడకు వెళ్లి చాలా సులువుగా డబ్బులు తీసుకోవచ్చు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.